

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ | fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

12-7-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 163 పేజీలు: 10+4 వెల: 6.50


నీట్‌పై 'సుప్రీం' విచారణ 18కి వాయిదా

ప్రతి లక్ష మందిలో 12 మంది ఆత్మహత్యలు

5లో



ఢిల్లీలో గురువారం ఆర్థిక వేత్తలతో సమావేశమైన ప్రధాని మోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి సీతారామన్

## కేంద్ర బడ్జెట్‌లో పన్ను మినహాయింపులు?

### ప్రముఖ ఆర్థిక వేత్తలతో సమావేశమైన ప్రధాని మోడీ, ఆర్థిక మంత్రి సీతారామన్.. పలు సిఫారసులపై పరిశీలన

**న్యూఢిల్లీ,జులై 11:** కొత్త ఆర్థికసంవత్సరం బడ్జెట్‌ప్రవేశపెట్టేముందు ఆర్థికవృద్ధికి దోహదంచేసే పలు సూచనలు ఇవ్వాలనిప్రధాని నరేంద్రమోడీ ఆర్థికవేత్తలను కోరారు. కొత్త బడ్జెట్‌ప్రవేశపెట్టేముందు దేశంలోని ప్రముఖ ఆర్థిక వేత్తలతో మోడీ సమావేశం అయ్యారు. ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నీతి ఆయోగ్ వైస్‌చైర్మన్‌సుమన్ బేరీ, ఇతర సభ్యులు పాల్గొన్నారు. కేంద్ర మంత్రులు రావ్ ఇందర్‌జీత్‌సింగ్; ప్రధాన ఆర్థిక సలహాదారు వి అనంత నాగేశ్వరన్, ఆర్థికవేత్తలు సూర్జిత్ భల్లా, అశోక్ గులాటి,సీనియర్ బ్యాంకర్ కెవికామత్ తదితరులు పాల్గొన్నారు. ఈనెల ఏడవ తేదీనాటికే ఆర్థిక మంత్రి విభిన్నరంగాల నిపుణులతో జరిపిన సమావేశాలు >>2

# ఆదాయం పెంచండి



### పన్నుల ఎగవేతను అరికట్టాలి.. నెలవారీ లక్ష్యాలు పూర్తి చేయాలి

### పురోగతిని సమీక్షించుకోవాలి.. కొత్త సంస్కరణలు రూపొందించాలి

### సచివాలయంలో సమీక్ష జరిపిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై11:** రాష్ట్రానికి ఆదాయం తెచ్చిపెట్టే విభాగాలన్నీ నిర్ణీత వార్షిక లక్ష్యాన్ని సాధించేందుకు ప్రయత్నించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఆదాయం పెరిగేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పన్నుల ఎగవేత లేకుండా అన్ని విభాగాలు కఠినంగా వ్యహరించాలని హెచ్చరించారు. వార్షిక లక్ష్యానికి అనుగుణంగా ప్రతి విభాగం నెలవారీగా లక్ష్యాలనుతయారు చేసుకోవాలని,ఎప్పటికప్పుడు సాధించిన పురోగతిని బేరీజువేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆదాయం తెచ్చిపెట్టే వనరులపై,పన్నుల వసూళ్లపైన అధికారులు నిక్కచ్చిగా ఉండాలని ఆదేశించారు. సంబంధిత విభాగాన్ని అవసరమైతే పునరవ్యవస్థీకరించుకోవాలని,ఆదాయం రాబట్టేందుకు వీలైనన్ని సంస్కరణలు చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్రానికి ప్రధానంగా ఆదాయంతెచ్చిపెట్టే ఎక్సైజ్,వాణిజ్యపన్నులు, మైనింగ్, స్టాంపులు రిజిస్ట్రేషన్లు,రవాణా విభాగాల అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో పాటు సంబంధిత శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సచివాలయంలో దాదాపు నాలుగు గంటల పాటు సుదీర్ఘంగా ఈ సమావేశంలో వివిధ అంశాలను చర్చించారు. ఎంచుకున్న వార్షిక లక్ష్యంతో పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరంలో జూన్ వరకు వచ్చిన ఆదాయం అంత ఆశాజనకంగా లేదని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో పొందుపరిచిన వార్షిక లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఏ నెలకా నెల మంత్లీ టార్గెట్లను నిర్దేశించుకొని రాబడి సాధించేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇకపై >>2

## 24 నుంచి బడ్జెట్ అసెంబ్లీ



అసెంబ్లీలో గురువారం అధికారులతో సమీక్ష చేస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్, మండలి చైర్మన్ గుత్తా

### వివిధ శాఖాధికారులతో స్పీకర్, మండలి చైర్మన్ సమీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై11:** ఈనెల 24వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు జరుగనున్నాయి. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అధ్యక్షతన వివిధ శాఖాధాధికారులతో గురువారం మధ్యాహ్నం సమీక్షించారు. ఆ సమీక్షా సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి,డిజిపి జితేందర్,అదనపు డీజీ మహేశ్‌కుమార్ భగవత్, రాష్ట్ర ఇంటిలిజెన్స్ చీఫ్ శివధర్‌రెడ్డి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి,ఆర్ అండర్ బి అధికారులు,ట్రాఫిక్ అధికారులు,జిఏడీ అధికారులు హాజరయ్యారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. సమావేశ నిర్వహణకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ అదిశ్రీనివాస్, రామచందర్ నాయక్ కూడా పాల్గొన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టాల్సి ఉండటంతో ఆర్థిక శాఖ అధికారులతో కూడా స్పీకర్ చర్చించినట్లు తెలుస్తోంది. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షలో చర్చించారు. కేంద్రంలో బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాతే రాష్ట్రంలో బడ్జెట్ ప్రవేశపెట్టాల్సి ఉండటంతో అందుకు తగ్గట్లు అధికారులు సిద్దం కావాలని సూచించారని సమాచారం. అలాగే శాసనసభ, శాసనమండలి, లెజిస్లేచర్ సెక్రటేరియట్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం వలన సమావేశాలు నిర్వహించే నాటికి పనులన్నీ పూర్తి చేసే అవకాశం ఉంటుందని వివరించారు. జిల్లాల్లో ప్రోటోకాల్ వివాదాలు తలెత్తకుండా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలకు,సుదూర ప్రాంతాలకు పర్యటనలకు వెళ్లినప్పుడు తదిన భద్రత బందోబస్తు కల్పించాలని శాసనమండలి చైర్మన్, స్పీకర్ పోలీసు ఉన్నతాధికారులకు సూచించారు. ఇతర రాష్ట్రాలకు,విదేశాలకు వెళ్లేటప్పుడు ఎయిర్‌పోర్టులలో కూడా తగిన ప్రోటోకాల్ పాటించేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, అసెంబ్లీ సెక్రటరీ డాక్టర్ వేదాంతం నరసింహాచార్యులు తదితరులు కూడా పాల్గొన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో గత కొద్దిరోజుల నుంచి ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఆయా శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఎక్సైజ్ శాఖ ఆర్థికాంశాల గురించి మంత్రి జూపల్లి కృష్ణారావు గురువారం సమీక్షించారు. ఉదయం 11 గంటలకు సమీక్ష ప్రారంభం కాగా, సాయంత్రం వరకు కొనసాగింది. అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టడంతో పాటు రైతు భరోసా పథకంపైనా కీలకమైన చర్చ జరిగే అవకాశం ఉంది.ప్రస్తుతం రైతు భరోసా విధివిధానాల ఖరారు కోసం >>2



### రాష్ట్రానికి రూ.500కోట్ల మైక్రోలింగ్ నెట్‌వర్క్స్ పెట్టుబడులు

మంత్రి శ్రీధర్‌బాబుతో సంస్థ ప్రతినిధులు భేటీ

**హైదరాబాద్, జులై 11 ప్రభాతవార్త:** తెలంగాణలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు అమెరికా టెలికాం దిగ్గజం ముందుకు వచ్చింది. రూ.500కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టనున్నారు. అమెరికా టెలికమ్యునికేషన్ దిగ్గజం మైక్రోలింగ్ నెట్ వర్క్స్ రూ. 500కోట్ల రూపాయలతో తమ ఎలక్ట్రానిక్, ఇతర ఉత్పత్తుల కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిందని ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. హైదరాబాద్‌కు చెందిన పిఎస్‌ఆర్ ఇండస్ట్రీస్ భాగస్వామ్యంతో మైక్రోలింగ్ పరిశ్రమల క్లస్టర్‌ను ప్రారంభిస్తుందన్నారు. గురువారం మైక్రోలింగ్ గ్లోబల్ >>2

## ఆగిన రిజిస్ట్రేషన్లు



### ఆధార్ నెట్ వర్కింగ్‌లో సాంకేతిక సమస్య

### కెవైసి సేవలలో సమస్యతో అంతరాయం

### నిలిచిన రిజిస్ట్రేషన్లు నేటికి రీ షెడ్యూల్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై11:** దేశ వ్యాప్తంగా ఆన్‌లైన్ సేవలు గురువారం నిలిచిపోయాయి. యుఐడిఏఐ (ఆధార్) నెట్ వర్కింగ్‌లో తలెత్తిన సాంకేతిక కారణాలతో ఈ సమస్య తలెత్తింది. దీంతో ఆధార్ ఆధారిత ఓటిపి సేవలు,రిజిస్ట్రేషన్స్ తదితర సేవలు నిలిచిపోయాయి. ఆ ప్రభావం తెలంగాణలో ముఖ్యంగా రిజిస్ట్రేషన్ల శాఖ సర్వీసులపై పడింది. రిజిస్ట్రేషన్లకు ఆధార్ బయోమెట్రిక్ తప్పనిసరి కావడంతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. ఈ క్రమంలో తెలంగాణ వ్యాప్తంగా ఈ కేవైసీ సమస్యతో రిజిస్ట్రేషన్లు స్తంభించాయి. గురువారం ఈ కేవైసీలో సాంకేతిక సమస్య తలెత్తడంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు పనిచేయలేదు. దీంతో రిజిస్ట్రేషన్ సంబంధిత పనుల కోసం వచ్చిన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సాంకేతిక సమస్యలో లోపం తలెత్తడంతో గంటల కొద్దీ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద ప్రజలు పడిగాపులు కాశారు. సమస్యను వెంటనే పరిష్కరించి రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పూర్తి చేయలని ప్రజలు అధికారులను డిమాండ్ చేశారు. అయితే, సాంకేతిక లోపాన్ని సవరించే వరకూ ఏమీ చేయలేమని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది చేతులెత్తేశారు. ఆధార్ బయోమెట్రిక్ తప్పనిసరి కావడంతో రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు అంతరాయం కలిగిందని పేర్కొన్నారు. కాగా, ఈ కేవైసీ సేవలలో తలెత్తిన అంతరాయాన్ని రాత్రివరకు పునరుద్ధరించే అవకాశం ఉండటంతో గురువారం జరగాల్సిన రిజిస్ట్రేషన్లకు శుక్రవారానికి రీ షెడ్యూల్ చేసినట్లు అధికారులు వెల్లడించారు. రిజిస్ట్రేషన్ సేవలు నిలిచిపోవడంపై స్పందించిన స్టాంపులు,రిజిస్ట్రేషన్లశాఖ ఐజీ జ్యోతిబుద్ధప్రకాశ్ మాట్లాడుతూ ఢిల్లీలో కురుస్తున్న వర్షాల కారణంగా యుఐడిఏఐ నెట్ వర్కింగ్‌లో తలెత్తిన సాంకేతిక కారణాలతో ఈ సమస్య ఉత్పన్నమైనట్లు వివరించారు. ప్రతిరోజుదాదాపు 7వేల రిజిస్ట్రేషన్లు జరిగేవని, ఆధార్ సర్వర్‌లో తలెత్తిన సాంకేతిక సమస్య కారణంగా ఆశించిన మేరజరగలేదని తెలిపారు.రాత్రికి సమస్యపరిష్కారం అవుతుందని భావిస్తున్నామని, పెండింగ్ రిజిస్ట్రేషన్లను శుక్రవారం నాటికి రీషెడ్యూల్ చేసినట్లు స్పష్టం చేశారు.



### మాజీ 'అగ్నివీర్'లకు 10 శాతం రిజర్వేషన్

బిఎస్‌ఎఫ్, సిఐఎస్‌ఎఫ్ డైరెక్టర్ జనరల్స్ ప్రకటన

**న్యూఢిల్లీ,జులై 11:** కేంద్ర పారామిలిటరీ బలగాల్లో నియామకాలకు సంబంధించి సిఐఎసఫ్‌ఎఫ్, బిఎస్‌ఎఫ్‌లు కీలక నిర్ణయం ప్రకటించాయి. భవిష్యత్తులో చేపట్టే కానిస్టేబుల్ నియామకాల్లో పదివాతం మాజీ అగ్నివీర్‌లకు రిజర్వుచేస్తున్నట్లు పేర్కొన్నాయి. కేంద్ర హోంశాఖ గతంలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా నియామకాలు చేపట్టనున్నట్లు చెప్పాయి. అగ్నిపథ్ పథకం చర్చనీయాంశమైన నేపథ్యంలో బిఎస్‌ఎఫ్ సిఐఎస్‌ఎఫ్ అధిపతులు ఈప్రకటనలు చేసారు. కేంద్రహోంశాఖ నిర్ణయానుసారమే మాజీ అగ్నివీర్‌లకు రిజర్వేషన్ అమలుచెస్తామని సిఐఎస్‌ఎఫ్ డైరెక్టర్ జనరల్‌నైనాసింగ్ అన్నారు. భవిష్యత్తులోచేపట్టే నియామకాల్లో వారికి పదిశాతం కేటాయిస్తామన్నారు. శారీరక సామర్థ్యపరీక్షల్లోకూడా వీరికి మినహాయింపు ఉంటుందన్నారు. తొలి ఏడాది ఐదేళ్లు, తదనంతరం మూడు సంవత్సరాల సడలింపు ఇస్తామన్నారు. త్రివిధ దళాల్లో నియామకాలకు సంబంధించి 2022 జూన్‌లోఅగ్నిపథ్ పథకం కేంద్రం తెచ్చింది. 17 నుంచి 21 >>2

## దెబ్బకొట్టిన 'రాముడి ఫొటోలు'!



గురువారం గాంధీభవన్‌లో కాంగ్రెస్ నాయకులతో చర్చలు జరుపుతున్న పిజె కురియన్ కమిటీ

### లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి ఎత్తుగడతో కాంగ్రెస్ డీలా..

### టిక్కెట్ల జారీలో జాప్యం మరో కారణం

### బిఆర్‌ఎస్ కేడర్ బిజెపి వైపు మొగ్గు

### వలస వాదులకు టిక్కెట్లతో ఓట్లు గల్లంతు


### పిజె కురియన్ కమిటీ విచారణలో అభ్యర్థుల మనోగతం

**హైదరాబాద్, జులై 11,ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో సత్తాచాటి అధికార పీఠం కైవసం చేసుకున్న కాంగ్రెస్ ఆరునెలలు తిరగకుండా వచ్చిన లోక్‌సభ ఎన్నికలలో ఢీలాపడటానికి బిజెపి నిర్మించిన జై శ్రీరాం భావాజాలం ఎంతగానో తోడ్పాటు అందించిందని, కాంగ్రెస్ హై కమాండ్ కూడా ఉత్తర తెలంగాణ జిల్లాలోని పార్లమెంట్ నియోజకవర్గాలలో అభ్యర్థుల ఎంపిక విషయంలో చేసిన జాప్యం లోక్‌సభ ఎన్నికలలో ఓటమికి కారణమైందనే భావన ఓటమి పాలైన అభ్యర్థుల నుంచి వెల్లడైంది. గురువారం గాంధీ భవన్‌లో లోక్‌సభ ఎన్నికల్లో ఓడిపోయిన కాంగ్రెస్ ఎంపి అభ్యర్థులతో ఏఐసిసి ఏరానపటు చేసిన త్రీమెన్ కమిటి భేటి అయింది. కురియన్‌తోపాటు రక్విబుల్ హుస్సేన్, పర్గత్‌సింగ్‌లు ఒక్కోఅభ్యర్థితో 30నిమిషాలపాటు సమావేశమై వారి మనోగతాలను రికార్డుచేసుకుంది. ఆదిలా బాద్, నిజామాబాద్, కరీంనగర్,సికిందరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల్లో బిజెపి సిట్టింగ్ ఎంపిలు కొనసాగుతున్నా రని వారు సవంత్సరకాలంగా లోక్‌సభ ఎన్నికలలో గెలవ డానికి మూడంచలెల వ్యూహాన్ని అనుసరిస్తూ హిందు జైశ్రీరాం భావాజాలంతో ప్రజల్లోకి వెళ్ళారని అయితే కాంగ్రెస్ అభ్యర్థులకు బిజెపి వ్యతిరేకంగా నారెటివ్ బిల్డప్ చేసే సమయం కూడా దొరకలేదని ఓటమి పాలైనా అభ్యర్థులు వెల్లడించారు. కరీంనగర్ నుంచి పోటీ చేసి ఓటమి పాలైన వెలిచాల రాజేందర్‌రావు తనకు ఎన్నికలకు 16రోజుల ముందు టికెట్ కేటాయించడం వల్ల తన రిసోర్స్‌ను ప్రజల్లోకి తీసుకొని పోయే అవకాశం కూడా లేకపోయిందని ఆవేదన చెందారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఒక మునిసిపల్ కార్పోరేషన్, ఆరు మున్సిపాల్టీలు, >>2

### ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై విచారణ వాయిదా



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై11:** తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటీషన్‌పై విచారణలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. బిఆర్‌ఎస్ నుంచి పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై గురువారం తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి వాదనల తర్వాత ఈ పిటీషన్‌పై విచారణను హైకోర్టు సోమవారానికి వాయిదా వేసింది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావులపై అనర్హత వేటు వేయాలని బిఆర్‌ఎస్ నేతలు పిటీషన్ దాఖలు చేశారు. హైకోర్టులో విచారణ సందర్భంగా ఏజీ సుదర్శన్‌రెడ్డి కోర్టు ముందు వాదనలు వినిపించారు. వాదోపవాదాలు విన్న హైకోర్టు తదుపరి విచారణను ఈనెల 15వ తేదీకి వాయిదా వేసింది.



## 54.61 లక్షల ఎకరాల్లో సాగు

### అధిక శాతం పత్తి పంట

### 4.14 లక్షల ఎకరాల్లో వరి నాట్లు

### ఆదిలాబాద్‌లో 100 % పంటలు

### వ్యవసాయ శాఖ నివేదికలో వెల్లడి

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** తెలంగాణలో వానాకాలం సాగు జోరుగా సాగుతోంది. రాష్ట్రంలోవానాకాలం సాధారణ సాగు విస్తీర్ణం 1,29,32,310 ఎకరాలు కాగా ఇప్పటి వరకూ 42.23 శాతం మేర 54,61,238 ఎకరాల్లో వివిధ పంటలు వేశారు. వీటిలో అత్యధికంగా పత్తి 73.05 శాతం చొప్పున 36,88,217 ఎకరాల్లో విత్తులు నాటగా, వరి నాట్లు మాత్రం నత్తనడకగా సాగుతున్నాయి. రాష్ట్రంలో వానాకాలం పంటల సాగుపై వ్యవసాయ శాఖ ప్రభుత్వానికి గురువారం నివేదిక సమర్పించింది. ఈ నివేదికలో పేర్కొన్న వివరాల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకూ 7.24 శాతం మేర 4,14,016 ఎకరాల్లో మాత్రమే వరి నాట్లు పడ్డాయి. అలాగే మొక్కజొన్న 2,57,994 ఎకరాల్లో, కంది 2,95,033 ఎకరాల్లో, సోయాబీన్ 3,20,213 ఎకరాల్లో సాగయ్యాయి. మొత్తంగా రాష్ట్రంలో ప్రస్తుత వానాకలంలో వరి,జొన్న, మొక్కజొన్న, కంది, పెసర, మినుము తదితర ఆహార ధాన్యాల సాగు 10,52,125 ఎకరాల్లో జరిగింది.అలాగే వేరుశెనగ, సన్‌ఫ్లవర్, సోయాబీన్ తదితర ఆయిల్ పంటలు 3,24,692 ఎకరాల్లో, పత్తి, పొగాకు, చెరకు తదితర వాణిజ్య పంటలు 3,85,692 ఎకరాల్లో సాగు >>2



గురువారం సుప్రీంకోర్టులో కొత్త ఫైలింగ్ కౌంటర్‌ను ప్రారంభించిన సిజెఐ జస్టిస్ చంద్రచూడ్

# ఆదాయం పెంచండి

>> ప్రతినెలా మొదటి వారంలో నిర్ణీత ఆదాయ లక్ష్యాలపై తాను సమీక్ష నిర్వహిస్తానని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. నెలవారీ సమీక్షతో పాటు ప్రతి శుక్రవారం ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క సంబంధిత శాఖల లక్ష్య సాధన పురోగతిపై సమావేశమవుతారని చెప్పారు.
ప్రధానంగా రాష్ట్రానికి ఆదాయం తెచ్చిపెట్టే జీఎస్టీ ఆదాయం పెంచుకునే చర్యలు వెంటనే చేపట్టాలని సూచించారు. జీఎస్టీ రాబడి పెంచేందుకు వాణిజ్య పన్నుల శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని,పక్కాగా ఆడిటింగ్ చేయాలని సిఎం ఆదేశించారు. జీఎస్టీ చెల్లింపుల విషయంలో ఎవరినీ ఉపేక్షించకుండా నిక్కచ్చిగా పన్ను వసూలు చేయాలని ఆదేశించారు. పెట్రోల్,డిజిల్‌పై వాట్ ద్వారా వచ్చే ఆదాయం తగ్గిందని,ప్రత్యామ్నాయంగా ఏవియేషన్ ఇంధనంపై ఉన్న పన్నును సవరించే అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఎన్నికలప్పుడు మద్యం అమ్మకాలు,విక్రయాలు ఎక్కువగా జరిగినప్పటికి అంతమేరకు ఆదాయం పెరగపోవటానికి కారణాలను సిఎం ఆరా తీశారు. అక్రమ మద్యం రవాణాకు అడ్డుకట్ట వేయాలని,నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌ను అరికడితే ఆదాయం పెరిగే అవకాశం ఉందని చర్చ జరిగింది. డిస్టలరీస్ నుంచి మద్యం అడ్డదారి పట్టకుండా నిఘా పెట్టాలని, అందుకు అవసరమైన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని సిఎం ఆదేశించారు. రీజినల్ రింగ్ రోడ్డు,మెట్రో విస్తరణ,మూసీ రివర్ ఫ్రంట్ డెవెలప్మెంట్ ప్రాజెక్టులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని సమావేశంలో చర్చ జరిగింది. ఈ ఆరు నెలల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలతో అటు కమర్షియల్ నిర్మాణాలు పెరిగాయని, గృహ నిర్మాణాలు కూడా అదే వరుసలో పుంజుకుంటాయని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఇప్పటికే రాష్ట్రంలో భూములు,స్థిరాస్తుల రేట్లు భారీగా పెరిగాయని,అదే స్థాయిలో రిజిస్ట్రేషన్లు,స్టాంపుల ద్వారా వచ్చే ఆదాయం పెరిగేందుకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇసుక,ఖనిజాల వనరుల ద్వారా వచ్చే ఆదాయం పెరగాలంటే అక్రమ రవాణాను,లీకేజీలను ఆరికట్టాలని ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించేందుకు పరిమితం కాలం పన్ను సబ్సిడీ అమలైందని, తిరిగి పన్ను వసూలు చేయటం ద్వారా వాహనాల అమ్మకాలపై ఏమైనా ప్రభావం పడిందా... అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

## మాజీ 'అగ్నివీర్'లకు 10 శాతం రిజర్వేషన్

>> సంవత్సరాలున్న యువతీ యువకులు మాత్రమే అగ్నివీర్‌లుగా విధులునిర్వహించేందుకు అర్హులు. నాలుగేళ్లుముగిసిన తర్వాత సర్వీస్‌నుంచి తప్పుకున్న అగ్నివీర్‌లకు పెన్షన్ ఉండదు. వారిలో 25శాతం మందిని మరో 15 ఏళ్లపాటు రెగ్యులర్ సర్వీస్‌లో కొనసాగిస్తారు. మాజీ అగ్నివీర్‌లకు రిజర్వేషన్ కల్పిస్తామని, శిక్షణ పొందిన సిబ్బంది తమ బృందంలో చేరతారని బిఎస్ఎఫ్ చీఫ్ డైరెక్టర్ జనరల్ నితిన్ అగర్వాల్ అన్నారు. వారికోసం పదిశాతం రిజర్వేషన్ అమలుచేస్తామన్నారు.

## పెట్టుబడులు

>> ప్రతినిధులు, భారతీయ భాగస్వామి పిఎస్ఆర్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ రంగారావుతో సచివాలయంలో సమావేశం అయ్యారు. వచ్చే మూడు సంవత్సరాలలో రూ.500కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టనున్నట్లు, ఎలక్ట్రానిక్, ఐటి, నిర్మాణ రంగం పరికరాలు ఉత్పత్తి చేస్తుందని శ్రీధర్‌బాబు వెల్లడించారు. వచ్చే మూడు సంవత్సరాలలో 700 మందికి ఉపాధి లభిస్తుందని వెల్లడించారు. తమ అమెరికా పర్యటనలో మైక్రోలింగ్ నెట్ వర్క్స్ యాజమాన్యంతో జరిపిన చర్చలు విజయవంతం అయ్యాయన్నారు. అనంతరం తెలంగాణలో పెట్టుబడులకు అంగీకరించిందన్నారు. డేటా ట్రాన్స్‌మిషన్, నెట్‌వర్కింగ్ కేబుల్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, మల్టీ లెవల్ పార్కింగ్ మిషన్ల ఉత్పత్తిలో మైక్రోలింక్ నెట్‌వర్క్స్ గ్లోబల్ లీడర్‌గా ఉందన్నారు. తెలంగాణలో నైపుణ్యం ఉన్న సిబ్బంది ఉన్నారన్నారు. ఈ సమావేశంలో పిఎస్ఆర్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ రంగారావు, డైరక్టర్ సమ్యుత, ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ ధర్మరాజు, మైక్రోటెక్ గ్లోబల్ ప్రతినిధులు డెనిస్ మొటావా, సియాన్ ఫిలిప్స్, జోజో గ్బి, అశోక్, పెర్సోత్తమ్‌లు ఉన్నారు.

## బద్రీనాథ్ జాతీయ రహదారిపై రాకపోకలు పునరుద్ధరణ!

**డెహ్రాడూన్,జులై 11 :** ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాల కారణంగా బద్రీనాథ్ జాతీయ రహదారిపై విరిగి పడిన కొండ చరియలను తొలగించారు. దీంతో గురువారం నుంచి బద్రీనాథ్ జాతీయ రహదారిపై రాకపోకలు పునఃప్రారంభమైనాయి.ఈ మేరకు చమోలీ పోలీసులు వెల్లడించారు. ఉత్తరాఖండ్‌లో ఇటీవల ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిశాయి. ఈ నేపథ్యంలో ఛమోలీ జిల్లాలోని బహనీర్పానీ, జోషీమఠ్ రహదారిపై భారీగా కొండచరియలు విరిగపడ్డాయి. దీంతో సదరు జాతీయ రహదారిపై ఎక్కడివక్కడ నిలిచిపోయాయి.అలాగే బద్రీనాథ్ జాతీయ రహదారి పై పాతాళగంగా లంగసీ టనల్ వద్ద భారీగా కొండచరియలు విరిగి పడ్డాయి. దీంతో ఆయా పరిసర ప్రాంతాల్లో రహదారులపై కొండచరియలు విరిగి పడ్డాయి. ఇక జులై 5న సైతం బద్రీనాథ్ ఇటువంటి పరిస్థితి నెలకొన్న సంగతి తెలిసిందే. మరోవైపు బద్రీనాథ్ దైవ దర్శనం చేసుకున్న బైక్‌పై వస్తున్న హైదరాబాద్‌కు చెందిన దంపతులపై భారీ కొండచరియలు విరిగి పడ్డాయి. ఈ ప్రమాదంలో ఆ దంపతులు అక్కడికక్కడే మరణించిన సంగతి తెలిసిందే.

# కేంద్ర బడ్జెట్‌లో పన్ను మినహాయింపులు?

>> పూర్తి అయ్యాయి. మొత్తం 120 మందిప్రముఖులు, పది విభిన్న సంస్థల గ్రూపులు వివిధ రకాల సిఫారసులుచేసారు. టెలికాం రంగానికి ప్రత్యేక కేటాయింపులు ఉండాలని టెల్కో ప్రతినిధులు సూచించారు. అలాగే పిఎం కిసాన్ సమ్మాన్‌నిధికి ఇచ్చే మొత్తం పెంచాలని సూచించారు. పన్ను చెల్లింపుదారులకు కొన్ని మినహాయింపులు పెంచాలని, పన్నుల్లో సంస్కరణలుమరింతగా రావాలని ప్రామాణిక తగ్గింపుల పరిమితిని మరింతపెంచాలని, మూలధన లబ్ది పన్నులను పునర్ వ్యవస్థీకరించాలన్న సిఫారసులు అందాయి. బీమా కంపెనీలు తమ ఉత్పత్తులను మరింత అందుబాటులోకి తెచ్చేందుకు వీలుగా పనున్న మినహాయింపులు కోరాయి. అలాగే ఎంఎస్ఎంఇ రంగానికి సంబంధించి మొత్తం 45 రోజుల చెల్లింపు నిబంధనను సడలించాలని, కోరారు. దీనివల్ల ఎంఎస్ఎంఇలనుంచి కొనుగోలుచేసే భారీ సంస్థలు ఇతరత్రా మళ్లే అవకాశం ఉందని, ఈ నిబంధన కొంతమేర సడలించాలనిచూస్తున్నారు.
అలాగే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘాలు పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని, ఎనిమిదో వేతన కమిషన్, కారుణ్య నియామకాల్లో ఐదుశాతం పరిమితిని తొలగించాలనికోరారు. బడ్జెట్‌పరంగా వివిధ రంగాల నిపుణులు ఎక్కువగా ఉపాధికల్పనపై దృష్టికేంద్రీకరించాలనిసూచించారు. వికసిత్‌భారత్ లక్ష్యసాధన, మూలధన వ్యయం, ఉపాధి కల్పన వంటివి ముఖ్యాంశాలుగా నడిచాయి. ఎకె భట్టాచార్య, అమితా బాత్రా, మహేంద్రదేవ్ వంటి ఆర్థికరంగ నిపుణులు కూడా తమ పరిధిలో ఆర్థికవృద్ధికి అనుగుణంగా పలు సలహాలు సూచనలుచేసారని పిఎంఒ ప్రకటన విడుదలచేసింది.

## గ్రామస్థులను తుపాకీతో బెదరించి వంట వండించుకున్న ఉగ్రవాదులు!

**న్యూఢిల్లీ, జులై 11:** జమ్మూ-కాశ్మీర్‌లో సైనిక వాహనంపై ఉగ్రవాదులు మెరుపుదాడికి పాల్పడిన ఘటనలో ఐదుగురు జవాన్లు అమరులైన సంగతి తెలిసిందే. దీనికి ముందు ఉగ్రవాదులు స్థానికుల్ని బెదరించినట్లు తెలుస్తోంది. వారి తలపై తుపాకీ గురిపెట్టి, తమ కోసం భోజనం తయారుచేయించుకున్నారని ఓ జాతీయ మీడియా కథనం వెల్లడించింది. అలాగే దాడి సమయంలో ఉగ్రవాదులు బాడీ కెమెరాలు ధరించి ఉన్నారు.
భద్రతా బలగాల నుంచి ఆయుధాల దోపిడీకి ప్రయత్నించారు. అయితే ఆ ప్రయత్నాన్ని మన సైనికులు తిప్పికొట్టారు. గాయపడినా సరే వారికి మాత్రం ఆయుధాలను దక్కనివ్వలేదని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఓ సైనికుడి చేతికి తీవ్రంగా గాయమైనప్పటికీ తన ఆయుధం జామ్ అయ్యే వరకు ఒక్క చేతితోనే కాల్పులు కొనసాగించడం గమనార్హం.
కథువాకు 150 కి.మీ. దూరంలో ఉన్న బద్‌నోతా గ్రామ సమీపంలోని మాచేడీ-కిండ్లీ-మల్హార్ రోడ్డులో రెండు సైనిక వాహనాలపై ఉగ్రవాదులు మెరుపుదాడి చేశారు. వెంటనే అప్రమత్తమైన జవాన్లు వారిని దీటుగా ఎదుర్కొనేందుకు ఎదురుకాల్పులు జరిపారు. అప్పటికే ఐదుగురు సైనికులు ప్రాణాలు కోల్పోవడంతో తీవ్ర ఒత్తిడిలో ఉన్న జవాన్లు.. మరింత ప్రాణనష్టం జరగకుండా నిరోధించడంతోపాటు ఆయుధాలను ఎత్తుకెళ్లిపోకుండా తీవ్రంగా ప్రతిఘటించారు. ఉగ్రవాదులకు-జవాన్లకు మధ్య రెండు గంటలకుపైగా కాల్పులు జరిగాయని అధికారులు తెలిపారు.



గురువారం జింబాంబ్వే రాయబారి స్టెల్లా న్కోమో సాక్ష్యాధారపత్రాలను ఆమోదించిన రాష్ట్రపతి ముర్ము

# దెబ్బకొట్టిన 'రాముడి ఫొటోలు'!

>> 42 మండలహెడ్‌క్వార్టర్లు, సుమారు 473 గ్రామపంచాయతీలు ఉంటాయని పక్షం రోజుల్లో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రజలను కలుసుకొనే అవకాశం లేకుండా పోయిందని ఆవేదన చెందారు. తన ప్రత్యర్థి గెలిచిన బిజెపి అభ్యర్థి కంటే నాకు 2,20,000 ఓట్లు మాత్రమే తక్కువ వచ్చాయని ఆయన కురియన్ ముందు తన గోడు వెల్లబోసుకున్నారు. బిజెపి అభ్యర్థి సుమారు సంవత్సరకాలంగా ఎన్నికల కోణంలో పర్యనలు చేశారు. అంతేకాదు ఆరునెలల ముందు ఆరు లక్షల ఇళ్ళను పసుబియ్యం పంపిణీ పేరుతో వారి కార్యకర్తలు కలుసుకొన్నారు. మరో దఫా అయోధ్య గుడి శ్రీరాముడి ఫోటోను ఆరులక్షల ఇళ్ళలో పంపిణీ చేశారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడేనాటికి ప్రతిఅసెంబ్లీ నియోజకవర్గంకు ఐదు వందల మంది కార్యకర్తలు క్షేత్రస్థాయిలో బిజెపి అభ్యర్థికి అనుకూలంగా భావవ్యాప్తి చేశారు. అంతేకాదు ప్రతి ఇంటి ముందు జై శ్రీరాం అనే టెన్సిల్ కొట్టి ఎటుచూస్తే అటూ బిజెపి అభ్యర్థి కనపడేలా నారేటివ్ బిల్డప్ చేశారు. నాకు కనీసం ఒక్క నెల రోజుల మందు టికెట్ వస్తే నేను బిజెపి నారేటివ్‌ను కిల్ చేసే అవకాశం లభించేది అని ఆయన భావోద్వేగానికి గురైనట్లు తెలిసింది. అయినా 16రోజుల సమయంలో 3లక్షల 68వేల ఓట్లు సంపాదించాని నా ఓటమికి కారణం కేవలం సమయాభావం మాత్రమే అని ఖరాఖండిగా తెలిపారు. ఇక నైనా లోక్‌సభ కావొచ్చు అసెంబ్లీ ఎన్నికలు కావొచ్చు కనీసం ఒక మూడు నెలల ముందు అభ్యర్థిని ఎంపిక చేసి క్షేత్రస్థాయిలో తిరిగేలా అవకాశం కల్పించాలని కోరారు. సికింద్రాబాద్ అభ్యర్థి దానంనాగేందర్‌తో తన ఓటమిపై వివరణ ఇచ్చుకున్నారు. ఆయన తరువాత పట్నం సునీతా మహేందర్‌రెడ్డి, రంజిత్‌రెడ్డి,వంశీచంద్‌రెడ్డి, నీలంమధు,వెలచాల రాజేందర్‌రావు, జీవన్‌రెడ్డి, ఆత్రం సుగణ తమ ఓటమికి గల కారణాలు వివరించారు. తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్,బిజెపి,బిఆర్ఎస్ నువ్వానేనా అన్నట్లు పోటీపడ్డాయి. బిఆర్ఎస్ ఒక్క ఎంపి సీటు కూడా గెలుచుకోలేదు.లోక్‌సభ ఎన్నికలలో 12సీట్లు తగ్గవని చెప్పిన కాంగ్రెస్ ఎనిమిది సీట్లకు పడిపోయింది. గత పార్లమెంట్ ఎన్నికలతో పోల్చిచూస్తే మంచిఫలితాలు నమోదు చేసినా మహబూబ్‌నగర్, మల్కాజ్‌గిరి లోక్‌సభనియోజకవర్గంలో ఓటమి పాలవడం కాంగ్రెస్ పూర్తిగా నైరాశ్యంలోకి నెట్టివేయబడింది. కాంగ్రెస్ పార్టీలో ఏళ్లకు ఏళ్లు నమ్ముకొని పనిచేసినవారికి టికెట్లు ఇవ్వలేదని ఆగ్రహం కొంత మంది సీనియర్లు వెల్లగక్కినారు.స్థానికేతరులకు టికెట్లు ఇవ్వడం కూడా ఓటమకి కారణమని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో కూడా నిజామాబాద్ లో షబ్బీర్ అలీ, ఘోషామహల్‌లో సునీతా రావ్ వంటి స్థానికేతరులను నిలపడం వల్ల ప్రతికూల ఫలితాలు వచ్చాయి.వాటని కూడా ఈ ఎన్నికల సమయంలో పరిగణలోకి తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికలలో ఓటమిపాలైన వారికి పదవులు ఇవ్వమని తెలిపి కొంతమందికి ఎలా రెండు రెండు సార్లుఅవకాశాలు ఇస్తారని కురియన్ ముందు ప్రశ్నించినట్లుతెలిసింది.జీవన్‌రెడ్డికి నిజామాబాద్ ఎంపి అభ్యర్థిగా పోటీకి ఎలా అవకాశం ఇచ్చారని ప్రశ్నించారు. అదేవిధంగా పోడెం వీరయ్యకు నామినేటెడ్ పోస్టు ఇవ్వడం కూడా కొంత మంది కురియన్ దృష్టికి తీసుకెళ్ళారు. మహబూబ్‌నగర్ లోక్‌సభ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సెగ్మంట్ కొండగల్ కూడా ఉంటుంది అక్కడ బిజెపి అభ్యర్థి డికె అరుణ కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి పై గెలవడం జీర్ణించుకోలేని అంశంగా కాంగ్రెస్‌హైకమాండ్‌కు మారింది. రేవంత్‌రెడ్డిపై భరోసాతో ఈ సీటును తొలిజాబితాలో కేటాయించారు. ఇక్కడ కాంగ్రెస్ క్యాడర్ పూర్తిగా బిజెపికి పనిచేయడంతో కాషాయం అస్థిత్వం లేని పేద జిల్లాలో స్వల్పమెజార్టీతో డికె అరుణ గెలుపొందారు. అదేవిధంగా మల్కాజ్‌గిరిలో లోపాయికారి ఒప్పొందం ప్రకారం చెవెళ్ళ అభ్యర్థిని మార్పుచేయడం వల్లే ఓటమిపాలైనారని కురియన్ ముందు ఆవేదన చెందినట్లు తెలిసింది. బిఆర్ఎస్ అభ్యర్థలను పార్టీలోకి తీసుకొని వచ్చి వారికి టికెట్లు ఇవ్వడం కారణంగా ఎనిమిదిసీట్లు కోల్పోయామని అనేక మంది కమిటి ముందు వెలగక్కారు. దీనికితోడు అధికారంలో ఉన్న కాంగ్రెస్‌ను ఇరుకుబెట్టడానికి బిఆర్ఎస్‌కూడా తన క్యాడర్ మొత్తం బిజెపి గెలుపుకోసం పనిచేయించిందని అందువల్లే ఫలితాలు తిరగబడ్డాయని అభ్యర్థులు తెలినట్లు సమాచారం. బిఆర్ఎస్ నుంచి వచ్చిన వారికి టికెట్లు ఇవ్వడంతో నాయకుల మధ్య సమన్వయంకూడా లేకుండా పోయిందని స్పష్టం అవుతోంది. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి.హనుమంతరావు తనకు సికిందరాబాద్ టికెట్ ఇస్తే గెలిచేవాడని సర్వేచేసిన సునీల్ కనుగోలు వ్యవహారం సరిగాలేదని ఆరోపణలు చేసినట్లు తెలసింది. తాను ఎవరు పిలిచినా పిలువకపోయినా వెళ్ళి ఎన్నికలలో ప్రచారం చేశానని తాను ప్రచారంచేసిన నియోజకవర్గాలలో లీడ్ వచ్చిందని కురియన్ ముందు వివరించారు. అదేవిధంగా గెలిచిన ఎనిమిది మందిలో ఏడుగురు ఎంపిలు కురియన్ ముందు హాజరరై వారిఅనుభవాలనుకూడా తెలిపారు. సురేశ్ షెట్కార్ మల్లరవి,చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, రఘువీరారెడ్డి,బలరామ్ నాయక్,కడియంకావ్య హాజరై వారి గెలుపుకు టీమ్ వర్క్ కారణమనితెలిపారు. పెద్దపల్లి ఎంపి వంశీ మాత్రంహాజరుకాలేదు. శుక్రవారం ఎమ్మెల్యేలతో కురియన్‌కమిటి మాట్లాడనుంది. పార్లమెంట్ ఎన్నికలల్లో కాంగ్రెస్ వైఫల్యం అధ్యయనం చేయడానికి పలు రాష్ట్రాలలో ఏఐసిసి నిజనిర్ధారణ కమిటీలు వేసింది. మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్, ఒడిస్సా,ఢిల్లీ,ఉత్తరఖండ్, హిమాచల్‌ప్రదేశ్ కర్ణాటక, తెలంగాణలో నిజనిర్ధారణ కమిటివేసింది. మరోరెండు రోజులు కురియన్ తెలంగాణలో బసచేస్తారు.

## వారం - వర్జ్యం

తేది : 12-07-2024, శుక్రవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
షష్ఠి మ.12.33
ఉత్తర సా.4.08
వర్జ్యం రా.1.37-3.25
దు.ఉ.8.25-9.17, 2) మ.12.47-1.39
శుభసమయం : ఉ.6.00-6.40,
సా.5.30-6.00
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** బంధువులతో ఏర్పడిన తగాదాలు పరిష్కరించుకొంటారు. షేర్లు, భూముల క్రయవిక్రయాలు అనుకూలం.

**వృషభం :** ఉద్యోగ యత్నాలు అనుకూలిస్తాయి. చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మిథునం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

**కర్కాటకం :** పనుల్లో ఆటంకాలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. దూర ప్రాంతాల నుండి శుభవార్త.

**సింహం:** నూతన పరిచయాలు పెరుగుతాయి. దూర ప్రాంతాల నుండి ఆసక్తికరమైన సమాచారం అందుతుంది.

**కన్య :** దూరపు బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. శ్రమకు ఫలితం కనిపిస్తుంది.

**తుల :** పనులలో జాప్యం జరిగిన చివరికి పూర్తి చేస్తారు. బాధ్యతలు మరింత పెరుగుతాయి.

**వృశ్చికం:** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు.

**ధనుస్సు:** దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుతుంది. విందు, వినోదాలు. కార్యజయం.

**మకరం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. మీలోని ప్రతిభ వెలుగులోకి వస్తుంది.

**కుంభం:** మిత్రుల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి.

**మీనం :** సభలు, సమావేశాలలో పాల్గొంటారు. పాత బాకీలు వసూలవుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## బడ్జెట్ అసెంబ్లీ

>> ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం జిల్లాల్లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. కమటీ సేకరించిన వివరాలను అసెంబ్లీలో చర్చించనున్నారు. అసెంబ్లీలో చర్చించిన తర్వాత విధివిధానాలపై నిర్ణయానికి వస్తామని ఇదివరకే డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. అలాగే,జాబ్ క్యాలెండర్‌ను కూడా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశాల్లో ప్రకటించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

## లక్షల ఎకరాల్లో సాగు

>> చేయడం జరిగింది. ఇక రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కెల్లా ఆదిలాబాద్‌లో అత్యధికంగా 100.11 శాతం మేర 5,62,685 ఎకరాల్లో వివిధ పంటలను వేశారు. ఇక సంగారెడ్డి జిల్లాలో 4,33,381 ఎకరాల్లో, నల్లగొండలో 3,58,629 ఎకరాల్లో, ఆసిఫాబాద్ జిల్లాలో 3,44,874 ఎకరాల్లో, వికారాబాద్ జిల్లాలో 3,16,430 ఎకరాల్లో, నిర్మల్ జిల్లాలో 2,59,148 ఎకరాల్లో, ఖమ్మంలో 2,57,703 ఎకరాల్లో, కొత్తగూడెం జిల్లాలో 2,57,678 ఎకరాల్లో అత్యధికంగా పంటలు సాగు చేశారు. అయితే అత్యల్పంగా ములుగు జిల్లాలో 18,633 ఎకరాల్లో, మల్కాజిగిరి జిల్లాలో 3,252 ఎకరాల్లో, వనపర్తి జిల్లాల్లో 23,539 ఎకరాల్లో మాత్రమే వివిధ పంటలను ఇప్పటి వరకూ సాగు చేశారు. అదేవిధంగా ఒక్క వరి నాట్లు విషయానికి వస్తే రాష్ట్రంలోని ఒక్క నిజామాబాద్ జిల్లాలో మాత్రమే 1,63,657 ఎకరాల్లో నాట్లు పడ్డాయి. అలాగే 50 వేల ఎకరాలకు పైగా రాష్ట్రంలోని భువనగిరి, కామారెడ్డి జిల్లాల్లో మాత్రమే వరి నాట్లు వేయడం జరిగింది. మిగిలిన జిల్లాల్లో కెలా అత్యంత తక్కువగా ఆదిలాబాద్ జిల్లాలో 361 ఎకరాల్లోను, మంచిర్యాలలో 40 ఎకరాలు, నిర్మల్‌లో 2,500 ఎకరాలు, కరీంనగర్‌లో 8,349 ఎకరాలు, జగిత్యాలలో 2,364 ఎకరాలు, సిరిసిల్లాలో 4,724 ఎకరాలు, సంగారెడ్డిలో 55 ఎకరాలు, వరంగల్‌లో1,560ఎకరాలు, హన్మకొండలో 724 ఎకరాలు, మహబూబాబాద్‌లో 7,208 ఎకరాలు, ములుగులో 657 ఎకరాలు, భూపాపల్లిలో 114 ఎకరాలు, కొత్తగూడెంలో 2,793ఎకరాలు,రంగారెడ్డిలో 1,758 ఎకరాలు, వికారాబాద్‌లో 2,563 ఎకరాలు, మల్కాజిగిలో 750 ఎకరాల్లో, మబూబ్‌నగర్‌లో 448 ఎకరాలు, నారాయణ్ పేట్‌లో 1,000 ఎకరాలు, నాగర్‌కర్నూల్‌లో 332 ఎకరాలు, వనపర్తిలో 2,037 ఎకరాలు, గద్వాల్‌లో 639 ఎకరాలు, నల్లగొండలో 8,085 ఎకరాలు, సూర్యాపేట్ జిల్లాలో 4,720 ఎకరాల్లో వరి నాట్లు పడ్డాయి.

THE GOVERNMENT OF BODOLAND
Results of 11/07/2024
M.R.P. ₹.10/-

DrawDate on:11/07/24

NAGARAJA SERIES Dr No:2
1st Prize Rs.5000/- ND 061517
2nd Prize Rs.1000000/- 728441
3rd Prize Rs.7000/- 25236
4th Prize Rs.3500/-
11940 33295 38685 59204 63558
63697 74009 74672 90913 94478
5th Prize Rs.200/-
0435 2314 3001 6533 6692
6895 8488 8726 9130 9458
6th Prize Rs.100/-
0379 1270 3156 4017 4122
4304 6614 7220 7281 9656
7th Prize Rs.50/-
082 103 229 387 475
523 699 774 872 981
8st Prize Rs.100000/- 061517
9st Prize Rs. 50000/- 61517
10st Prize Rs. 30000/- 1517
11st Prize Rs. 1000/- 517
12st Prize Rs. 100/- 17
13st Prize Rs. 10/- 7

SINGAM SERIES Dr No:2
1st Prize Rs.5000/- SJ 409588
2nd Prize Rs.1000000/- 219638
3rd Prize Rs.7000/- 51895
4th Prize Rs.3500/-
13613 32215 33101 44895 50929
55105 71639 81738 82640 97423
5th Prize Rs.200/-
2195 3063 3642 3971 4739
5888 5938 6687 7289 8869
6th Prize Rs.100/-
2504 3691 4601 4606 5006
5779 5895 5920 8855 9057
7th Prize Rs.50/-
082 143 245 366 463
591 628 758 886 981
8st Prize Rs.100000/- 409588
9st Prize Rs. 50000/- 09588
10st Prize Rs. 30000/- 9588
11st Prize Rs. 1000/- 588
12st Prize Rs. 100/- 88
13st Prize Rs. 10/- 8

DrawDate on:11/07/24

KUIL SERIES Dr No:2
1st Prize Rs.5000/- KG 773887
2nd Prize Rs.1000000/- 175522
3rd Prize Rs.7000/- 03662
4th Prize Rs.3500/-
20034 30524 35052 35380 40003
56883 66003 68388 87254 91904
5th Prize Rs.200/-
0178 2114 2633 2659 3462
4180 4559 5483 6524 9733
6th Prize Rs.100/-
1581 2829 6670 6707 7976
8404 9218 9879 9883 9963
7th Prize Rs.50/-
026 135 214 349 458
520 666 759 874 972
8st Prize Rs.100000/- 773887
9st Prize Rs. 50000/- 73887
10st Prize Rs. 30000/- 3887
11st Prize Rs. 1000/- 887
12st Prize Rs. 100/- 87
13st Prize Rs. 10/- 7

ROSA SERIES Dr No:2
1st Prize Rs.5000/- SD 059084
2nd Prize Rs.1000000/- 528873
3rd Prize Rs.7000/- 98678
4th Prize Rs.3500/-
08305 11422 11660 22159 29126
54649 64807 72811 81451 83528
5th Prize Rs.200/-
3177 4581 5364 6068 6165
6466 6826 9491 9560 9776
6th Prize Rs.100/-
0180 1641 5291 5311 6526
7220 7400 7728 8630 9877
7th Prize Rs.50/-
047 110 264 313 427
512 661 739 803 906
8st Prize Rs.100000/- 059084
9st Prize Rs. 50000/- 59084
10st Prize Rs. 30000/- 9084
11st Prize Rs. 1000/- 084
12st Prize Rs. 100/- 84
13st Prize Rs. 10/- 4

DrawDate on:11/07/24

DEAR SERIES Dr No:2
1st Prize Rs.5000/- DJ 682981
2nd Prize Rs.1000000/- 981377
3rd Prize Rs.7000/- 68648
4th Prize Rs.3500/-
04741 16160 45462 54170 79054
82870 85116 85690 87442 92235
5th Prize Rs.200/-
0473 0826 2727 3643 4394
6743 7416 7557 8267 8790
6th Prize Rs.100/-
1266 2580 2940 4465 5356
5448 7051 7237 9093 9929
7th Prize Rs.50/-
061 151 277 326 468
514 613 742 816 993
8st Prize Rs.100000/- 682981
9st Prize Rs. 50000/- 82981
10st Prize Rs. 30000/- 2981
11st Prize Rs. 1000/- 981
12st Prize Rs. 100/- 81
13st Prize Rs. 10/- 1

ABBLE SERIES Dr No:2
1st Prize Rs.5000/- LB 499196
2nd Prize Rs.1000000/- 366184
3rd Prize Rs.7000/- 38891
4th Prize Rs.3500/-
09699 23310 23961 31948 55666
62974 64511 94068 95896 97060
5th Prize Rs.200/-
1508 2575 2939 5018 5340
5758 5817 6201 7836 9674
6th Prize Rs.100/-
0436 0699 1214 2064 2388
2463 2534 3244 4573 8178
7th Prize Rs.50/-
090 194 298 365 449
510 660 795 866 960
8st Prize Rs.100000/- 499196
9st Prize Rs. 50000/- 99196
10st Prize Rs. 30000/- 9196
11st Prize Rs. 1000/- 196
12st Prize Rs. 100/- 96
13st Prize Rs. 10/- 6

THE GOVERNMENT OF BODOLAND
Results of 11/07/2024
M.R.P. ₹.2/-

DrawDate on:11/07/24

THANGAM SERIES Dr No:2
1st Prize Rs.100000/- 698542
2nd Prize Rs.7000/- 62310
3rd Prize Rs.3500/-
13049 34842 45829 47234 49053
67292 77995 77999 81886 84580
4th Prize Rs.200/-
1510 2377 3603 4875 5266
5441 6391 7770 7818 7881
5th Prize Rs.100/-
4205 5521 6312 6564 6603
7188 7511 8768 9476 9842
6th Prize Rs.50/-
091 127 200 336 459
581 643 780 879 983

NALLANERAM SERIES Dr No:2
1st Prize Rs.100000/- 563715
2nd Prize Rs.7000/- 41816
3rd Prize Rs.3500/-
05566 13635 25018 38751 39919
47557 53808 63318 65306 70466
4th Prize Rs.200/-
4050 4445 4657 5045 6177
6416 6972 7754 8859 9302
5th Prize Rs.100/-
1463 1802 2042 2209 2260
5565 6949 6961 7207 9887
6th Prize Rs.50/-
007 180 274 314 471
597 628 725 833 966

DrawDate on:11/07/24

KUMARAN SERIES Dr No:2
1st Prize Rs.100000/- 728473
2nd Prize Rs.7000/- 55451
3rd Prize Rs.3500/-
24021 35509 40196 42761 42946
46210 54886 58831 88373 95853
4th Prize Rs.200/-
0187 1324 1580 3123 3485
6590 7738 8008 9206 9821
5th Prize Rs.100/-
0707 2130 3050 5733 6671
7181 7215 7260 7916 9233
6th Prize Rs.50/-
024 104 236 319 421
587 697 708 800 911

VISHNU SERIES Dr No:2
1st Prize Rs.100000/- 847949
2nd Prize Rs.7000/- 62582
3rd Prize Rs.3500/-
03821 25829 35918 57475 60291
64571 71004 77479 79924 92902
4th Prize Rs.200/-
0642 3383 4870 5590 6022
7857 8929 9345 9882 9988
5th Prize Rs.100/-
0265 0895 1076 1483 3382
3551 3678 5685 7933 8668
6th Prize Rs.50/-
005 162 287 337 474
500 624 752 856 998

DrawDate on:11/07/24

SWARNALAXMI SERIES Dr No:2
1st Prize Rs.100000/- 638954
2nd Prize Rs.7000/- 73220
3rd Prize Rs.3500/-
16889 27179 27795 38105 49567
51644 62693 73297 84648 95564
4th Prize Rs.200/-
0616 0626 1839 1970 5511
7274 7414 7723 9199 9628
5th Prize Rs.100/-
0121 1639 2117 3573 4209
5107 5856 6160 6524 7145
6th Prize Rs.50/-
091 106 277 393 485
578 651 771 874 979

LION SERIES Dr No:2
1st Prize Rs.100000/- 672600
2nd Prize Rs.7000/- 48149
3rd Prize Rs.3500/-
15361 26131 26680 37558 48258
59329 59930 61516 83332 94164
4th Prize Rs.200/-
1447 2358 3513 4368 5642
5818 6672 7561 9384 9800
5th Prize Rs.100/-
0151 0269 0602 1901 3530
3652 6660 6825 8029 8912
6th Prize Rs.50/-
064 102 223 319 413
597 698 799 843 950

# కెసిఆర్, కెటిఆర్ ప్రాధేయపడినా పార్టీలో ఉండని ఎమ్మెల్యేలు

## టిడిపి, కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇచ్చిన చరిత్ర బిఆర్ఎస్‌ది

## నిరుద్యోగులను రెచ్చగొట్టే బిఆర్ఎస్ నేతలకు యూనివర్శిటీల్లో అడుగుపెట్టే దమ్ముందా?: టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపి మధుయాష్కీ

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** ఫామ్‌హౌజ్‌కు పిలుచుకొని కెసిఆరన కెటిఆర్‌లు కాళ్లు మొక్కినా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఆ పార్టీలో ఉండటం లేదని పదేళ్లుగా సొంత పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలను ఇంటిగేటు లోపలికి రానివ్వకుండా తరిమికొట్టి వారిని తీవ్రంగా అవమానించారని టిపిసిసి ప్రచార కమిటి చైర్మన్ మాజీ ఎంపి మధుయాష్కీ అన్నారు. గురువారం గాంధీభవన్‌లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ కనీసం నీ పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలు ఏనాడైనా గౌరవించావా అందుకేనీకు ఈ గతి పట్టిందని పేర్కొన్నారు. టిడిపి నుంచి గెలిచిన శ్రీనివాసయాదవ్‌కు కాంగ్రెస్‌నుంచిగెలిచిన సబితా ఇంద్రారెడ్డికి ఏ విధంగా మంత్రి పదవి ఇచ్చారు ;? అప్పుడు రాజ్యాంగం ప్రజాస్వామ్యం గుర్తుకురాలేదా అని కెటిఆర్‌ను మధుయాష్కీ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినచ నెల రోజులు కూడా కాకముందే ఈ ప్రభుత్వం కొనసాగదు కూలిపోతుందని పడిపోతుందని ఒకవైపు కెటిఆర్‌మరోవైపు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిలు మాట్లాడినారు. ఆఖరికి కాలు విరిగి యశదో ఆసుపత్రిలో పడుకున్న కెసిఆర్ కూడా ప్రభుత్వం ఉండదని రెచ్చగొట్టింది నిజంకాదాఅని మధుయాష్కీ వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్ బిజెపిలు ఒక్కటై అప్రజాస్వామికంగా తమ ప్రభుత్వాన్ని కూల్చాలని కుట్రలు చేస్తే ప్రజాస్వామ్యయుతంగా తమ పార్టీలోకి వచ్చేవారినిఆహ్వానిస్తున్నామనిపేర్కొన్నారు. కెసిఆర్ కుటుంబం అవినీతిలో కూరుకుపోయిందని అవినీతి చేస్తే కొడుకు అయినా కోడలైనా, బిడ్డ అయినా అల్లుడైనా సహించేది లేదనిచెప్పిన కెసిఆర్‌కు ఢిల్లీ లిక్కర్‌స్కామ్ లో ఇరికిన కవితను బయటకు తీసుకొనిరావడానికి ఆపసోపాలు పడుతున్నారని ఎద్దేవాచేశారు. మోడీతో కుమ్మక్కై కాంగ్రెస్ ప్రభుత్వంను కూలదోసి బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేసి బిడ్డను ప్రతిగా విడిపించుకోవాలని కుట్రలు కెసిఆర్ చేశారనిఆయన దుయ్యబట్టారు. అందుకే తమ పార్టీలోకి ఎమ్మెల్యేలను ఎమ్మెల్సీలను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ప్రజాస్వామ్యంలో తమ సమస్యలు చెప్పుకొనే హక్కు కూడా లేకుండా ధర్నాచౌక్‌ను ఎత్తివేసిన నిరంకుశ చరిత్రమీదని ఆయన గుర్తుచేశారు. కోచింగ్ సెంటర్లనుంచి కమీషన్ తీసుకొనిఉ కెసిఆర్ కెటిఆర్ హరీష్‌రావుసంతోష్‌రావులు నిరుద్యోగులను పరీక్షలు వాయిదా వేయించాలని ప్రభుత్వంపై ఉసిగొల్పుతున్నారని దుయ్యబట్టారు. ఉద్యోగాలు కల్పించాలని కోరదంబోయి వాయిదా వేయాలని చెప్పడం దుర్మార్గమైన చర్యగా మధుయాష్కీ అభివర్ణించారు. తెలంగాణలో ఏ యూనివర్సిటీలో అడుగుపెట్టే దమ్ము మీకు ఉందా అని ఆయన ప్రశ్నించారు. పింక్ పార్టీల రౌడీలు విద్యార్థుల ముసుగులో డిఎస్సీ గ్రూప్2 పరీక్షలు వాయిదా వేయాలని కృత్రిమ ఉద్యమాలు చేస్తున్నారనిమండిపడ్డారు. నిజమైన నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆవేదన చెందారు.



## ఏనుగును ఢీకొన్న కంచన్‌జంగ ఎక్స్‌ప్రెస్

### గజరాజు మృతి, తప్పించుకున్న మరో ఏనుగు

**జాగిరోడ్(అసోం), జులై 11:** రాష్ట్రంలోని మోరిగాంవ్ జిల్లాలోని జాగిరోడ్ రైల్వేస్టేషన్ సమీపంలో ట్రాక్‌పైకి వచ్చిన ఏనుగును రైలు ఢీకొనడంతో అక్కడికక్కడేమృతిచెందింది. సిల్చార్ కు వెళుతున్న కాంచన్‌జంగ ఎక్స్‌ప్రెస్ టఘేరియా వద్ద ఈ ట్రాక్‌పైకి వస్తుండగా ఢీకొన్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఏనుగుతోపాటే వచ్చిన మరో ఏనుగు ట్రాక్‌ను దాటి వెళ్లిపోవడంతో ప్రమాదంనుంచి తప్పించుకోగలిగింది. రైల్వే సిబ్బంది, స్థానికులు ఈ ఏనుగు మృతదేహాన్ని ట్రాక్‌నుంచి తొలగించి రైలు సర్వీసులను పునరుద్ధరించారు. కర్ణాటక తర్వాత దేశంలో ఒక్క అస్సాంలోనే ఎక్కువ సంఖ్యలో ఏనుగులు ఉన్నాయి. ఈప్రమాదంతో రైలు సర్వీసులకు ఎలాంటి అంతరాయం లేదని, పశు సంవర్థక అధికారులు ఆప్రాంతానికిచేరుకుని పోస్టుమార్టం నిర్వహించారు.

# ఎప్‌సెట్-2024 కౌన్సెలింగ్‌కు నేడు తుది గడువు

### 15 వరకు వెబ్ ఆప్షన్లకి అవకాశం.. 19న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో బీటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎప్ సెట్-2024 కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా స్లాట్ బుక్ చేసుకోవడానికి నేడు (శుక్రవారం జులై 12) తుది గడువు. ఇప్పటి వరకు 98,250 మంది ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకున్నారు. ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకున్న వారి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి రేపు(శనివారం) తుదిగడువు. ఇప్పటివరకు 46,525 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చినట్టు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, ఎప్ సెట్-2024 అడ్మిషన్ల కన్వీనర్ శ్రీదేవసేన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రేపటితో సర్టిఫికెట్ వెరిఫికేషన్ ముగియనుంది. ఈ నెల 15 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించగా.. ఈ నెల 19న సీట్ల కేటాయింపు చేయనున్నారు.

**సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు గడువు పెంచాలంటున్న విద్యార్థులు**

ఎప్ సెట్-2024 కౌన్సెలింగ్‌లో భాగంగా విద్యార్థులు వెబ్ ఆప్షన్లు ఇవ్వాలంటే తప్పకుండా కులధృవీకరణపత్రంతోపాటు, ఆదాయ ధ్రువీకరణ పత్రం తప్పనిసరి చేశారని.. అయితే ఇన్‌కమ్ సర్టిఫికెట్ జారీకి సమయం పడుతున్న నేపథ్యంలో.. తమకు ఇన్‌కమ్ సర్టిఫికెట్ సర్టిఫికెట్స్ జారీకి సమయం పట్టనున్న నేపథ్యంలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి సమయం పెంచాలని.. అలాగే సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి ఆదాయ ధ్రువీకరణ పత్రం తప్పనిసరి చేయవద్దని విద్యార్థులు కోరుతున్నారు. అలాగే వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి సమయం పెంచాలని కోరుతున్నారు.

# అంబానీ ఇంట మొదలైన పెళ్లి సందడి

### ముంబయిలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో మూడురోజులు పెళ్లి వేడుకలు

### అనంత్, రాధిక వివాహం కోసం వందపైగా విమానాలు

### దేశ విదేశాల నుంచి 1,200 మంది అతిథుల రాక



**ముంబయి, జులై 11:** అంబానీల ఇంట జరుగుతున్న పెళ్లి వేడుకలకు హాజరవుతున్న అతిథుల కోసం భారీ ఏర్పాట్లుచేసారు. అతిథులను అనంత్ అంబాని రాధికా మర్చంట్‌ల వివాహ వేదికవద్దకు తరలించేందుకు మూడు ఫాల్కన్-2000 జెట్‌లను సిద్ధంచేసారు.క్లబ్‌వన్ ఎయిర్ సిఇఒ రాజన్‌మెహ్రా ఈ అంశాన్ని వెల్లడించారు. ఇప్పటివరకూ వందవరకూ ప్రైవేటు విమానాలను వినియోగిస్తున్నట్లు తెలుస్తోంది. అతిథులు నలుమూలలనుంచి ఈపెళ్లికి వస్తున్నారు. వీరిని తరలించేందుకు దేశంలోని పలుప్రదేశాల నుంచి చాలాట్రిప్‌లు ఈ విమా నాలను తిప్పాల్సి ఉంటుఏందని సంస్థ సిఇఒ రాజన్ అన్నారు. గురువారం వేడుకల్లో భాగంగా శివ్‌శక్తి పూజనిర్వహించారు. దీనిలోముఖేష్ అంబాని, నీతా అనంత్ రాధికలు పాల్గొన్నారు. తమ స్వగృహం ఆంటిలియాలో ఏర్పాటుచేసిన భారీ జ్యోతిర్లింగం వద్ద ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అమిత్‌త్రివేది, నమోనమో పాటను ఆలపించారు. పాల్గొన్న పండితులతో అనంత్ రాధిక జంట ఫోటోలు దిగింది. అనంత్ వివాహంపై విదేశీ పత్రికల్లోకూడా పెద్దపెద్ద వ్యాసాలు వచ్చాయి. 1200మందికిపైగా అతిథులు వస్తున్నట్లు వాయిస్ ఆఫ్ అమెరికా వెల్లడించింది. 320 మిలియన్ డాలర్లకుపైగానే ఖర్చుచేస్తున్నట్లు ఆర్కిటెక్చరల్ డైజెస్ట్ పత్రిక వివరించింది. అతిథులకు వడ్డించే భోజనాలుకూడా ప్రత్యేకమే. 12న ఇచ్చే పెళ్లి విందుకు వారణాసిలో ప్రసిద్ధిచెందిన కాశీ ఛాట్‌భండార్ వ్యాపారులు ఏర్పాట్లుచేస్తున్నారు. మెనూలో కుల్ఫీ, ఫలూదా, టిక్కీ టమాటా ఛాట్, పాలక్‌చాట్, చనా కచోరి, దహీ పూరి, బనారస్ చాట్ లాంటి స్పెషల్స్‌ను సిద్ధంచేస్తున్నారు. వీటిని ముకేష్ అంబాని సతీమణి నీతా అంబానీయే స్వయంగా ఎంపికచేసారు. ముంబయిలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్ జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో మూడురోజులపాటు ఈ పెళ్లి వేడుకలు జరగనున్నాయి. జులై 12న శుభ్ వివాహ్‌తోమొదలయి 13న శుభ్ ఆశీర్వాద్, 14న మంగళ్ ఉత్సవ్‌తో ముగుస్తాయి.

## మిస్టర్ తెలంగాణ ఇక లేరు

### హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ కన్నుమూత

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** మిస్టర్ తెలంగాణ టైటిల్ విజేత, బాడీ బిల్డింగ్ చాంపియన్, మోడల్ మహ్మద్ సోహైల్(23) ఇక లేరు. రోడ్డు ప్రమాదంలో గాయపడి మృత్యువుతో పోరాడి బుధవారం తుదిశ్వాశ విడిచారు. వివరాల్లోకి వెళ్తే, సిద్ధిపేటకు చెందిన సోహైల్ జూన్ 29న తన మిత్రుడితో కలిసి మిరుదొడ్డి ప్రాంతానికి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా రోడ్డు ప్రమాదం జరిగింది. అతడి వాహనం అదుపుతప్పి ఎదురుగా వస్తున్న స్క్రాప్ ఆటోను ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన సోహైల్‌ను స్థానిక హాస్పిటల్‌లో చికిత్స నిమిత్తం చేర్పించగా, మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. గత పది రోజులుగా అక్కడ చికిత్స పొందిన సోహైల్ పరిస్థితి విషమించడంతో బుధవారం కన్ను మూశాడు. 23 యేళ్ల వయసులోనే బాడీబిల్డర్‌గా సోహైల్ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పలు ఛాంపియన్‌షిప్‌లలో విజేతగా నిలిచి మిస్టర్ తెలంగాణా టైటిల్ గెలుపొందాడు. ఎంతోమందిని ట్రైన్‌చేసి గురువుగా కూడా నిలిచిన అతడి మరణంతో సిద్ధిపేటలో విషాదచాయలు అలుముకున్నాయి.

## నేడు కాంగ్రెస్ గూటికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్!



రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**హైదరాబాద్ (అత్తాపూర్), జులై 11, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ ఆపరేషన్ ఆకర్ష్‌ను ముమ్మరంగా కొనసాగిస్తుంది. శుక్రవారం రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ కాంగ్రెస్ గూటికి చేరను న్నారు. అయితే వరుసగా ఎమ్మెల్యేలు ఆ పార్టీని వీడి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరుతుండడంతో బీఆర్ఎస్ పార్టీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. తిరుపతిలో ఉన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శుక్రవారం నేరుగా సిఎం ఇంటికి వెళ్లి సిఎం రేవంత్‌రెడ్డి, ఇన్‌చార్జి దీపాదాస్‌మున్షీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. ఆయనతోపాటు చైర్మన్‌లు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, నియోజకవర్గ సీని యర్ నాయకులు సైతం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోనున్నారు.

# ‘దోస్త్’లో సీట్లు పొందిన వారు కాలేజీల్లో చేరడానికి నేడు తుదిగడువు

### సీటు పొందిన కాలేజీలో చేరకపోతే రద్దు కానుంది

### మూడో విడతలో 73,662 మందికి సీట్ల కేటాయింపు

### 15 నుంచి మొదటి సంవత్సరం క్లాసులు

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2024లో మూడు విడతల్లో సీట్లు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో చేరడానికి నేడు(శుక్రవారం) తుది గడువుగా ఉంది. ఇప్పటి వరకు మూడో విడతలో సీట్ల కేటాయింపు చేయగా.. వాటిలో సీట్లు పొందిన వారు ఇప్పటికే ఆన్‌లైన్‌లో సెల్ఫ్‌రిపోర్టింగ్ చేశారు. అయితే సెల్ఫ్ రిపోర్టింగ్ చేసిన వారందరితోపాటు.. సీటు పొందిన విద్యార్థులందరూ కూడా ఆయా కాలేజీల్లో ఈ రోజు సాయంత్రం 5 గంటల వరకు చేరాల్సి ఉంటుంది. ఆయా కాలేజీల్లో చేరకపోతే.. విద్యార్థుల సీట్లు రద్దు అవుతాయని ఇప్పటికే దోస్త్-2024 అధికారులు ప్రకటించారు. మొదటి విడతలో 76,290 మందికి సీట్ల కేటాయింపు చేశారు. రెండో విడతలో 41,533 మందికి సీట్ల కేటాయింపు చేశారు. ఇక మూడో విడతలో 73,662 మంది విద్యార్థులకు సీట్ల కేటాయింపు చేశారు. దోస్త్-2024లో ఈ నెల 16 నుంచి 18 వరకు ఇంట్రా కాలేజెస్ యొక్క వెబ్ ఎంపికకి అవకాశం కల్పించారు. ఈ నెల 19న సీట్ల కేటాయింపు చేస్తారు. సీటు పొందిన కాలేజీలో సీటు రిజర్వు చేసుకున్న విద్యార్థులకి మాత్రమే ఇంట్రా కాలేజెస్ ఫేజ్‌కి అవకాశం ఉంటుంది. డిగ్రీ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ క్లాసులు ఈ నెల 15 నుంచి ప్రారంభించనున్నట్టు అధికారులు ప్రకటించారు.

# డిఎస్సీ పరీక్షల వాయిదా లేదు

### హాల్‌టికెట్లు విడుదల చేసిన అధికారులు

### పాఠశాల విద్య వెబ్‌సైట్‌లో అప్‌లోడ్

### 18 నుంచి ఆగస్టు 5 వరకు పరీక్షలు

### రెండు సెషన్‌లలో కొనసాగనున్న పరీక్షలు

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నిర్వహించే డిఎస్సి-2024 పరీక్షలకి సంబంధించిన హాల్ టికెట్లను పాఠశాల విద్య శాఖ అధికారులు విడుదల చేశారు. ఈ నెల 11 నుంచి అందుబాటులోకి తీసుకురానున్నట్టు గతంలోనే ప్రకటించిన పాఠశాల విద్య డైరక్టర్ అభ్యర్థులను హాల్ టికెట్లను గురువారం రాత్రి నుంచే అందుబాటులోకి తీసుకొచ్చారు. అభ్యర్థులు నేటి(శుక్రవారం) నుంచి డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం ఏర్ప డింది. డీఎస్‌సీ-2024 పరీక్షలను ఈ నెల 18 నుంచి ఆగస్టు 5 వరకు పరీక్షలు నిర్వహించనున్న సంగతి తెలిసిందే. డీఎస్‌సీ పరీక్షల హాల్ టికెట్లను కూడా అందుబాటులోకి తీసుకు రావడంతో.. పరీక్షలు వాయిదా పడే అవకాశం లేదని నిరుద్యోగులకి స్పష్టమైంది. ఇప్పటి వరకు కొందరు డీఎస్‌పీ పరీక్షలను కొద్దిరోజులు వాయిదా వేస్తారని భావించగా.. ఇప్పుడు హాల్ టికెట్లు కూడా జారీ చేయడంతో.. పరీక్షలు వాయిదాపడే అవకాశం లేదని స్పష్టమైంది. డీఎస్‌సీ పరీక్షలను సీబీఆర్‌టీ విధానంలో నిర్వహిస్తుండగా.. ప్రతిరోజూ రెండు షిఫ్టుల్లో ఈ పరీక్షలను నిర్వహించనున్నారు. ఈ నెల 18న మొదటి షిఫ్ట్‌లో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ పరీక్ష, సెకండ్ షిఫ్ట్‌లో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ పరీక్ష నిర్వహిస్తారు. ఈ నెల 19 నుంచి 22 వరకు వివిధ మాధ్యమాల ఎస్జీటీ పరీక్షలు జరుగుతాయి. 20న ఎస్‌జిటీ, సెకండరీ గ్రేడ్ ఫిజికల్,స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్షలు.. ఈ నెల 22న స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్, 24న స్కూల్ అసిస్టెంట్ బయలాజికల్ సైన్స్, 25న స్కూల్ అసిస్టెంట్ తెలుగు, ఉర్దూ,మరాఠీ పరీక్షలు, ఈ నెల 26న తెలుగు భాషా పండిట్, సెకండరీ గ్రేడ్ టీచర్ పరీక్ష, 30న స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీస్ పరీక్ష నిర్వహిస్తారు. రాష్ట్రంలో మొత్తం 11,062 ఉపాధ్యాయ ఖాళీల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. డీఎస్‌సీ పరీక్షల కోసం 2.79 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు.

## సినీనటుడు రాజ్‌తరుణ్‌పై ఫిలింనగర్‌లో కేసు నమోదు

**హైదరాబాద్ (పంజగుట్ట), జులై 11, ప్రభాతవార్త:** టాలీవుడ్ యువ నటుడు రాజ్‌తరుణ్, లావణ్యల వివాదంలో కేసు మరో మలుపు తీసుకుంది. గతంలో లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు నార్సింగ్ పోలీసులు కేసు నమోదు చేసుకున్న విషయం విదితమే. ప్రాథమిక సాక్ష్యాధారాలను పరిశీలించిన పోలీసులు ఇప్పటికే రాజ్‌తరుణ్‌పై కేసునమోదు చేశారు. అయితే లావణ్య నార్సింగ్‌తో పాటు ఫిలింనగర్ పోలీసు స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేశారు. కానీ ఫిలింనగర్‌లో ఇప్పటివరకు కేసు నమోదు చేయలేదు. తనకు రాజ్‌తరుణ్ 2012లో పరిచయం అయ్యాడని అప్పటినుండి సహజీవనం చేశామని, వివాహం కూడా చేసుకున్నామని పోలీసులకు తెలిపారు.

## యూట్యూబర్ ప్రణీత్‌కు 14 రోజుల రిమాండ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 11:** మంచీచెడుల విచక్షన మరచి తండ్రీకూతుళ్ల బంధానికి అశ్లీలం జోడించి, అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కేసులో యూట్యూబర్ ప్రణీత్ హనుమంతుకు హైదరాబాద్ నాంపల్లి కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్‌ను విధించింది. కాగా, బుధవారం బెంగుళూరులో ప్రణీత్‌ను సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రణీత్‌పై 67బీ ఐటీ యాక్ట్, పోక్సో యాక్ట్,79,294 బిఎన్ఎస్ సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు చేశారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు బెంగుళూరు ప్రణీత్ అదుపులోకి తీసుకోగా... ట్రాన్సిట్ వారెంట్ ద్వారా ప్రణీత్‌ను హైదరాబాద్ తీసుకువచ్చి నాంపల్లి కోర్టులో హాజరుపర్చారు. ఇదే కేసులో ఏ2గా డల్లాస్ నాగేశ్వరరావు, ఏ3గా బుర్రా యువరాజ్, ఏ4గా సాయి ఆదినారాయణను చేర్చారు.

# ‘ఎమరాల్డ్ స్వీట్స్’లో ఫుడ్‌సేఫ్టీ తనిఖీలు

### బెల్లం, జీడిపప్పు ల్యాబ్‌టెస్టింగ్‌కు పంపిన అధికారులు.. కిచెన్ అపరిశుభ్రతపై అసంతృప్తి



ఎమరాల్డ్ కిచెన్ తనిఖీ చేస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు

**హైదరాబాద్ (ముషీరా బాద్), జులై 11, ప్రభాత వార్త:** లోయర్ ట్యాంక్‌బండ్‌లోని ప్రసిద్ధ ఎమరాల్డ్ స్వీట్ హౌస్‌పై ఫుడ్‌సేఫ్టీ టాస్క్‌ఫోర్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. గురువారం సికిందరాబాద్, మల్కాజ్‌గిరి ఫుడ్‌సేఫ్టీ అధికారి జంగారెడ్డి, అంబర్ పేట్ ఫుడ్ సేఫ్టీ అధికారి స్వాతి తదితరులు షాపులోకి వెళ్లి నాణ్యతా ప్రమాణాలను పరిశీలించారు. ప్రమాదకరమైన కెమికల్ రంగులు ఏమైనా వాడుతున్నారా అనే దానిపై ఆరా తీశారు. అనం తరం అధికారులు మాట్లాడుతూ కిచెన్ అపరి శుభ్రంగా ఉందని, ఫ్లోర్, గోడలు, డ్రైనేజి సిస్టం సరిగా లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. మిఠాయి లలో వాడే ముడి సరుకులు లేబుల్ లేకుండా ఉన్న వాటిని వాడుతున్నారని, మెడికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్స్, పెస్ట్ కంట్రోల్ రికార్డ్స్ సరిగా లేవని, వీటిపై త్వరలో నోటీసులు జారీ చేస్తామని తెలిపారు. స్వీట్స్‌పై కాలపరిమితి తేదీని తప్పకుండా ముద్రించాలని, పనిచేసే సిబ్బంది కూడా పరిశుభ్రతని పాటించాలని, గ్లౌజులు, యాప్రాన్, క్యాప్‌లు తప్పకుండా ఉపయోగిం చాలని, మంచినీటి ఎనాలసిస్‌కూడా పెట్టుకోవాలని షాపు నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశారు.

## రెండేళ్లలో మోడీ సర్కార్ కూలిపోవచ్చు

### కేంద్ర మాజీమంత్రి బలరామ్‌నాయక్

**హైదరాబాద్, జులై 11, ప్రభాత వార్త:** తాను ఎమ్మెల్యేగా గెలిస్తే, హోంమంత్రిని అయ్యేవాడినని ఎంపి బలరామ్ నాయక్ అన్నారు. అప్పటి పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఏఐసిసి ఆదేశాలతోనే వెనక్కి తగ్గాల్సి వచ్చిందని ఆయన గుర్తుచేసు కున్నారు. ఎంపిగా పోటీ చేస్తే మరోసారి కేంద్ర మంత్రి పదవి లభిస్తుందని హామి ఇచ్చారని ఆయన తెలిపారు. గురువారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లా డుతూ పార్టీ ఆదేశాలమేరకు పోటీచేసిగ గెలిచానని ఆయన తెలిపారు. కాంగ్రెస్ కూటమి తక్కువ సీట్లతోనే పవర్‌కు దూరమైందని అన్నారు. రెండేళ్ళలోపు మోడీ సర్కార్ కూలిపోతుందని ఆయన జోస్యం చెప్పారు. కాంగ్రెస్ సెంట్రల్‌లో పవర్ ఖాయనమి ఆయన అన్నారు. చామల కిరణ్ కుమార్‌రెడ్డి కూడా కేంద్రమంత్రి అయ్యే అవకాశం ఉందని అన్నారు. పిసిసి పదవి లంబాడలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి పిసిసి ఇవ్వలేదని ఆయన అన్నారు, బిసిలు ఎస్సీలు కూడా అడుగుతున్నారని తెలిపారు.

ప్రెస్ నోటిఫికేషన్

M/s. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, సర్వే నెం. 205/1(P) మరియు 205/5(P), నర్సింగి గ్రామం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణకు ప్రతిపాదిత కార్యాలయ భవనం కోసం భారత ప్రభుత్వం, పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ నుండి పర్యావరణ అనుమతి మంజూరు చేయబడింది. EC గుర్తింపు నంబర్ EC24C3803TG5266034N (ఫైల్ నంబర్: 21-07/2024-IA.III) తేదీ 07/05/2024. పత్రాలు MOEF & CC వెబ్సైట్ www.parivesh.nic.in లో లభ్యమవుతాయి."

NPCI ఇట్లు మేనేజ్మెంట్

# కొనసాగుతున్న కామన్ పిజి ఎంట్రన్స్ పరీక్షలు

### 16 వరకు కొనసాగనున్న పరీక్షలు

### కన్వీనర్ పాండురంగారెడ్డి

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 7 సాంప్రదాయక డిగ్రీ కోర్సులను అందిస్తున్న యూనివర్సిటీలతోపాటు సాంకేతిక కోర్సులను అందిస్తున్న జేఎన్‌టీయూలోనూ పీజీ, పీజీ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్-2024 పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. పరీక్షలు శనివారం నుంచి ప్రారంభం కాగా.. గురువారం ఐదో రోజు పరీక్షలు కొనసాగాయి. ఐదో రోజు పరీక్షలకి 87.79 శాతం మంది విద్యార్థులు హాజరైనట్టు కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఐదో రోజు పరీక్షలకి 8783 మందికి కేటాయించగా వారిలో 7711 మంది హాజరయ్యారు. పరీక్షలకి కేటాయించిన వారిలో 87.79 శాతం మంది హాజరయ్యారు. పరీక్షలను మూడు సెషన్లలో నిర్వహిస్తున్నారు. సీపీజీఈటీ-2024ని ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహిస్తోంది. రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, మహాత్మాగాంధీ, శాతవాహన, పాలమూరు, తెలంగాణ, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం, జేఎన్‌టీయూలోని పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం సీపీజీఈటీని నిర్వహిస్తున్నారు.

వాటిలో ఎంఏ, ఎంకామ్, ఎంఎస్‌సీ, ఎంసీజే, ఎంఎల్ఐబీఎస్సీ, ఎంఈడీ, ఎంపీఈడీ, పీడీ డిప్లమా కోర్సులు, 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం సీపీజీఈటీ పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. 47 పీజీ కోర్సులతోపాటు 4 ఇంటిగ్రేటెడ్ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల కోసం సీపీజీఈటీ-2024ను నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని 294 కాలేజీల్లో సుమారు 47000 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఈ పరీక్షలు ఈ నెల 16 వరకు కొనసాగనున్నాయి.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II AT: HYDERABAD

I.A. No.: 478 of 2024
In
O.A. No. 169 of 2020

Between :
Canara Bank ( E- Syndicate Bank),
...Petitioner / Original Applicant
And
Mullangi Kishan Gandhi & Anr.
... Respondents / Defendants

To
1. Mullangi Kishan Gandhi, S/o Mohan Babu, Aged about 35 years,R/o Villa #17, Neighbourhood Villas, Kompally Village Medchal - Malkajgiri Dist. - 500 100
2. Smt. Dheeraj Arash Kaur, W/o Mullangi Kishan Gandhi, aged about 37 years, R/o Villa # 17, Neighbourhood Villas, Kompally Village, Medchal - Malkajgiri Dist. - 500100

Sub:- Notice for appearance in I.A.No.478 of 2024 - reg.

Take notice that, the Hon'ble Debt Recovery Tribunal -II, at Hyderabad has posted I.A.No.478 of 2024 filed by Canara Bank through its Authorized Representative against you on 26-08-2024.

Take further notice that you are hereby directed to appear and file counter on or before 26-08-2024 at 10.30AM either in person or through Counsel otherwise the case will be proceeded in accordance with law.

// By order of the Court//

## అమెరికాలో కాల్పులు.. ఓ ఇంట్లో ముగ్గురు మృతి!

**అల్మెడా, జులై 11:** అమెరికాలోని కాలిఫోర్నియాలో కాల్పుల ఘటన చోటు చేసుకుంది. అల్మెడా నగరంలోని కిట్టి హాక్ రోడ్డు మార్గంలో ఉన్న ఓ ఇంట్లో ఈ ఘటన జరిగింది. కాల్పుల్లో ముగ్గురు మృతి చెందినట్లు అల్మెడా పోలీసులు వెల్లడించారు. ఈ కేసుతో లింకు ఉన్న ఓ అనుమానితుడిని అరెస్టు చేసినట్లు చెప్పారు. తమ పక్క ఇంట్లో కాల్పుల ఘటన జరిగినట్లు ఓ వ్యక్తి తమకు ఫోన్ చేశారని అల్మెడా పోలీసులు తమ ఫేస్‌బుక్ పేజీలో వెల్లడించారు. పోలీసుల అనుమానితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఏ కారణంచేత అనుమా నితుడు కాల్పులుజరిపాడో పోలీసులు నిర్ధారిం చలేదు.

# కేన్సర్, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నా

### వైద్యుల సూచన మేరకు చికిత్స కోసం అమెరికాలోనే ఉన్నా

### టెలికాన్ఫరెన్స్, మెయిల్ ద్వారా సమాచారమిచ్చి దర్యాప్తునకు సహకరిస్తా

### జూబ్లీహిల్స్ పోలీసులకు ఎస్ఐబి మాజీచీఫ్ ప్రభాకర్‌రావు లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 11:** జూబ్లీహిల్స్ పోలీసులకు ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు లేఖ రాశారు. తాను వాస్తవానికి జూన్ 26వ తేదీన ఇండియాకు రావాల్సి ఉంది కానీ అనారోగ్యం కారణంగా అమెరికాలోనే ఉండిపోయానన్నారు. తాను క్యాన్సర్‌తో గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నానని లేఖలో పేర్కొన్నారు. ఆమెరికా వైద్యుల సూచన మేరకు అక్కడే ఉంటూ చికిత్స తీసుకుంటున్నట్లు తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. తనపై పూర్తి అసత్య ఆరోపణలు చేస్తున్నారని... తాను ఎక్కడా కూడా ఇల్లీగల్ పనులు చేయలేదని ఎస్ఐబి మాజీ ప్రభాకర్‌రావు తెలిపారు. పోలీసులకు ఈ దర్యాప్తులో సహకరించేందుకు నేను సిద్ధంగా ఉన్నాను. నేను ఇండియాకు వచ్చే వరకూ టెలికాన్ఫరెన్స్ లేదా మెయిల్ ద్వారా పూర్తి సమాచారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. నేను క్రమశిక్షణ గల ఒక పోలీసు అధికారిని, విచారణను ఎదుర్కొంటాను. ఎక్కడికీ తప్పించుకొని పారిపోయే పరిస్థితి లేదన్నారు. నా ఆరోగ్యం కుదుటపడిన తర్వాత నేనే ఇండియాకు వస్తాను. గతంలో కూడా పలుమార్లు ఉన్నతాధికారులకు విషయాన్ని వాట్స్ ఆప్‌కాల్ ద్వారా చెప్పాను అని వెల్లడించారు. నా దృష్టికి వచ్చిన సమాచారాన్ని మొత్తం కూడా విచారణ అధికారికి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాను' అని ప్రభాకర్‌రావు వెల్లడించారు.

భారత ప్రభుత్వం
ఎయిర్‌పోర్ట్స్ ఎకానమిక్ రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా
3వ అంతస్తు, ఉడాన్ భవన్, సఫ్దర్‌జంగ్ ఎయిర్‌పోర్ట్, న్యూఢిల్లీ-110003

భారతదేశం యొక్క విమానాశ్రయాల ఆర్థిక క్రమబద్ధీకరణ అథారిటీలో ఆఫీస్ సపోర్ట్ ప్రొఫెషనల్ (సెక్రటేరియల్ పర్సనల్ అసిస్టెంట్) నియామకం కొరకు కాంట్రాక్ట్ ప్రాతిపదికపై దరఖాస్తులు కోరబడుతున్నవి.

ఎయిర్‌పోర్ట్స్ ఎకానమిక్ రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా, ఒక (01) ఆఫీస్ సపోర్ట్ ప్రొఫెషనల్ (సెక్రటేరియల్ పర్సనల్ అసిస్టెంట్)ను కాంట్రాక్ట్ ప్రాతిపదికపై అద్దెకు ప్రతిపాదిస్తోంది. అవసరాన్ని బట్టి ఖాళీల సంఖ్య మారవచ్చు. నిర్దేశిత అవసరమైన అర్హత మరియు అనుభవం ఉన్న అభ్యర్థి ఆఫీస్ సపోర్ట్ ప్రొఫెషనల్‌గా అద్దె ప్రాతిపదికన తీసుకొంటారు. ఆసక్తి గల అభ్యర్థులు వారు దరఖాస్తు పెట్టుకొన్న ఉద్యోగం సూచించవలెను.

2. ఎయిర్‌పోర్ట్స్ ఎకానమిక్ రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ఆఫీస్ సపోర్ట్ ప్రొఫెషనల్‌కు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. అర్హతా ప్రమాణాలు, నియమాలు & నిబంధనలతో సహా వివరాలు AERA యొక్క వెబ్‌సైట్: www.aera.gov.in పై అందుబాటులో ఉన్నాయి. దరఖాస్తు స్వీకరణకు చివరి తేదీ: **01.08.2024 సా.5.30 గం. వరకు.** గడువు తేదీ, సమయం తర్వాత అందిన దరఖాస్తులు పరిగణింపబడవు.

సం/- డిప్యూటీ చీఫ్
ఎయిర్‌పోర్ట్స్ ఎకానమిక్ రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా, 3వ అంతస్తు, ఉడాన్ భవన్, సఫ్దర్‌జంగ్ ఎయిర్‌పోర్ట్, న్యూఢిల్లీ-110003.
CBC 03112/12/0002/2425

వార్త

జీవితంలో విజయం సాధించాలంటే మెట్లవైపు చూస్తూ ఉండక, వాటిపైకి పయనం సాగించాలి.

-బైరన్

# ఈ 'వెట్టి'కి విముక్తి ఎప్పుడు?

వెట్టిచాకిరిని కూకటివేళ్లతో పెకిలించివేస్తామని పెద్దపెద్ద ప్రకటనలు ఇచ్చే పాలకులు ప్రభుత్వ విభాగాల్లో జరుగుతున్న వెట్టిచాకిరిని నిర్మూలించలేకపోతున్నారంటే ఎవరికి చెప్పుకోవాలి?ఏమని చెప్పుకోవాలి? స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా నేటికీ కొన్ని ప్రభుత్వవిభాగాల్లో ప్రధానంగా పోలీసు శాఖలో వెట్టిచాకిరి కొనసాగుతుందంటే ఆవేదన కలగకమానదు. అప్పుడప్పుడు ఈ వెట్టిచాకిరి గురించి భరించలేని కొందరు ఉద్యోగులు బయటకు వచ్చి నిరసనలు వ్యక్తం చేసినప్పుడు ఏదో కంటితుడుపు చర్యలు తీసుకోవడం, ఆ తర్వాత మరిచిపోవడం సాధారణమైపోయింది. వెట్టిచాకిరి అనేది పోలీసు శాఖలో ఇప్పటికిప్పుడు మొదలైంది కాదు. ఏనాటి నుంచో కొనసాగుతున్నది. అప్పుడప్పుడు ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు కమిటీలు వేయడం, విచారణలు చేయించడం, చర్యలు తీసుకుంటామని చెప్పడం వెట్టిచాకిరిని రద్దుచేస్తున్నట్లు ప్రకటించడం పరిపాటిగా మారిపోయింది. ఎన్నో నివేదికలు ఈ విషయంలో స్పష్టంగా సూచనలు చేసినా అమలుకు నోచుకోకపోవడం దురదృష్టకరం. ఆర్డర్లీ వ్యవస్థ అన్నా మరే పేరుతో పిలిచినా బ్రిటిష్‌కాలం నుండి ఒక్కపోలీసు శాఖలోనేకాదు ఖాకీ యూనిఫామ్ వేసుకున్న శాఖలతో పాటు మరికొన్ని విభాగాల్లో కూడా ఈ దుస్సంప్రదాయం నేటికీ కొనసాగుతున్నది. గతంలో ఎన్నోసార్లు పాలకుల దృష్టికి వచ్చింది. 1979లో ఆనాటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి వ్యవస్థను రద్దు చేస్తూ సెప్టెంబరు 19వ తేదీన (జీవో నెం.612) ఉత్తర్వులు జారీ చేశారు. ప్రత్యామ్నాయంగా ఈ ఆర్డర్లీ వ్యవస్థను ఉపయోగించుకుంటున్న అధికారులకు కాంపెన్సేటరీ అలవెన్సు కింద అదనంగా కొంత డబ్బు ప్రభుత్వం చెల్లించే విధంగా నిబంధనలను రూపొందించారు. ఒకటి,రెండు నెలలపాటు ఈ వ్యవస్థ ఆగిపోయిందనే చెప్పొచ్చు.ఆ తర్వాత యథావిధిగా కొనసాగింది. కొందరు అధికారులైతే అదనంగా మంజూరుచేసిన అలవెన్సు తీసుకుంటూ మరొకపక్క ఆర్డర్లీలను కూడా ఉపయోగించుకోవడం ప్రారంభించారు. దీంతో అటు డబ్బుపోతున్నది,ఇటు వ్యవస్థను నియంత్రించలేకపోతున్నాం. 1988 అక్టోబరు 31న కాంపెన్సేటరీ అలవెన్సును నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ అలవెన్సును రద్దు చేయడంతో తిరిగి ఆర్డర్లీని నియమించుకునేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లయింది. దీంతో ఈ వ్యవస్థ విచ్చలవిడిగా పెరిగిపోయింది. ఈ వ్యవస్థ వల్ల కొందరు పోలీసు కానిస్టేబుళ్లు ముఖ్యంగా హోంగార్డులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్న విషయం 2004లో ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి దృష్టికి రావడంతో ఆయన స్పందించి ఆ వ్యవస్థ రద్దుకు చర్యలు తీసుకున్నట్లు ప్రకటించినా ఫలితం లేకుండాపోయింది. ఇలా ఎన్నిసార్లు పాలకులు పదేపదే ఈ సంప్రదాయానికి స్వస్తి పలుకుతున్నట్లు చెప్తున్నా దీనిని రూపుమాపలేకపోయారు. ఆ మధ్య ఒకసారి ఒక పోలీసు అధికారి ఢిల్లీలో ఉన్న తమ బంధువుల ఇంట్లో పనిచేయడానికి ఒక కానిస్టేబుల్‌ను పంపారు. ఆ కానిస్టేబుల్ తాను అక్కడ పనిచేయలేకపోతున్నానని, వేధింపులకు గురిచేస్తున్నారని, తన కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా చెప్పి వాపోయిన కొద్దిరోజులకే అక్కడ సమీపంలో ఉన్న రైల్వేలైన్‌పక్కన మృతదేహాన్ని కనుగొన్నారు. ఈ సంఘటన పోలీసుశాఖలో కొంత కలవరాన్ని సృష్టించింది.మళ్లీ ఒకసారి మహిళా హోంగార్డులు రోడ్డెక్కడంతో ఈ వ్యవస్థ ఎంత తారాస్థాయిలో ఉన్నదో వెలుగు చూసింది. ఉన్నతాధికారులు ఒక్కవిషయం ఆలోచించాలి. గతంలో చదువుకున్నవారు ఈ కానిస్టేబుల్స్‌కు రావడానికి పెద్దగా ఇష్టపడేవారుకాదు. కానీ ప్రస్తుతం నిరుద్యోగ రక్కసి ప్రబలి మరో జీవనాధారం లేక ఇంకో దిక్కులేక ఇదేపదివేలు అనుకుంటూ హోంగార్డు ఉద్యోగాలకు డిగ్రీ చదివినవారే కాదు పోస్టుగ్రాడ్యుయేషన్ చేసిన వారు కూడా క్యూలుకడుతున్నారు. ఇలాంటి వారితోఇంటి పనులు చేయించడం ఎంతవరకు సమంజసమో ఒక్కసారి ఆలోచించాలి. కానిస్టేబుల్స్‌కు శిక్షణ ఇవ్వడానికి దాదాపు లక్షలాది రూపాయలకుపైగాప్రభుత్వం వెచ్చిస్తున్నది. తొమ్మిది మాసాలపాటు ఆయుధాల వినియోగం, శాంతి భద్రతల పరిరక్షణ, తదితర అంశాలపై పూర్తి తర్ఫీదులు ఇస్తున్నారు.లక్షలు వెచ్చించి నెలలపాటు శిక్షణ ఇచ్చి సంఘవిద్రోహశక్తులు, అరాచకశక్తులపై తుపాకులు ఎక్కుపెట్టాల్సిన చేతులతో ఇంటి పనులు చేయించడం ఎంతవరకు సమంజసమో మనసుపెట్టి ఆలోచించాలి.అంత చదువుచదివి ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నవారు ఆత్మాభిమానం చంపుకొని ఇలాంటి పనులు చేయాల్సి రావడంతో వారుపడుతున్న మనోవేదన అంతాఇంతా కాదు. పై అధికారులను చూసి కొన్నిప్రాంతాల్లో కొందరు ఎస్ఐలు, సిఐలు కూడా ఇదే ధోరణి కొనసాగిస్తున్నారు. అధికారులు అందరూ ఇలాగే చేయిస్తున్నారని చెప్పడం లేదు. కుటుంబ సభ్యుల్లాగా చూసుకుంటున్న అధికారులు కూడా లేకపోలేదు. కానీ అటువంటి అధికారుల సంఖ్య తక్కువ. ఇక అంగరక్షకుల వ్యవస్థ కూడా ఇలాగే తయారవుతున్నదేమోననిపిస్తున్నది. పోలీసు ప్రతిష్టను మరింతగా దిగజారుస్తున్నదేమోనన్న ఆవేదన కలుగుతున్నది.కొందరు అంగరక్షకులు తాము చేయాల్సిన విధులను పక్కన పెట్టి టెలిఫోన్,టీ, కాఫీ అందించే సేవకులుగా మారిపోయారు. నాయకుల వ్యక్తిగత పనులకు పరిమితమవుతున్నారు. గన్‌మ్యాన్‌ను పెట్టుకోవడం కొందరు నేతలకు ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. అటవీ,ఎక్సైజ్ లాంటి శాఖల్లో కూడా ఈ దురాచారం కొనసాగుతున్నట్లు సమాచారం. ఇది ఎక్కడ ఏ రూపంలో ఉన్నా దీనిని కూకటివేళ్లతో పెరికివేయాలి. వారు ప్రభుత్వ ఉద్యోగులు, సాటి మానవులు అన్న విషయాన్ని విస్మరించరాదు.

అవసరానికి ఆదుకొనే మిత్రులున్న వ్యక్తి అదృష్టవంతుడు. కానీ మిత్రుల సహాయాన్ని స్వీకరించాల్సిన అవసరం రాని వ్యక్తి ఇంకా అదృష్టవంతుడు.



వార్విక్

జీవితం ఒక పాఠశాల వంటిది. ఇక్కడ ప్రతి బాధ, ప్రతి హృదయం విదారకత మనకు అమూల్యమైన పాఠాన్ని నేర్పుతుంది.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు



### విశ్వవిద్యాలయాలను అభివృద్ధిపరచాలి

తెలుగురాష్ట్రాల్లో ఉన్న పలు యూనివర్సిటీలు అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నాయి. కేటాయిస్తున్న నిధులు సరిపోక, రెగ్యులర్ ఫ్యాకల్టీ లేక విశ్వవిద్యాలయాలు విలవిల్లాడుతున్నాయి. కొన్ని వర్సిటీలలో ఇంచార్జి విసిలతో, కాంట్రాక్ట్అధ్యాపకులతో నెట్టుకొచ్చేస్తున్నారు.రెండు రాష్ట్ర ప్రభుత్వాలు యూనివర్సిటీల సమస్యలు పరిష్కారం చేసి వాటిని అభివృద్ధి దిశగా నడిపించాలని అశేష విద్యార్థి లోకంకోరుతోంది.అధ్యాపకుల నియామకాలు చేపట్టకపోవడం,రీసెర్చ్ గ్రాంట్స్ విడుదల చేయకపోవడంతో పరిశోధనలుపక్కదారి పట్టాయి.అభివృద్ధి, నాణ్యత లేక ప్రమాణాలు దిగజారిపోయి ర్యాంకింగులలో పడిపోతున్నాయి. ఫలితంగాక్యాంపస్ రిక్రూట్మెంట్‌లలో కూడా మన ఉన్నత విద్యాసంస్థలు క్రమంగా వెనుకపడిపోతుండడం దురదృష్టకరం.పేదవర్గాల విద్యార్థులను పరిశోధనలు చేయడానికి ప్రోత్సహించాలి. నేషనల్ ఫెల్లోషిప్స్ రాని విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నెలకు 25వేల రూపాయలు, పిజి విద్యార్థులకు నెలకు ఐదువేలు ఫెలోషిప్ ఇవ్వాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### డిఎస్సీ వాయిదా వేయాలి

డిఎస్సీ మూడు నెలలు వాయిదా వేయాలని అభ్యర్థులు చాలా రోజులుగా నిరసన కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ మధ్యనే రాసిన హాస్టల్ వేల్ఫర్ పరీక్షకు డిఎస్సీ మధ్య పెద్దనిమిది రోజులు మాత్రమే గ్యాప్ ఉంది. టెట్ ఫలితాలు విడుదలైన నేపథ్యంలో క్వాలీఫైఅయినా డిఎస్సీ అభ్యర్థులు పరీక్షకుస్వల్పవ్యవధి ఉండటంతోసమయం తక్కువగాఉంది. పైగా సిలబస్‌పెంచారు. చదవడం పూర్తికాలేదని వాపోతున్నారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని మూడు నెలలు గడువు పొగించాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్‌జిల్లా

### ప్రమాదంలో పర్యావరణం

జీవకోటికి ప్రాణాధారమైన పర్యావరణం పెను ప్రమాదం లోపడి ఎన్నడూ లేనంతగా మానవాళికి సవాలుగా మారింది.వాతావరణ వైపరీత్యాలలోగ్లోబల్ వార్మింగ్ సమస్య ముఖ్యమైనది. వచ్చే సంవత్సరాల్లో ప్రపంచ నగరాల్లో వేడి పెరగవచ్చునన్నశాస్త్రవేత్తల హెచ్చరికలు ప్రభుత్వాలకు కనువిప్పు కావాలి. ఈ మార్పు ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తాయి.

-టి. రమణారావు, అక్కరాపల్లి

### ప్లాస్టిక్ కట్టడికి పవన్ చర్యలు

ఎపి ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షులు, పవన్ కళ్యాణ్ పలుప్రయోగాత్మక కార్యక్రమాలకుశ్రీకారం చుట్టడం హర్షదాయకం. అందుకు తన నియోజవర్గమైన పిఠాపురం నుంచి ప్రయోగాత్మకంగా అమలు చేయాలని నిర్ణయించడం మంచి ఆలోచన. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడానికి ఆయన రెండు నిర్ణయాలు తీసుకున్నారు.అందులో ఒకటి పండుగరోజున వినాయక మట్టి విగ్రహాలను పూజించడం, మరొకటి ఆలయాలలో ప్రసాదాలకు ప్లాస్టిక్ కవర్లను నిషేధించడం. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసినవినాయక విగ్రహాలు నిమజ్జనంతో జలరాశులు చనిపోతున్నాయి. ప్రసాదాల పంపిణీకి కూడా ఆకులతో తయారు చేసిన కప్పులు,బుట్టలు వినియోగం పర్యావరణానికి ఎంతో దోహదకరం.అశేష అభిమానులు కలిగిన పవన్ కళ్యాణ్ ప్లాస్టిక్ కట్టడికి చొరవ చూపడంతో పర్యావరణ ప్రేమికులు హర్షిస్తున్నారు.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### గతుకుల రోడ్లు

మన పట్టణ, గ్రామీణ ప్రాంతాల రోడ్లు గతుకులు, గుంతలమయంగా మారిపోయాయి.ఎక్కడచూసినా ఛిద్రమైన రహదారులు దర్శనమిస్తున్నాయి. దీంతో వాహనాల రాకపోకలకు వాహనదారులకు రోడ్లు నరకం చూపిస్తున్నాయి. ప్రయాణమంటేనే ప్రజలు హడలెత్తిపోతున్నారు.కొన్నేళ్లుగా మరమ్మతులకు నోచక మన రహదారులు ప్రయాణానికి సంకటంగామారాయి. ప్రమాదాలకు నిలయం అవుతున్నాయి.కనుక ప్రయాణీకుల భద్రతను దృష్టిలో ఉంచుకుంటే ప్రయాణికులు హర్షిస్తారు. సురక్షితమైన ప్రయాణానికి మార్గం సుగమం అవుతుంది.

-తాతినేని తులసీమోహన్, గుంటూరుజిల్లా

### ధరలను నియంత్రించాలి

ఇంచుమించు ఒక నెల రోజుల నుండి మార్కెట్‌లో నిత్యావసర వస్తువులు ప్రత్యేకంగా కూరగాయల ధరలు విపరీతంగా పెరిగాయి. మార్కెట్‌కి పోయిసంచిలో ఒక పావు భాగం కొనే విధంగా ఉంటున్నాయి. తక్కువధరకు లభించే కూరగాయలే లేవు. దీనితో ఉల్లి, అల్లం ధర ఇంకా తగ్గలేదు. వ్యాపారులు నాసిరకం కూరగాయలకు కూడా అదే ధర చెప్తున్నారు. ఉద్యోగులకే ఇది భారంగా ఉన్నప్పుడు స్వల్ప జీతగాళ్లు ఏవిధంగా పోషకాహారం తినగలరు. పెరిగిన ధరలతో జీవితం గడపలేక అప్పులు చేయడం తప్పడం లేదు. ధరల నియంత్రణ, కూరగాయల సాగు, రైతులకు ప్రోత్సాహం కలిగించడం అవసరం.

-బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# తెలుగువారి సత్సంబంధాల ఆశ చిగురేసింది!

**ముఖ్యమంత్రులకు వారి రాష్ట్రాలూ, వారి ప్రజలూ, వారి సమస్యలు ముఖ్యం కానీ స్వయం ప్రతిపత్తిని, రాజకీయ జీవితాలను వదులుకొని వారి రాష్ట్రాలకూ, ప్రజలకూ ఇబ్బందిని కలిగించరు. అది సహజ న్యాయసూత్రాలకు కూడా విరుద్ధం. రాష్ట్ర విభజనప్పుడు అప్పటి కేంద్రప్రభుత్వం పార్లమెంటు అనుమతితో ఈ ముఖ్య విషయాలను ఉటంకించడమే కాకుండా ఏ విధమైన మార్గాన్ని పరిష్కారం కోసం అవలంబించాలో కూడా సూచించింది. ఆ ప్రొసీజర్‌నే ఇద్దరు ముఖ్యమంత్రులు పరిష్కార దిశగా చిత్తశుద్ధితో పాటించి శాశ్వతంగా సమస్యల అంతం కోసం రాష్ట్రాల బాగుకోసం ప్రయత్నిస్తున్నారు. నిజాయితీగా వారు తలపెట్టిన ఈ కార్యక్రమానికి సత్వరం విజయం లభించాలని, అడ్డుపడదల్చుకున్న కొందరితోసహా మనసారా కోరుకున్నప్పుడే తెలుగువారికి ఊరట లభిస్తుంది.**



రావులపాటి సీతారాంరావు

ఈ రోజుల్లో ప్రజావసరాలు, శ్రేయస్సుతో నిమిత్తం లేకుండా అధికార దాహం, కక్షలూ, కార్పణ్యాలకే ప్రజాస్వామ్య పాలనను పాలకులు, రాజకీయ పార్టీలు వాడుకుంటున్నారు. ఎవరైనా ఏదైనా మంచిపని చేయతలపెట్తే, ఏ విధంగా దాన్ని పూర్వం రాక్షస సమూహం యజ్ఞంలో పనికిమాలిన చెత్త అంతా గుమ్మరించి విధ్వంసం చేసేవారని ఇతిహాసాలు చెప్తున్నాయో, అదేవిధంగా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సమస్యలను తొలిగించుకోటానికి ముఖ్యమంత్రులు చేసే ప్రయత్నాలను కొందరు రాజకీయులు ఆదిలోనే భగ్నం చేయతలపెట్టడడానికి పూనుకోవటం అత్యంత శోచనీయం. దురదృష్టకరం. చాలా సంవత్సరాల తర్వాత సత్సంబంధాలు నెలకొల్పుకోవాలని ప్రభుత్వాలూ,ప్రజలూ సౌహార్ద్రతతో ఇచ్చి పుచ్చుకొనే ధోరణిలో ఉండాలని ఒకప్పుడు ఒకటిగా ఉన్న ఇరురాష్ట్రాల తెలుగు వారిని కలపాలనే మంచి ఆలోచనలతో ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదట్లోనే ఉత్తరప్రత్యుత్తరాల ద్వారా సుముఖతను వ్యక్తపరుచుకొని హైదరాబాద్‌లో విభజన నాటి అపరిష్కృత సమస్యలను ఒక కొలిక్కితెచ్చి ప్రజలకు లాభం చేకూర్చాలని, సమావేశాన్ని ఈ మధ్య శనివారం నాడు ఏర్పాటు చేసుకున్నారు. రెండు గంటల సమావేశంలో ఒకరినొకరు గౌరవించుకొని సుహృద్భావ వాతావరణంలో, ఇరుపక్షాల మంత్రులూ, అధికారులతో చర్చలు జరిపి మూడంచెల వ్యవస్థ ద్వారా తెలంగాణ విడిపోయిన 2014 నాటి నుంచి ఉన్న విభజన వల్ల ఉత్పన్నమయిన దశాబ్ది సమస్యలను పరిష్కరించుకోవాలనుకున్నారు. సమావేశానికి తగ్గ ఏజెండాను కూడా రూపొందించుకున్నారు. మొదటి దశలో ఇరు పక్షాల అధికారులు (ముగ్గురు చొప్పున) తరచూ కలుసుకొని పరిష్కార మార్గాలను కనుక్కోవాలని,వారు ఆవిధంగా చేయలేకపోతే రెండు రాష్ట్రాల మంత్రులు (ముగ్గురేసి చొప్పున) సమావేశాల ద్వారా సమస్యలను తేల్చాలని, కాని పక్షంలో ముఖ్యమంత్రులు ఉన్నతస్థాయిలో నిర్ణయాలు తీసుకుంటారని స్పష్టమైన అవగాహనను ఏర్పరుచుకోవడటం శుభసూచకమనే భావించాలి. అంతకుముసుపు కూడా పరిష్కారం దొరకని ఈ సమస్యలను స్నేహపూర్వక వాతావరణంలో చర్చల ద్వారా నిర్ణయాలు తీసుకొనేందుకు అప్పటి గవర్నర్ ఇ.యస్.యల్. నర్సింహన్ 2015లో కెసిఆర్- చంద్రబాబులను సమన్వయపరిచి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసారు కూడా! 2019లో కెసిఆర్- జగన్మోహన్‌రెడ్డిల మధ్య జరిగిన సమావేశంలో సెక్రటేరియట్ నిర్మాణం కోసం ఎపిరాష్ట్ర ఆధీనంలో ఉన్న కొన్ని బిల్డింగ్స్‌ను ఎపి ముఖ్యమంత్రి వెనక్కి ఇవ్వడం జరిగింది. 2020లో కూడా ఇద్దరు ముఖ్యమంత్రుల సమావేశం మళ్లీ హైదరాబాద్‌లో జరిగింది. కానీ ఫలితాలు లభించలేదు. వారిద్దరి మధ్య ఉన్న స్నేహ సంబంధాలు కూడా సమస్యల పరిష్కారాన్ని రాబట్టలేకపోయాయి.తెలంగాణా వాటాకు సంబంధించిన జలాలను ఎపి వాడుకోవడాన్ని అప్పటి ప్రతిపక్షం తప్పుపట్టింది. ఈ నేపథ్యంలో శనివారం జరిగిన సమావేశం ఇరువైపులా కొన్ని ఆశలను రేపిన మాటవాస్తవం. రెండు ప్రాంతాలలోనూ ఈ సమస్యలు అనవసరంగా ప్రజలకు బాధను కలిగించడాన్ని పాలకులు ఆపలేకపోయారని అనుకున్నారు. అందువల్ల సుహృద్భావ వాతావరణంలో జరిగిన ఈ సమావేశం తప్పకుండా పరిష్కారమార్గాలను కనుగొంటుందన్న ఆశతో ఇరు



వైపులా ఉండటం గమనించదగ్గ విషయం. సత్సంబంధాలను మళ్లీ నెలకొల్పుతామన్న ఇద్దరి ముఖ్యమంత్రుల ఆశాభావాన్ని ప్రజలు, నాయకులూ కాదనలేకపోతున్నారు. చంద్రబాబు రాక సందర్భంగా జరిగిన టిడిపి సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి టిడిపి అధినేత 'ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిపుచ్చుకొనే మార్గాన్ని అనుసరిస్తుందన్న' సంకేతాన్ని ఇవ్వటం అక్కడి వారందరికీ సంతోషాన్ని కలిగించింది. ఈ సమస్యలు ఈ విధంగానే కొనసాగితే రెండు రాష్ట్రాల మధ్య వైషమ్యాలు పెరుగుతాయి. అందుకోసమైనా సాధ్యమైనంత సానుకూల దృక్పథంతో సమస్యల పరిష్కారం అవసరం అని అర్థంవచ్చే రీతిలో ఆయన మాట్లాడారు. అయితే వారిద్దరూ రాజకీయాలను పక్కన పెట్టి ఇదేరకమైన స్నేహభావాన్ని కొనసాగించడం ప్రతిపక్షాలు సహిస్తాయా? ఏ విధంగానైనా చర్చలు ఫలవంతం కాకుండా అడ్డుపుల్లలు వేసే ప్రయత్నాలు మానుతారా? ఎజెండా ఇదమిద్ధంగా సమావేశం సందర్భంగా బయటకు రాకపోయినా ఏవేవో ఊహించుకొని సామరస్య వాతావరణాన్ని కలుషితం చేయడానికి ఎన్నో రకాల అనుమానాలు సృష్టించడానికి కొందరు అదేపనిమీద ఉన్నారు అన్నది వాస్తవం. ఈ ఇబ్బందులు దాటుకొని స్నేహపూర్వక వాతావరణాన్ని కొనసాగిస్తూ కనీసం కొన్ని సమస్యలైనా పరిష్కరించకపోతే ఆశలు ఆవిర్లు కాక మానవు. ఇలాంటి పరిస్థితుల్లో రాజకీయంగా పైచేయి సాధించడానికే ప్రతిపార్టీ ముఖ్యంగా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రయత్నాలు ముమ్మరం చేయడం తెలుగు రాష్ట్రాలలో అలవాటుగా మారింది. కొన్ని సమస్యలు ఈ సందర్భంగా జటిలమైనవని చెప్పక తప్పదు. సంస్థల విషయంలో కొన్ని పరిష్కరించబడ్డా మరికొన్ని ముఖ్యమైనవి షీలాబేడీ కమిటీకి పరిష్కరించడానికి సాధ్యం కాలేదు. అవి ఈ చర్చల్లో ప్రతిష్టంభన ఏర్పరచవచ్చు. జలాల పంపిణీ మరో క్లిష్టమైన సమస్య. ఆస్తులతోపాటు అప్పులను ఏ విధంగా పంచుకోవాలన్నది ఇప్పటికీ తెగని సమస్యే! ఇలాంటి విషయాల్లో చర్చలకు కూర్చున్నప్పుడల్లా ప్రతిష్టంభన ఏర్పడుతూనే ఉన్నది. అయితే ఎంత జటిల సమస్య అయినా పరిష్కారం లభ్యపడకుండా ఎల్లకాలం ఉండదు. నిన్నటి వేడి ఇవ్వాలా కొంత తగ్గింది. రేపు మరింత తగ్గవచ్చు. ఎల్లుండికల్లా పూర్తిగా వేడి మటుమాయం కావచ్చు. చరిత్ర చెబుతున్న సత్యం అందరికీ తెలిసినదే.ఇవ్వాల్టి ప్రత్యర్థులు రేపు మిత్రులుగా మారుతారని చరిత్రలోని అనుభవాలు చెబుతున్నాయి.సహనంతోబాటు ఇరుపక్షాల మధ్య ఏర్పడుతున్న 'గుడ్ విల్' భంగపర్చకూడదు. పదేళ్ల సమయం విభజన తర్వాత ఇట్టే గడిచిపోయింది. అభివృద్ధిని కుంటుపడే రీతిలో రాజకీయాల కోసం వ్యవహరిస్తే ప్రజలు అవసరమొచ్చినప్పుడు తిరగబడుతారు. ప్రతిబంధకాల మార్గాలు సిద్ధంగా ఉంచుకున్న రాజకీయ నాయకులు ఏపార్టీకి చెందినవారైనా సరే వారికి రావల్సినలాభాలకు ముఖ్యంగా ఉపాధి,విద్య,వైద్యం, స్నేహ సంబంధాలు లాంటి వాటికి దుష్ట రాజకీయ నాయకులు అడ్డుపడితే తెగించి పోరాడే మనస్తత్వం ఏర్పరుచుకన్న మరుక్షణమే యువత తిరగబడటం ఖాయం! బహుశా ఈ సమస్యల పరిష్కారం అంతవరకు పోకపోవచ్చు. ఇద్దరు నాయకులు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి గురుశిష్యులని పార్టీలు వేరైనా రాజకీయాల కోసం దగ్గరవుతున్నారని అనవసరపు అపోహలు సృష్టిస్తున్నారు. రాజకీయాల్లో ఈనాటి సమాజంలో ఎప్పుడో ఒకప్పుడు ఎవరో ఒకరితో కలిసి రాజకీయాల్లో దగ్గరగా ఉండటం కొత్తేమీకాదు. ఒకే పార్టీకి చెందనప్పుడు, రాజకీయ మార్గాలు వేరయినప్పుడు ఎవరి అస్తిత్వాన్నివారు కాపాడుకోవడానికే ప్రయత్నిస్తారు కానీ పాత సంబంధాలు వారి రాజకీయ జీవితంలో జొరబడే వీలు వారంతట వారే కల్పించుకోరు.ఇప్పుడు ఇద్దరూ ముఖ్యమంత్రులే అన్న నగ్న సత్యాన్ని కప్పిపుచ్చి వారి ప్రభుత్వ హోదాను తీసేసినట్లుగా అపోహలు కల్పించడం ఎవరికైనా తగదు. ముఖ్యమంత్రులకు వారి రాష్ట్రాలూ,వారి ప్రజలూ,వారి సమస్యలు ముఖ్యం కానీ స్వయం ప్రతిపత్తిని, రాజకీయ జీవితాలను వదులుకొని వారి రాష్ట్రాలకూ, ప్రజలకూ ఇబ్బందిని కలిగించరు. అది సహజ న్యాయసూత్రాలకు కూడా విరుద్ధం. రాష్ట్ర విభజనప్పుడు అప్పటి కేంద్రప్రభుత్వం పార్లమెంటు అనుమతితో ఈ ముఖ్య విషయాలను ఉటంకించడమే కాకుండా ఏ విధమైన మార్గాన్ని పరిష్కారం కోసం అవలంబించాలో కూడా సూచించింది. ఆ ప్రొసీజర్‌నే ఇద్దరుముఖ్యమంత్రులు పరిష్కార దిశగా చిత్తశుద్ధితో పాటించి శాశ్వతంగా సమస్యల అంతం కోసం రాష్ట్రాలబాగుకోసం ప్రయత్నిస్తున్నారు. నిజాయితీగా వారు తలపెట్టిన ఈ కార్యక్రమానికి సత్వరం విజయం లభించాలని,అడ్డుపడదల్చుకున్న కొందరితోసహా మనసారా కోరుకున్నప్పుడే తెలుగువారికి ఊరట లభిస్తుంది. ●

# పేదలను సమాధి చేస్తున్న అవయవ వ్యాపారం

ఖిజర్ పాషా

ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న అక్రమ అవయవ వ్యాపారం ధనవంతుల జీవన ప్రమాణాలను పెంచుతుండగా, మధ్యవర్తులకు లాభాలపంటను పండిస్తున్నది. అదే సమయంలో పేదలను మాత్రం 'సమాధి' చేస్తున్నది. ఇటీవల ఢిల్లీ, విజయవాడలో వెలుగుచూసిన ఘటనలు ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. సోషల్ మీడియా ద్వారానూ ఈ ఆర్గాన్ రాకెట్ యథేచ్ఛగా కొనసాగుతుండటం ఆందోళనకు గురిచేస్తున్నది. హ్యూమన్ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ రాకెట్‌ను ఇటీవల ఢిల్లీ పోలీసులు ఛేధించారు. ఒక మహిళా డాక్టర్‌సహా ఏడుగురిని అరెస్టు చేశారు. ఇందులో దాతలు, గ్రహీతలతోపాటు కీలక సూత్రధారి బంగ్లాదేశ్‌కు చెందిన వారిగా గుర్తించారు. 2019 నుంచి ఈ ఆర్గాన్ రాకెట్ కొనసాగుతున్నదని నిర్ధారించారు. ఒక్కొక్కరి నుంచి రూ.25 నుంచి రూ.30లక్షలు వసూలు చేస్తున్నారని భావిస్తున్నారు. బంగ్లాదేశ్‌కు చెందిన ఈ ర్యాకెట్ ఢిల్లీలోని ఒక మహిళా డాక్టర్ సహాయంతో నోయిడాలోని ఆస్పత్రిలో 15 నుండి 16 కిడ్నీలు మార్పిడి చేసినట్లు గుర్తించారు. ఉద్యోగాల పేరుతో ఇక్కడికితీసుకొచ్చి,నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి, బంధువులపేరుతో ప్రవేశపెట్టి కిడ్నీమార్పిళ్లు చేస్తున్నట్లు నిర్ధారించారు. ఇండియాలో వెలుగు చూసిన పలు ఆర్గాన్స్ రాకెట్స్‌లో అంతర్జాతీయంగా వ్యాపారం కొనసాగుతున్నట్లు తేలింది. 2024 మేలో వెలుగు చూసిన హైదరాబాద్ వయా కొచ్చి టూ ఇరాన్ కేంద్రంగా నడిచిన ఒక కిడ్నీ రాకెట్ గతంలో భారతదేశంలో సంచలనం సృష్టించింది. ఒ యువకుడు అనారోగ్యంతో మృతి చెందగా, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి కిడ్నీ రాకెట్ ముఠా గుట్టురట్టు చేశారు. ఈ ముఠా పేద యువకులను లక్ష్యంగా చేసుకొని ఒక్కో కిడ్నీకి రూ.20 లక్షలు ఇస్తామని ఆశజూపి, ఇరాన్‌కు తీసుకెళ్తున్నట్లు గుర్తించారు. అక్కడ కిడ్నీలు తీసుకుని తిరిగిఇండియాకు తీసుకొస్తున్నట్లు నిర్ధారించారు. హైదరాబాద్, కేరళకు చెందిన 40 మంది యువకులను ఇలా ఇరాన్‌కు తీసుకువెళ్లి కిడ్నీమార్పిడి చేయించినట్లు పోలీసులు గుర్తించారు. శ్రీలంక, ఈజిప్ట్, టర్కీలకు సైతం తీసుకెళ్లి కడ్నీ మార్పిడి ఆపరేషన్లు చేయిస్తున్నట్లు కొన్నికేసుల్లో నిర్ధారించారు. పేదల ఆర్థిక అవసరాలే అవయవాల అక్రమ వ్యాపారానికి పెట్టుబడిగా మారుతున్నాయి. గుంటూరుకు చెందిన ఆటోడ్రైవర్ ఆర్థిక పరిస్థితి, అతడి అప్పులను ఆసరాగా చేసుకొని కిడ్నీ తీసుకున్న ఘటన ఇటీవల విజయవాడలో కలకలం రేపింది.అయితే రూ.30లక్షలకు ఒప్పందం కుదుర్చుకొని రూ.1.10లక్షలు మాత్రమే చెల్లించడంతో బాధితుడి ఫిర్యాదు మేరకు ఈ విషయంలో వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై ఎపి ప్రభుత్వం సీరియస్ అయి విచారణకు ఆదేశించింది. గతంలో విశాఖపట్నంలో కూడా ఇలాంటి ఘటనలు వెలుగుచూశాయి. విశాఖపట్నంలో చట్టవిరుద్ధంగా 10 శాతంమేర కిడ్నీమార్పిడి ఆపరేషన్లు జరుగుతున్నాయనిగతంలో నగరపోలీసు కమిషనర్ కూడా చెప్పడం గమనార్హం. అవయవదానంపేరుతో ఫేస్‌బుక్ అడ్డాగా దందా సాగిస్తున్న గ్యాంగ్‌ను గతంలో రాచకొండ పోలీసులు అరెస్టుచేశారు. అవయవదానం కోసం ఎదురుచూస్తున్నవారిలో కిడ్నీలకోసం ఎదురుచూస్తున్నవారే 70మందివరకు ఉంటారు.కిడ్నీ మార్పిడి అవసరమైనవాళ్లు దేశంలో యేటాసుమారు 1.5లక్షల నుంచి రెండులక్షల మందివరకు పెరుగుతున్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా సుమారు 8లక్షల నుంచి 9లక్షల మందివరకు కిడ్నీమార్పిడి కోసం ఎదురుచూస్తున్నారు. ఎవరికైనా బ్రెయిన్‌డెడ్ అయితే వారిబంధువుల అనుమతితో అవయవదానం చేయవచ్చు.రెండు కిడ్నీలు,రెండుకళ్లు, రెండుఊపిరితిత్తులు, కాలేయం,గుండెఇలా ఒక మనిషి అవయవదానం చేస్తే ఎనిమిది మందికి ప్రాణంపోయవచ్చు. అయితే అవయవదానం చేయాలంటే ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. అలాచేయకుండా ఎవరైనా అవయవదానం చేస్తే అది నేరం. వారికి ఐదునుంచి పది సం॥వరకు కఠిన కారాగారశిక్ష పడుతుంది. అవయవ మార్పిడిచట్టం 1994 ప్రకారం నిబంధనలు ఉల్లంఘించి ఆపరేషన్‌చేసిన డాక్టర్ల రిజిస్ట్రేషన్, ఆపరేషన్ జరిగిన ఆస్పత్రి రిజిస్ట్రేషన్ రద్దుచేస్తారు. అవయవదాన చట్టంలో 2023లో కేంద్రం కొన్నిమార్పులుచేసింది.నేషనల్ ఆర్గాన్ అండ్ టిష్యూట్రాన్స్‌ప్లాంట్ ఆర్గనైజేషన్‌లో ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను అందుబాటులోఉంచింది. ●

# నరనరాల్లోకి విషం..నకిలీ ఔషధం

సింగిడి అమృత్

తెలంగాణ రాష్ట్రంలో నకిలీ ఔషధాలు తరచూ పట్టుబడుతున్నాయి. కొన్ని స్థానికంగా చేస్తుండగా, మరి కొన్ని ఉత్తరప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ లాంటి రాష్ట్రాల నుంచి దిగుమతి అవుతున్నాయి. ప్రముఖ కంపెనీల పేరుతో ఎవరికీ అనుమానం రాకుండా వీటిని మెడికల్ షాపులకు చేరవేస్తున్నారు. ఎక్కువ లాభాలు వస్తుండటంతో కొంత మంది వీటిని విక్రయిస్తూ రోగుల ప్రాణాల మీదకు తెస్తున్నారు. చాక్‌పీస్ పౌడర్, మొక్కజొన్న పిండితో కూడా నకిలీ మందులు తయారు చేస్తున్నట్లు ఔషధ నియంత్రణ అధికారులు గతంలో గుర్తించారు. నకిలీ ఔషధాలు అమ్మేవారు పేరుమోసిన మందుల కంపెనీల బ్రాండ్లను అతికించి నకిలీ మందులను విక్రయిస్తున్నట్లు నిర్ధారించారు. అంతే కాకుండా మోతాదు కంటే అతి తక్కువ రసాయనాలతో మందులు తయారు చేస్తున్నట్లు, ఒక ఫార్ములాకు బదులు మరో ఫార్ములా వాడుతున్నట్లు అధికారుల దర్యాప్తులో తేలింది. మరోవైపు ప్రభుత్వ డిస్పెన్సరీలకు సైతం నకిలీ మందులు సరఫరా చేసిన ఘటనలు గతంలో వెలుగుచూశాయి. అయితే ఒకటికి రెండుసార్లు క్రాస్ చెక్ చేసుకొని మందులను కొనకపోతే ఉన్న రోగం పోవడమేమోకానీ కొత్త రోగాలు వచ్చే ప్రమాదమున్నది. ఔషధాల్లో ఉండే 'యాక్టివ్ ఇంగ్రేడియెంట్' మన శరీరంలోకి చేరిన తర్వాత వ్యాధిని నియంత్రిస్తుంది. అయితే నకిలీ మందుల్లో యాక్టివ్ ఇంగ్రేడియంట్ ఉండదు. పిండి, మొక్కజొన్నపొడి, ఆలుగడ్డ పొడి వంటివి ఉంటాయి. కొన్ని సందర్భాల్లో తప్పుడు యాక్టివ్ ఇంగ్రేడియంట్ వాడుతున్నారు. ఉదాహరణకు 'అమాక్సిసిల్లిన్' ట్యాబ్లెట్లలో పారాసిటమాల్ నింపుతున్నారు. లేదా తగినంత పరిమాణంలో యాక్టివ్ ఇంగ్రేడియంట్ వేయడం లేదు. అంతేకాకుండా కేన్సర్, గుండె జబ్బు ట్రీట్‌మెంట్‌లో ఉపయోగించే మందులకు కూడా నకిలీవి తయారుచేసి అమ్ముతున్నట్టు గుర్తించారు. కేన్సర్, గుండెజబ్బుల్లో ఉపయోగించే మందుల ధరలు ఎక్కువగా ఉంటాయి. పేషెంట్లు ఏళ్ల తరబడి వీటిని వాడాల్సి ఉంటుంది. దీంతో కేటుగాళ్లు వీటికి నకిలీలను తయారు చేసి తక్కువ ధర ఆశ చూపి పేషెంట్లకు అంటగడుతున్నారు. నకిలీ మందులురోగి ఆరోగ్యాన్ని తీవ్రప్రమాదంలో పడేస్తాయి.ఇవి వ్యాధినియంత్రణ చేయడంలో విఫలం కావడమేకాకుండా కాలక్రమేణా రోగికి వినాశకరమైన పరిణామాలు సృష్టిస్తాయి.ఆర్థికంగానూ నష్టాన్ని చేకూరుస్తాయి. కొత్త అనారోగ్య సమస్యలు కూడా వచ్చే



ప్రమాదం ఉంటుంది. నకిలీ ఔషధాలు అసలు మందులను పోలిఉంటాయి. దాదాపు ఒరిజనల్ ప్రొడక్ట్ తీరుగానే ప్యాకేజ్ చేస్తున్నారని, మెడిసిన్‌కు ల్యాబ్‌కు పంపించి టెస్ట్ చేస్తే తప్ప కొనిసార్లు నకిలీదని గుర్తించలేమని డిసిఎ అధికారులు చెబుతున్నారు.అయితే మందులు కొనేముందు ప్రతి ఒక్కరు ఒకటికి రెండుసార్లు పరిశీలించాలి. దీర్ఘకాలిక రోగాలతో తరచూ మందులు వినియోగిస్తున్నట్లయితే గతంలో కొనుగోలు చేసిన మందులతో ప్యాకేజింగ్‌ను పోల్చుకోవాలి. పేర్లలో స్పెల్లింగ్స్‌ను కూడా జాగ్రత్తగా పరిశీలించాలి. తయారీ తేదీ, గడువు తేదీని తనిఖీ చేయాలి. పేరున్న కంపెనీల ఉత్పత్తులను మరీ చౌకగా అమ్ముతుంటే అది నకిలీ ఉత్పత్తి కావొచ్చని అనుమానించాలి. అంతేకాకుండా మెడికల్ షాపులో కొనుగోలు చేసిన మందుల బిల్లులను తప్పనిసరిగా తీసుకోవాలి. కేంద్రం ఔషధాలకు సంబంధించి 300బ్రాండ్ మెడిసిన్‌ను నోటిఫై చేసి, వాటికి బార్, క్యూఆర్ కోడ్‌ను ఇచ్చింది. ఆ బ్రాండ్స్ జాబితాను రాష్ట్ర ఔషధ నియంత్రణ మండలి వెబ్‌సైట్‌లో ఉంచింది. అంతేకాకుండా మందులతో అనారోగ్య సమస్యలు, అలర్జీ, ఇతర దుష్ప్రభావాలు కనిపిస్తే వాటిని అనుమానించాలి. కాగా భారతదేశంలో 25 శాతం మందులు నకిలీ లేదా తక్కువ నాణ్యత ఉన్నవేనని 2022లో అసోచామ్ అధ్యయనం తేల్చింది. ప్రపంచంలో అమ్ముడవుతున్న కల్తీ మందుల్లో 35 శాతం ఇండియా నుంచి ఎగుమతి అయినవేనని భారత వాణిజ్య పరిశ్రమల సమాఖ్య 2007లోనే కేంద్ర ప్రభుత్వానికి నివేదించింది. వెబ్‌సైట్‌లు లేదా ఇతర ఇంటర్నెట్ ఆన్‌లైన్ ఫ్లాట్‌ఫారమ్‌ల నుంచి మందులు కొనుగోలు చేయకపోవడమే శ్రేయస్కరమని నిపుణులు సూచిస్తున్నారు. కొన్నివెబ్‌సైట్లు భారీ డిస్కౌంట్లతో ఫార్మా ప్రొడక్టులను అమ్ముతుండగా ఇటువంటి వాటి విషయంలో జాగ్రత్తగా ఉండాలని పేర్కొంటున్నారు. తగిన టెంపరేచర్లో నిల్వచేయకపోవడం, రవాణా చేసేటప్పుడు తగినజాగ్రత్తలు తీసుకోకపోవడంతో మందుల సామర్థ్యం తగ్గవచ్చని చెబుతున్నారు. ఆర్ఎంపిలు, డ్రగ్ కంట్రోల్ అనుమతి లేని ఆన్‌లైన్ ఫ్లాట్‌ఫామ్స్ ద్వారా పేషెంట్లకు నకిలీ మందులను చేరవేస్తున్నట్లు గుర్తించారు. ఇందుకోసం వాట్సాప్ గ్రూపులను సైతం వినియోగించుకుంటున్నట్లు తెలుస్తున్నది. అయితే నకిలీ ఔషధాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్‌కు సమాచారం అందించాలి. గడువు తీరిన ఔషధాలు అమ్మినా దగ్గరలో ఉన్న డ్రగ్ ఇన్‌స్పెక్టర్లకు కానీ లేదా టోల్‌ఫ్రీ నెంబర్‌కైనా ఫోన్ చేసి విషయాన్ని చెప్పాలి. ●



## యాసిన్ మాలిక్‌కు ఉరిశిక్ష వేయాలి : ఎన్ఐఎ

### కేసు విచారణ నుంచి తప్పుకున్న న్యాయమూర్తి

**న్యూఢిల్లీ, జులై 11:** ఉగ్రవాదానికి నిధులు సమకూర్చిన కేసులో కాశ్మీరి ఉగ్రవాది యాసిన్ మాలిక్‌కు మరణశిక్ష విధించాలని జాతీయ దర్యాప్తు సంస్థ డిమాండ్ చేసింది. జీవిత ఖైదు విధిస్తూ గత యేడాది మే నెలలో ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును ఢిల్లీ హైకోర్టులో అప్పీల్ చేసింది. గురువారం జస్టిస్ ప్రతిభా ఎం సింగ్, జస్టిస్ అమిత్ శర్మలతో కూడిన డివిజన్ బెంచ్ ముందుకు ఇది విచారణకు వచ్చింది. అయితే జస్టిస్ అమిత్ శర్మ విచారణ నుంచి తప్పుకున్నారు. దీంతో ఢిల్లీ హైకోర్టులోని మరో బెంచ్‌లో విచారణ కోసం ఆగస్టు 9న లిస్టింగ్ చేశారు. కాగా, గతంలో జస్టిస్ సిద్ధార్థ్ మృదుల్, జస్టిస్ తల్వంత్‌సింగ్‌లతో కూడిన బెంచ్ ముందుకు ఈ కేసు విచారణకు వచ్చింది. కేసును స్వయంగా వాదించుకున్న యాసిన్ మాలిక్ తీహార్ జైలులో ఉండటంతో జైలు సూపరింటెండెట్ ద్వారా ఆయనకు కోర్టు నోటీస్ జారి చేసింది. ఈ కేసులో ట్రయల్ కోర్టు రికార్డుకోసం కూడా కోర్టు సమన్లు జారీ చేసింది. మరోవైపు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఎన్ఐఎ తరఫున ఢిల్లీ హైకోర్టులో వాదించారు. నలుగురు ఐఎఫ్ సిబ్బందిహత్య, రుబయ్యా సయిద్‌ని కిడ్నాప్‌కు యాసిన్ మాలిక్ కారణమని ఆరోపించారు. ఆయుధాల్లో శిక్షణ పొందేందుకు యాసిన్ మాలిక్ 1980లో పాకిస్తాన్‌కు వెళ్లాడని కోర్టుకు తెలిపారు. జెకెఎల్ఎఫ్ చీఫ్ అయ్యేందుకు ఐఎస్ఐ అతడికి సహాయం చేసిందని ఆరోపించారు. ఇలాంటి భయంకరమైన టెర్రరిస్ట్ తన నేరాన్ని అంగీకరించిన కారణంగా ఉరిశిక్ష విధించకపోతే ఉగ్రవాదులు మరణశిక్షనుంచి తప్పించుకునే అవకాశం కలుగుతుందని వాదించారు.



## యుకె పార్లమెంట్‌లో భగవద్గీతపై ప్రమాణం చేసిన భారత్ సంతతి ఎంపి

**లండన్, జులై 11:** ఇటీవల ముగిసిన బ్రిటన్ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా అక్కడి పార్లమెంట్ దిగువ సభ అయిన హౌస్ ఆఫ్ కామన్స్‌లో భారత సంగతి హవా కొనసాగింది. మొత్తం 27 మంది చట్టసభకు ఎన్నికయ్యారు. వారిలో ఒకరైన శివాని రాజా ఎంపిగా ప్రమాణ స్వీకారం చేసిన విడియో నెట్టింట్లో షేర్ చేశారు. తాను భగవద్గీతపై ప్రమాణం చేసినట్లు వెల్లడించారు. లైసెస్టర్ ఈస్ట్ నియోజకవర్గం నుంచి శివాని విజయం సాధించారు. ఆమె గెలుపుతో లేబర్ పార్టీకి గట్టి దెబ్బ తగిలింది. 37 సంవత్సరాలుగా ఆ స్థానం లేబర్ పార్టీకి కంచుకోట. ప్రస్తుత ఎన్నికల్లో భారత సంతతి నేత రాజేశ్ అగర్వాల్‌ను ఓడించి, ఆ కోటను ఈ కన్జర్వేటివ్ నేత బద్దలు కొట్టారు. ఈ క్రమంలో ఎంపిగా ప్రమాణస్వీకారం చేసిన విడియోను ఆమె ఎక్స్ (ట్విటర్)లో షేర్ చేశారు. 'లైసెస్టర్ ఈస్ట్‌కు ప్రాతినిధ్యం వహిస్తూ..పార్లమెంట్‌లో ప్రమాణం చేయడం గౌరవంగా భావిస్తున్నాను. రాజుకు విధేయతగా ఉంటానని గీతపై ప్రమాణం చేయడం గర్వంగా ఉంది' అని వ్యాఖ్యానించారు. గుజరాత్ మూలాలున్న ఈ 29 యేళ్ల శివాని వ్యాపారవేత్తగా రాణిస్తున్నారు.



## ముగ్గురు కీలక నేతలతో బెంగాల్ సిఎం మమత భేటీ

**కోల్‌కతా, జులై 11:** దేశ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ.. నేడు (శుక్రవారం) ఉద్ధవ్ ఠాక్రే, శరద్ పవార్‌ను ముంబైలో కలవనున్నట్లు ఆమె చెప్పారు. వీలైతే అఖిలేష్‌యాదవ్‌నుకూడా కలిసే ఛాన్స్ ఉందన్నారు. కాగా, సిఎం మమతాబెనర్జీ గురువారం మాట్లాడుతూ.. 'వ్యాపారవేత్త ముఖేష్‌అంబానీ కుమారుడు వివాహం కోసం నేను ముంబై వెళ్తున్నాను ఇదే సమయంలో శుక్రవారం శివసే నేత ఉద్ధవ్ ఠాక్రే, ఎన్సీపి చీఫ్ శరద్‌పవార్‌తో సమావేశం కాబోతున్నాను.

ఈ సందర్భంగా దేశ రాజకీయాలపై చర్చించబోతున్నాము. లోక్‌సభ ఎన్నికల తర్వాత మొదటిసారిగా మేం భేటీ అవుతున్నాము. రేపటి భేటీకి అఖిలేష్‌యాదవ్ కూడి వచ్చే ఛాన్స్ ఉండి అని చెప్పుకొచ్చారు.

## నీట్‌పై సుప్రీం కోర్టు విచారణ

# 18కి వాయిదా!



**న్యూఢిల్లీ, జులై11:** నీట్-యూజీ (2024) పరీక్షల్లో జరిగిన అక్రమాలపై విచారణ చేపట్టిన భారత సర్వోన్నత న్యాయస్థానం తదుపరి విచారణను జులై 18కి వాయిదా వేసింది. దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన నీట్ -యూజీ (2024) పరీక్షల అక్రమ వ్యవహారంపై మరోసారి విచారణ చేపట్టిన భారత సర్వోన్న న్యాయస్థానం తదుపరి విచారణను జులై 18కి వాయిదా వేసింది. తొలుత దీనిపై శుక్రవారమే విచారణ చేపడతామని చెప్పినప్పటికీ సొలిసిటర్ జనరల్ అభ్యర్థన మేరకు వాయిదాను పొడిగించింది. 'జులై8న ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఈ వ్యవహారంపై నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ, కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే తమ స్పందనలు తెలియజేశాయి. ఆ అఫిడవిట్లు అందరూ పిటిషన్ దారులకు ఇంకా చేరలేదు. వాటిని పరిశీలించేందుకు వీలుగా సమయమిస్తూ తదుపరి విచారణ జులై 18కి వాయిదా వేస్తున్నాం' అని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్ర చూడ్ పేర్కొన్నారు.లీకైన ఆ నీట్ ప్రశ్నపత్రం బీహార్ లోని ఒక్క పరీక్ష కేంద్రానికే పరిమితమైందని, విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.

అంతేకా కుండా సామాజిక మాధ్యమాల్లోనూ ఇది వ్యాప్తి చెందలేదని పేర్కొన్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన నివేదికను న్యాయస్థానానికి సీల్డ్ కవర్‌లో గురువారం అందజేసింది. నీట్ ప్రశ్నపత్రం లీకైన మాట వాస్తవమని తేలడంతో ఇందులో అవకతవకలు జరిగాయనడంలో ఎటువంటి సందేహం లేదని సుప్రీం కోర్టు ఇటీవల పేర్కొన్న విషయం తెలుసుకోవాలని అభిప్రాయపడింది. ఈ క్రమంలోనే ఎన్‌టీఏ, కేంద్రంతోపాటు సీబీఐ నుంచి నివేదికలు కోరింది.

## డేట్ మార్చి.. పేపర్ స్క్రీన్ షాట్ వైరల్ చేసి ..

### యుజిసి నెట్ పేపర్ లీక్ ఆరోపణలపై సిబిఐ!




**న్యూఢిల్లీ, జులై 11 :** యుజిసి నెట్ పేపర్ లీక్ వెనక విస్తృత స్థాయి కుట్రకోణం లేదని సిబిఐ విచారణలో వెల్లడైంది.యుజిసి నెట్ పరీక్షలో అవకతవలకు జరిగాయన్న ఆరోపణలపై సిబిఐ దర్యాప్తు ముమ్మరం చేసింది. ఆ ప్రశ్నపత్రం వక్రీకరించిన స్క్రీన్ షాట్‌ను షేర్ చేసిన ఓ విద్యార్థిపై ఛార్జిషీట్ దాఖలు చేయనుంది. ఈ స్క్రీన్‌షాట్ ఆన్‌లైన్‌లో వైరల్‌కావడంతో కేంద్ర విద్యాశాఖ పరీక్షను రద్దుచేసినసంగతి తెలిసిందే. ఈ వ్యవహారంలో విస్తృత స్థాయి కుట్ర ఏమీ జరగలేదని సిబిఐ గుర్తించింది. లీకైన ఆ ప్రశ్న పత్రం వక్రీకరించిందని, ఆ స్క్రీన్ షాట్ ఆన్ లైన్‌లో చక్కర్లు కొట్టడం వెనుక ఒక పాఠశాల విద్యార్థి ఉన్నారని అధికారులు వెల్లడించారు. ఒక యాప్ ద్వారా ఈ చర్యకు ఒడిగట్టారని చెప్పారు. దానిపై డేట్‌ను జూన్ 17గా మార్చు చేశారని తెలిపారు. తన వద్ద తర్వాత పరీక్ష పత్రం కూడా ఉందని నమ్మించి, కొంత డబ్బు సంపాదించేందుకు దానిని వైరల్ చేసినట్లు వెల్లడించారు. అది మార్పులు చేసి పేపర్ అని ఫోరెన్సిక్ నిపుణులు గుర్తించినట్లు చెప్పారు. అలాగే ఈ వివరాలను సిబిఐ అనధికారికంగా ప్రభుత్వానికి వెల్లడించిందని,ఆ విద్యార్థిపై ఛార్జ్‌షీట్ దాఖలు చేయనున్నట్లు చెప్పారు. జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ అర్హత సాధించ దానికి, పీహెచ్‌డీలో ప్రవేశాలకు, విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల నియామకాలకు అర్హతకోసం జూన్ 18న దేశవ్యాప్తంగా యుజిసి నెట్ పరీక్ష రెండు షిఫ్ట్‌లు నిర్వహించిన విషయం తెలిసిందే. అయితే, ఈ పరీక్షలో అక్రమాలు జరిగాయంటూ కేంద్ర హోం శాఖ ఆధ్వర్యంలో పనిచేసే భారతీయ సైబర్ నేర విచారణ సమన్వయ కేంద్రానికి చెందిన జాతీయ సైబర్ నేరహెచ్చరికల విశ్లేషణ విభాగం యూజిసికి ఓ నివేదిక ఇచ్చింది. దీంతో పరీక్షల్లో అవకతవకలు జరిగాయనడానికి ప్రాథమిక ఆధారాలున్నాయని యూజిసి నిర్ధారించింది. పారదర్శకత, విశ్వసనీయత కోసం ఈ పరీక్షను రద్దు చేస్తున్నట్లు విద్యాశాఖ సంచలన ప్రకటనచేసింది.

దేశవ్యాప్తంగా పలు కేంద్రాల్లో పెన్నును, పేపర్ విధానంలో నిర్వహించిన ఈ పరీక్షను 9 లక్షల మందికి పైగా విద్యార్థులు రాశారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్-యూజీ పేపర్ లీకేజీ వ్యవహారంపై గురువారం సిబిఐ అఫిడవిట్ దాఖలు చేసింది. సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ దీనిలోని వివరాలను కొన్ని జాతీయ మీడియా కథనాలు ప్రచురించాయి. నీట్ పేపర్ లీక్ విస్తృత స్థాయిలో జరగలేదని, ఒక ప్రాంతానికే పరిమితమని దర్యాప్తు సంస్థ తన అఫిడవిట్‌లో పేర్కొన్నట్లు వెల్లడించాయి. బీహార్‌లో ఒక పరీక్ష కేంద్రంలో మాత్రమే పేపర్ లీక్ జరిగిందని, అది కొద్దిమంది విద్యార్థులపై మాత్రమే ప్రభావం చూపిందని సిబిఐ పేర్కొన్నట్లు సమాచారం.

అలాగే లీకైన పేపర్ ఆన్ లైన్‌లో చక్కర్లు కొట్టలేదని తన నివేదికలో ప్రస్తావించింది. ఇదిలా ఉంటే. కేంద్రం వాదన కూడా ఇదే తరహాలో ఉంది. నీట్ (యుజిలో)మాల్ ప్రాక్టీస్ జరిగిందనడానికి గానీ, కొన్ని కేంద్రాల్లో విద్యార్థులు లబ్ధి పొందేలా అక్రమాలు జరిగాయనడానికి గానీ ఎలాంటి ఆధారాల్లేవని కోర్టుకు సమర్పించిన పత్రాల్లో స్పష్టం చేసింది.

## బైడెన్ నాతో గోల్ఫ్‌గేమ్ గెలిస్తే పదిలక్షల డాలర్లిస్తా...

### డొనాల్డ్ ట్రంప్



**ఫ్లోరిడా, జులై 11:** అధ్యక్ష ఎన్నికల్లో అభ్యర్థులు పోటాపోటీ ప్రచారంలో ఒకరిపై ఒకరు సవాళ్లు కూడా విసురుకుంటున్నారు. రోజురోజుకూ ప్రచారం ఉధృతం అవుతోంది. దూకుడుమీదున్న డొనాల్డ్‌ట్రంప్ బైడెన్‌పై మరో సవాల్ విసిరారు. తన దక్షిణఫ్లోరిడాలో ఉన్న డోరల్ రేస్‌కోర్సు గ్రౌండ్‌లో గోల్ఫ్‌మ్యాచ్ ఆడి గెలిస్తే తానుకోరిన విధంగా పదిలక్షల డాలర్లు విరాళం ఇస్తానని సవాల్‌చేసారు. బ్లూమాన్‌స్టర్‌కోర్సు ర్యాలీలో ట్రంప్ మాట్లాడుతూ నేను బైడెన్‌ను సవాల్‌చేస్తానని, 18 హోల్ గోల్ఫ్‌మ్యాచ్ ఇక్కడ ఉందని డోరల్ బ్లూమాన్‌స్టర్‌లో తనతో ఆడి గెలిస్తే మిలియన్ డాలర్లు విరాళం బైడెన్ కోరినట్లు అందచేస్తానని సవాల్‌చేసారు.తాను చేసిన సవాల్‌ను స్వీకరిస్తే ఇదే ప్రపంచంలో అత్యంత చరిత్రాత్మకమైన, ప్రతిష్టాకరమైన మ్యాచ్ అవుతుందని రైడర్ కప్ లేదా మాస్టర్స్ కప్ అవుతుందని ఆయన అన్నారు. కనీసం పదిస్ట్రోక్స్ అడ్వాన్టేజ్ తీసుకోవచ్చుని, అదే 20 స్ట్రోక్స్‌కు సమానమవుతుందని అన్నారు. బైడెన్ కనుక గెలిస్తే ఆయన చెప్పిన సంస్థ లేదా ఆయన కోరినవిధంగా మిలియన్‌డాలర్లు విరాళం ఇస్తానని ఇదే తన బెట్టింగ్ అని పేర్కొన్నారు. అయితే తన సవాల్‌ను బైడెన్ స్వీకరిస్తాడని అనుకోనని కూడా ఎద్దేవాచేసారు. ట్రంప్ ఆలోచనలన్నీ వేరుగా ఉంటాయని, బైడెన్ నిరంతరం దేశ అభివృద్ధి, ఆర్థికవృద్ధిపైనే ఫోకస్ పెడతారని దేశ సర్వతోముఖాభివృద్ధికి బైడెన్ కృషిచేస్తే ట్రంప్ మాత్రం ఇలా బెట్టింగ్‌లు కడుతూ ఉంటారని బైడెన్ ప్రతినిధి జేమ్స్ సింగర్‌ప్రతివిమర్శలు చేసారు.

ప్రజలనుంచి తప్పించుకునేందుకే ఈ ట్రిక్కులని, సీరియల్ కిల్లర్లను విందుకు ఆహ్వా నించడం, ప్రాజెక్టు 2025 రూపశిల్పి టామ్ హోమన్‌ను ప్రశంసించడం వంటివి ట్రంప్ చేష్టలను గుర్తుకు తెస్తున్నాయని అన్నారు. గడ చిన 12 రోజులుగా డొనాల్డ్ ట్రంప్ ప్రజల్లో కనిపించడంలేదని ఆయన గుర్తుచేసారు. అయితే మేంకూడా ట్రంప్‌కు సవాళ్లు విసురుతున్నామని, ఉపాధి కల్పనచేయాలని, పుతిన్‌కు ధీటుగా వ్యవహరించాలని సవాల్‌చేసారు. ట్రంప్ పుతిన్‌కు మోకరిల్లుతారని, ఉపాధి కల్పన చేయలేకపోతే 3 మిలియన్ల నష్టపోవాల్సి ఉంటుందని సింగర్ ఎద్దేవాచేసారు.

## ప్రతి లక్ష మందిలో 12.4మంది ఆత్మహత్యలు!

**న్యూఢిల్లీ, జులై 11:** భారత్‌లో ఆత్మహత్మలకు పాల్పడుతున్న సంఘటనలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. జాతీయ క్రైమ్ రికార్డుల బ్యూరో అంచనాలప్రకారంచూస్తే ప్రతి లక్షమందిలో 12.4 మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. 2022లో అయితే భారత్ మొత్తం మీద 1.71 లక్షలమంది ఆత్మహత్యలు చేసుకున్నట్లు డేటా చెపుతోంది. ఆరోగ్యనిపుణుల అంచనాలప్రకారంచూస్తే ఎక్కువగా మానసిక ఒత్తిడికి లోనుకావడమేనని, మానసిక అనారోగ్యం ఒక్కొక్కరిలో వారసత్వం కూడా సంక్రమిస్తుందని చెపుతున్నారు.

మాకు వస్తున్న ఎక్కువ కేసుల్లో మానసిక దౌర్భల్యంతోనే ఎక్కువమంది ఆత్మహత్యల పాలవుతున్న కేసులు వస్తున్నట్లు గంగారాం ఆసుపత్రిలో మానసిక వైద్యనిపుణులు రాజీవ్‌మెహతా చెపుతున్నారు. ఆర్థికబాధలు, బంధుత్వాలపరంగా సమస్యలు, ఆరోగ్య సమస్యలు, విధుల్లో ఒత్తిళ్లు వంటివి కూడా కారణం అవుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ నాలుగు అంశాలే ఎక్కువగా ఆత్మహత్యలకు హేతువుగా ఉన్నాయి.

వీటికితోడు పెరుగుతున్న అసహనం, మానసిక చిత్తచాంచల్యానికి తోడవుతున్నట్లు వైద్య నిపుణులు చెపుతున్నారు. 50 నుంచి 90శాతం ఆత్మహత్యల కేసులన్నీ కూడా మానసిక



అనారోగ్యం, ఒత్తిడి కారణంగానే జరుగుతున్నాయి. వీటికితోడు చికాకు అసహనం బైపోలార్ డిజార్డర్ వంటివి కూడా ఒక కారణం అవుతున్నట్లు తేలింది.

భారతావనిలో ఇపుడు ఆత్మహత్యలకు పాల్పడుతుండటం అనేది అతిపెద్ద సంక్షోభంగా మారుతోంది. ఎక్కువగా యువతలో పెరుగుతున్న మానసిక దౌర్భల్యం ఆత్మహత్యలను ప్రేరేపిస్తున్నట్లు నిపుణులు చెపుతున్నారు. ఆర్థిక కష్టాలు, వైద్యఆరోగ్యపరిస్థితులు, వ్యక్తిగతంగా జరిగే నష్టాలు, ఒంటరి జీవితం, ఏకాకి అవుతున్నామన్న న్యూనతా భావం వంటివికూడా ఆత్మహత్యలకు హేతువుగా మారాయని లివ్‌లౌవ్ లాఫ్ సంస్థ మానసిక వైద్యులు శ్యామ్‌భట్ తెలిపారు. భారత్‌లో పెరుగుతున్న ఆత్మహత్యలకు అందోళన కలిగించే అంశమని ఫోర్టిస్ మెమోరియల్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ మానసిక వైద్యనిపుణులు శాంభవి జైమాన్ అన్నారు. మానసిక చాంచల్యంతోపాటు ఆర్థిక ఇబ్బందులు, నిరుద్యోగం, ఆర్థిక అస్థిరత, భారీ ఎత్తున పేరున్న రుణభారం వంటివికూడా ఆత్మహత్యలకు దారితీస్తున్నట్లు తేలింది. అలాగే వ్యాపారంలో నష్టాలు కూడా మరికొంత తోడవుతున్నాయి. వీటికి అదనంగా అన్నింటికంటే ముఖ్యంగా కుటుంబం బంధాలు, వైవాహిక జీవితంలో ఎదురయ్యే సమస్యలు, వివాహ బంధం తెగిపోవడం వంటివికూడా ఆత్మహత్యలకు దారితీస్తున్నట్లు అధ్యయనంలో తేలింది.

దురదృష్టం కొద్దీ భయం, ఆత్మహత్యలగురించిన చర్చలు కూడా కొందరికి విపరీతమైన ఆలోచనలు వచ్చి ఆత్మహత్యలవైపు పరుగులు పెడుతున్నారు. తరచూ తమకు ఎదురవుతున్న అపకీర్తికూడా ఒకింత ఆత్మహత్యలకు కారణం అవుతోంది. ఈసమస్యలు ఎదుర్కొంటున్న వారిని ఛీదరించుకోకుండా వారికి సరైన ప్రోత్సాహం సహకారం అందించి మానసిక వైద్యులను సంప్రదించేటట్లు చేయాలని, వారికి సకాలంలో చికిత్స అందించడమే వారికి మేలు అని వైద్యనిపుణులు పేర్కొంటున్నారు.



ఢిల్లీలో వరదనీటిలో చిక్కుకున్న బాధితులకు సహాయం అందించిన ఇండియన్ ఆర్మీ

## పిడుగుపాట్లతో వణికిన యుపి

### ఒక్కరోజే 38 మంది మృతి!

**లక్నో, జులై 11:** ఉత్తర భారతదేశంలోని పలు రాష్ట్రాలను భారీ వర్షాలు వణికిస్తున్నాయి. ఈశాన్యంలోని అస్సాంతో పాటు మరికొన్ని రాష్ట్రాల్లో కొన్ని ప్రాంతాలను వరదలు అతలాకుతలం చేస్తున్నాయి. తాజాగా ఉత్తరప్రదేశ్‌లో పిడుగుపాటు కారణంగా 38 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ మరణాలన్నీ ఒక్కరోజులోనే సంభవించడం గమనార్హం. వీటి కారణంగా మరికొందరు గాయపడినట్లు తెలుస్తోంది. వరదల కారణంగా యుపిలో జనజీవనానికి తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. వేరువేరు ప్రాంతాల్లో పడిన పిడుగుల కారణంగా 38 మంది మృత్యువాత పడ్డారు. వీరిలో ఓ మహిళ, చిన్నారులుకూడా ఉండటం విషాదకరం. పిడుగుపాటు వల్ల ప్రతాప్‌గఢ్‌లో అత్యధికంగా 11 మంది మరణించారు. సుల్తాన్‌పుర్‌లో ఏడుగురు, చందౌలీలో ఆరుగురు, మెయిన్‌పురలో అయిదుగురు, ప్రయాగ్‌రాజ్‌లో నలుగురు, మరికొన్ని జిల్లాల్లో ఒక్కో మరణం సంభవించినట్లు అధికారులు వెల్లడించారు. రానున్న అయిదు రోజుల్లో యుపిలో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. పొరుగు రాష్ట్రాలు సహా కేంద్రపాలిత ప్రాంతాల్లో తీవ్ర వర్షపాతం కొనసాగుతుందని అంచనా వేసింది. కాగా ముంబయి నగరంలో వర్షం భీభత్సం సృష్టిస్తోంది. రాబోయే మూడు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. దీంతో కొన్ని ప్రాంతాలకు ఐఎండి ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

## రెండు రోజులు తల్లిదండ్రులతో గడపండి

### ఉద్యోగులకు ప్రత్యేక సెలవులు ఇచ్చిన అసోం ప్రభుత్వం



**దిస్పూర్, జులై 11:** నిత్యం పని ఒత్తిడితో బిజీగా ఉండే ప్రభుత్వ ఉద్యోగులకు అసోం ప్రభుత్వం ఏటా ఏదో ఒక నెలలో రెండు రోజులపాటు ప్రత్యేక సాధారణ సెలవులు ఇస్తున్న విషయం తెలిసిందే. ఆ రెండు రోజులు ఒత్తిడిని పక్కన పెట్టి తల్లిదండ్రులు, అత్తమామలతో సమయం గడిపేందుకు ఈవీలు కల్పిస్తోంది. ఈ నేపథ్యంలో ఈయేడాదికూడా ప్రభుత్వ ఉద్యోగులకు రెండు రోజులపాటు ప్రత్యేక సాధారణ సెలవులు ప్రకటించింది. నవంబర్ 6,8 తేదీల్లో ఉద్యోగులు ఈ సెలవులను ఉపయోగించుకోవచ్చని ముఖ్యమంత్రి కార్యాలయం గురువారం ఓ ప్రకటనలో పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు తమ తల్లిదండ్రులు, అత్తమామలతో సమయం గడిపేందుకు హిమంత బిశ్వశర్మ నేతృత్వంలోని అసోం ప్రభుత్వం రెండు రోజులు ప్రత్యేక సెలవులు ప్రకటించింది. నవంబర్ 6,8వ తేదీల్లో ఈ సెలవులను ఉద్యోగులు ఉపయోగించుకోవచ్చు అని పేర్కొంది.

అయితే 7వ తేదీ ఛత్ పూజ, 9వ తేదీ రెండో శనివారం కావడంతో ఉద్యోగులకు మొత్తం నాలుగురోజులు కలిసొచ్చిందని పేర్కొంది. ఈ సెలవులు వ్యక్తిగత ప్రయో జనం, వ్యక్తిగత ఆనందం కోసం మాత్రం ఉపయోగించుకోకూడదని ప్రభుత్వం స్పష్టం చేసింది. కేవలం తల్లిదండ్రులు, అత్తమామలతో సమయం గడిపేందుకు మాత్రమే ఉపయోగించుకోవాలని సూచించింది. వారిని గౌరవించి, వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని పేర్కొంది. తల్లిదండ్రులు, అత్తమామలు లేని ఉద్యోగులు ఈ సెలవులకు అర్హులు కాదని తన ప్రకటనలో స్పష్టం చేసింది.

## మనీష్ సిసోడియా కేసు విచారణనుంచి తప్పకున్న జస్టిస్ సంజీవ్‌కుమార్

**న్యూఢిల్లీ, జులై 11:** ఢిల్లీ ఆప్ సర్కారులో ఉప ముఖ్యమంత్రిగాపనిచేసి మద్యం కుంభకోణం కేసులో జ్యుడిషియల్‌కస్టడీలో ఉన్న మనీష్ సిసోడియా బెయిల్‌పిటిషన్ విచారించాల్సిన బెంచ్‌నుంచి న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ కుమార్ తప్పుకున్నారు. ముగ్గురుసభ్యులున్న బెంచ్‌పై మరో న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా ఈ సమాచారాన్ని సిసోడియా న్యాయవాది అభిషేక్‌మనుసింఘ్వికి తెలియజేసారు. వ్యక్తిగత కారణాల రీత్యా సంజీవ్‌కుమార్ ఈ కేసును విచారించలేరని జస్టిస్ ఖన్నా వెల్లడించారు. తదనంతరం ఈకేసు విచారణను ఈనెల 15వ తేదీకి మరో బెంచ్‌కు దాఖలుచేసేందుకు వాయిదావేసారు. ఈ కేసు విచారణకు చీఫ్‌జస్టిస్ మరో బెంచ్‌కు రిఫర్‌చేయాల్సి ఉంటుంది. మాస్టర్ రోస్టర్ చీఫ్‌జస్టిస్ కావడంతో మరో బెంచ్‌కు ఈ కేసు బదలీ అవుతుందని చెప్పారు. ఆప్ నేత మనీష్ సిసోడియా కౌన్సెల్ చీఫ్‌జస్టిస్ చంద్రచూడ్‌కు బెయిల్ పిటిషన్‌ను అత్యవసర విచారణచేయాలనికోరారు. సర్వోన్నత న్యాయస్థానం బెయిల్ తిరస్కరించడంపై సవాల్‌చేస్తూ స్పెషల్ లీవ్ పిటిషన్లను దాఖలుచేసుకోవచ్చని అనుమతించడంతోనే మనీష్ ఇపుడు ఆపిటిషన్లను అత్యవసర విచారణచేయాలని కోరుతున్నారు. గతనెలలోనే సుప్రీంకోర్టు ఈ డిప్యూటి సిఎం బెయిల్‌పిటిషన్‌ను విచారణచేసింది. సొలిసిటర్‌జనరల్ తుషార్‌మెహతా మాట్లాడుతూ మనీలాండరింగ్ కేసు, లిక్కర్ కుంభకోణంలో తుది ఛార్జిషీటును ఈనెల 3వ తేదీ దాఖలు చేస్తామని చెప్పారు.

## హర్యానాలో ఐఎన్ఎల్డీ, బిఎస్పీలు చెట్టపట్టాల్!

### 53 స్థానాల్లో ఐఎన్ఎల్డీ, 37 స్థానాల్లో బిఎస్పీ పోటీకి అంగీకారం



**చండీఘర్, జులై 11:** హర్యానాలో ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ (ఐఎన్ఎల్డీ), మామావతి నేతృత్వంలోని బహుజన్‌సమాజ్ పార్టీలు తాజాగా ఎన్నికలకు ముందస్తు పొత్తులు ఏర్పరుచుకున్నాయి. ఇద్దరు సమిష్టిగా కలిసి అక్టోబరులో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయాలని నిర్ణయించారు. ఐఎన్ఎల్డీ సెక్రటరీ జనరల్ అభయ్‌చౌతాలా, బిఎస్పీ జాతీయ కోఆర్డినేటర్ ఆకాశ్ ఆనంద్‌లు సంయుక్తంగా మీడియాతో మాట్లాడుతూ ఇతర భావసారూప్యత కలిగిన పార్టీలను సైతం తమతో కలుపుకుని వెళతామని చెప్పారు. తమ కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థి అభయ్‌చౌతాలా కొనసాగేందుకు నిర్ణయించారు. మాజీ డిప్యూటీ ప్రధాన మంత్రి చౌదరి దేవీలాల్ మనుమడే అభయ్‌చౌతాలా. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో 90స్థానాలకుగాను 53 స్థానల్లో పోటీచేస్తుంది.

బిఎస్పీ 37 స్థానాల్లో పోటీచే స్తుంది. కాంట్రాక్టు పద్ధతి ఉద్యోగాల స్థానంలో శాశ్వతప్రాతిపదికన ఉద్యోగాలు కల్పిస్తామని, విద్యుత్ బిల్లులు తగ్గించేందుకు ప్రతి కుటుంబం లోను సౌర విద్యుత్ ఏర్పాటుచేస్తామని, దీనివల్ల 500లోపే విద్యుత్ బిల్లు వస్తుందని తేలింది. ఉచిత మంచి నీరు, వృద్ధాప్యపింఛన్లు నెలకు 7500 రూపాయలున నిరుద్యోగ యువతకు 21 వేల రూపాయల భృతి కల్పించాలని తమ మేనిఫెస్టోను రూపొందిస్తామని ఉభయులు చెప్పారు. ఇక ఎస్సీకులాలకు సంబంధించి వందగజాల స్థలం ప్రతి కుటుంబానికి ఇస్తామన్నారు.

పోటీపరీక్షలకు ఉచిత శిక్షణ,పదో తరగతి వరకూ ఉచిత విద్య వంటివి కల్పించ నున్నట్లు నాయకులు ప్రకటించారు. ఐఎన్ ఎల్డీలో వెల్లువెత్తిన అంతర్గత అసమ్మతితో ఐదుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చౌతాల మనుమడు దుష్యంత్ చౌతాలా పార్టీని చీల్చి 2018లో జన్‌నాయక్ జనతాపార్టీని ఏర్పాటు చేసారు. 2019లో బిజెపికి మద్దతిచ్చి ప్రభుత్వం ఏర్పాటులో సహకరించింది. ఆ తర్వాత ఈ ఏడాది మార్చినెలలోనే తన మద్దతును ఉపసంహ రించుకున్నది.

## మహంకాళి బోనాలకు మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** ఈనెల 21, 22 తేదీల్లో సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో నిర్వహించే బోనాలు, రంగం కార్యక్రమాలకు అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం అందింది. ఈమేరకు ఆలయ ఈవో మనోహర్ రెడ్డి, అర్చకులు గురువారం మంత్రిని కలిసి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ప్రధాన అర్చకులు ఆహ్వానపత్రికను చదివి వినిపించారు. అనంతరం అర్చకులు మంత్రికి వేదాశీర్వచనాలు అందించి అమ్మవారి శేష వస్త్రాలు ప్రదానం చేశారు.

## బోనాల జాతర పాటను ఆవిష్కరించిన మంత్రులు పొన్నం, జూపల్లి

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** రాష్ట్ర సాంస్కృతిక, దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో సువధ క్రియేషన్స్ రూపొందించిన బోనాల జాతర పాటను రవాణా, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆవిష్కరించారు. గురువారం తెలంగాణ సచివాలయంలో మంత్రులు ఈ పాటను వీక్షించి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా పాటను రూపొందించారని అభినందించారు. అనంతరం పాటకు సహకారం అందించిన కళాకారులను సత్కరించారు. చేతన్ కత్తి దర్శకత్వం వహించిన ఈ పాటను కీర్తన శర్మ పాడగా, తంగేళ్ల శ్రీధర్ రెడ్డి సాహిత్యం, నాగదుర్గ కొరియోగ్రఫీ, ఎంఎం శ్రీలేఖ సంగీతం అందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి వాణిప్రసాద్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ పాల్గొన్నారు.

## నేడు శంషాబాద్‌లో బిజెపి రాష్ట్ర స్థాయి సమావేశం

### హాజరుకానున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని, ఈ నేపథ్యంలో రానున్న రోజుల్లో వ్యవహరించాల్సిన తీరు, అనుసరించాల్సిన వ్యూహంపై బిజెపి నేతల కీలక సమావేశం శుక్రవారం నిర్వహించేందుకు పార్టీ నేతలు అన్ని ఏర్పాట్లు చేశారు. రాష్ట్రంలో బిజెపిని బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టే అంశాలపై రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం చర్చించనున్నారు. ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలు, హామీలు అమలు చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకుని వచ్చి ప్రజలకు న్యాయం జరిగేలా పోరాటం చేయడం, రానున్న రోజుల్లో ప్రజలను భాగస్వామ్యం తదితర అంశాలపై ఏవిధంగా ముందుకుపోవాలన్న అంశాలపై కార్యకర్తల అభిప్రాయాలు తీసుకోనున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర పధాదికారులు, కార్యవర్గ సభ్యులు, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు మాజీ సభ్యులు, కార్పొరేటర్లు, జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు పాల్గొంటారన్నారు. బిజెపిని పటిష్టం చేయడం కోసం విస్తృత స్థాయి సమావేశంలో దిశానిర్దేశనం చేయనున్నారు.

## నేడు వనపర్తికి మంత్రివర్గ ఉపసంఘం

### రైతు భరోసాపై అభిప్రాయ సేకరణలో పాల్గొననున్న మంత్రి జూపల్లి

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త :** రైతు భరోసా విధి విధానాల రూపకల్పలో భాగంగా ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం శుక్రవారం వనపర్తిలో పర్యటించనుంది. వనపర్తి సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం భవనంలో నిర్వహించనున్న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వర్క్‌షాప్‌లో మంత్రివర్గ ఉపసంఘం చైర్మన్, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, సభ్యులు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ ఇన్‌చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ్మాతో పాటు ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొంటారు. కాగా, రైతు భరోసా విధి విధానాలపై రైతులు, రైతు సంఘాలు, ప్రజా ప్రతినిధులు, ఇతర వర్గాల నుంచి మంత్రివర్గ ఉపసంఘం అభిప్రాయాలను సేకరించనుంది.

## పార్టీ ఫిరాయింపులను సిఎం ఎందుకు ప్రోత్సహిస్తున్నారు?

### మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపులను ఎందుకు ప్రోత్సాహిస్తున్నారంటూ ప్రశ్నించారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రణాళిక ప్రకారమే కాంగ్రెస్‌లోకి బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కెసిఆర్ పంపిస్తున్నారని అన్నారు. మూడో ఫ్రంట్ అని చెప్పిన కెసిఆర్‌కు ప్రజలు బద్ధి చెప్పారన్నారు. రాష్ట్రంలో మూడో పార్టీకి అవకాశం లేదన్నారు. బిఆర్ఎస్ జాతీయ పార్టీ అని చెప్పుకుని గత ఎన్నికల్లో పరాజయం చెందిందన్నారు. ఎమ్మెల్యేలను కాపాడుకునేందుకు కెసిఆర్ ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. మరోవైపు సిఎం రేవంత్‌రెడ్డి పార్టీ ఫిరాయింపులను ప్రోత్స హిస్తున్నారన్నారు.

# భ్రమల నుంచి బయటకు రాని బిఆర్ఎస్ నేతలు

### 15 యేళ్లు అధికారమనేది కెసిఆర్ అందమైన ఊహ

### పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ నేతలు భ్రమాలోకం నుంచి బయటకు రాలేక తమపై బురద చల్లుతున్నారని తెలంగాణ పరిశ్రమలు ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు విమర్శించారు. గాంధీభవన్‌లో గురువారం మీడియాతో ఆయన మాట్లాడుతూ అధికారం కోల్పోయి ఏడు నెలలైనా ఓటమిని సమీక్షించుకోకుండా ప్రభుత్వంపై బురద చల్లడంపై దృష్టిని పెట్టారని మండి పడ్డారు. అసెంబ్లీ,లోక్‌సభ ఎన్నికలలో భంగపాటు తర్వాత లోపం ఎక్కడుందో కూడా సమీక్షించుకోలేని మీరు నిరాశనిస్పృహతో కూడిన ప్రకటనలతో పార్టీలోని గందరగోళాన్ని కప్పిపుచ్చుకోవడం వల్ల ప్రయోజనం ఉండదని బిఆర్ఎస్ నేతలకు హితవు చెప్పారు. ప్రజాక్షేత్రంలోకి వెళ్లి ప్రభుత్వ లోటుపాట్లను ఎత్తి చూపితే స్వాగతిస్తామని కానీ అవాస్తవాలను నిందలను మోపితే సహించేదిలేదని హెచ్చరించారు. రాజకీయ పార్టీల గెలుపు ఓటములను ప్రజలే నిర్ణయిస్తారని ఆయన తెలిపారు. ప్రజాసమ్మతి ఉన్నంతకాలమే ఏ రాజకీయపార్టీ అయినా, ఏ రాజకీయనాయకుడైనా అధికారంలో ఉంటారని ఆయన అన్నారు. బిఆర్ఎస్ నాయకులు ఓటమిపాలైనా వారి వైఖరి మార్చుకోవడంలేదని ప్రజలు పెదవి విరుస్తున్నారని శ్రీధర్‌బాబు ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్ననాళ్ళు సచివాలయంకు రాకుండా ఇంటి నుంచే కెసిఆర్ పాలన సాగించారని ధ్వజమెత్తారు. కనీసం ప్రతిపక్షనేతగా జనం మధ్యకు వెళ్తారనుకున్నాము కానీ ఇంటోనే కూర్చుని కార్యకర్తలను తన వద్దకు రప్పించుకుంటున్నారని హేళనచేశారు. కాంగ్రెస్‌పార్టీ యాదృచికంగా అధికారంలోకి వచ్చిందని ఇప్పటికీఈ ప్రచారం చేస్తుండటం వాళ్ళ ఆలోచనలో ఏమాత్రం మార్పు రాలేదని తెలుస్తోందని ఆయన వివరించారు. అసెంబ్లీ ఎన్నికల్లో 64 స్థానాలు గెలుచుకొని కాంగ్రెస్ అధకారంలోకి వచ్చిందని బిఆర్ఎస్‌కు దక్కింది కేవలం 39 స్థానాలు మాత్రమే ఆయన అన్నారు. కాంగ్రెస్‌కు 25 సీట్ల ఆధిక్యతను వారు మరిచి పోతున్నారని శ్రీధర్‌బాబు గుర్తుచేశారు. 2019 లోక్‌సభ ఎన్నికలలో తొమ్మిది స్థానాలు గెలిచిన పార్టీ కేవలం సున్నాకు మాత్రమే పరిమితమైందని అన్నారు. ఇది ప్రజలు ఇచ్చిన తీర్పు ఓటమితో దిక్కుతోలగిందని సమర్థించుకోవడంఏంటని ఆయన ప్రశ్నించారు. మళ్ళీ అధికారంలోకి వచ్చి 15ఏళ్ళు అధికారంలో ఉంటామని గాంభీర్యాలకు పోయి కలలో జీవించడం చూస్తే నవ్వువస్తుందని అన్నారు. అధికారంలో ఉన్న పార్టీ ప్రజలకు ఏలోటు రాకుండా చూసుకొని మళ్ళీమళ్ళీగెలుస్తాం అనడం హేతుబద్ధత ఉందని అన్నారు,. నేలమట్టమైన పార్టీని నాలుగున్నరేళ్ళ తరువాత అధికారంలోకి తీసుకొచ్చి 15ఏళ్ళు నిరాటకంగా పరిపాలిస్తామని కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు కెసిఆర్‌ది తార్కికతకు దగ్గరలేని అందమైన ఊహ అని అనుకోవాలని శ్రీధర్‌బాబు విమర్శించారు.

# డేటా సైన్స్‌తో ప్రజారవాణా వ్యవస్థ పటిష్టం

### ప్రజల అభిరుచికి తగ్గట్లుగా రవాణా సేవలు

### డేటా సైన్స్, మెషిన్ లెర్నింగ్ నిపుణుడు శరత్

### ఆ సాంకేతికత వినియోగంతో ప్రజలకు మరింత చేరువ: సజ్జనార్

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** డేటా సైన్స్‌ను ఉపయోగించుకుని ప్రజా రవాణా వ్యవస్థను మరింతగా పటిష్టంగా చేయవచ్చని ప్రముఖ డేటా సైన్స్, మెషిన్ లర్నింగ్ నిపుణుడు శరత్ కాటిపల్లి అన్నారు. ప్రజల అభిరుచులకు అనుగుణంగా మెరుగైన, నాణ్యమైన రవాణా సేవలను అందించడంతో పాటు టీజీఎస్ఆర్టీసీ నిర్వహణ సామర్థ్యాన్ని పెంచుకునేందుకు డేటా విశ్లేషణ దివ్య ఔషధం లాగా పనిచేస్తుందని పేర్కొన్నారు. గురువారం ఇక్కడి బస్‌భవన్‌లో లీడర్‌షిప్ టాక్స్‌లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రజా రవాణా వ్యవస్థలో డేటా సైన్స్ మెషిన్ లెర్నింగ్ వినియోగం అనే అంశంపై శరత్ ప్రసంగించారు. ప్రతి రోజు సగటున 55 లక్షల మందిని తమ బస్సుల్లో టీజీఎస్ఆర్టీసీ గమ్యస్థానాలకు చేర్చడం గొప్ప విషయమనీ, వారి ప్రయాణ డేటాకు అనుగుణంగా రియల్ టైంలో మెరుగైన రవాణా సేవలు అందించవచ్చని అభిప్రాయపడ్డారు.

మెసేజ్, మెసింజర్, మెకానిక్స్, మెషినరీ అనే 4ఎం కాన్సెప్ట్‌తో సంస్థను ఉన్నతస్థాయికి ఎలా తీసుకువెళ్లవచ్చో వివరించారు. సాంకేతితకతో వస్తున్న మార్పులను అందింపుచ్చుకుంటూ ప్రయాణికులకు సంతృప్తికర సేవలు అందించే తీరును తన అనుభవంతో వివరించారు. అనంతరం ఆర్టీసీ అధికారులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలిచ్చారు.

టీజీఎస్ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్ మాట్లాడుతూ డేటా సైన్స్‌ను వినియోగించుకుని ప్రజలకు మరింత చేరువయ్యేందుకు సంస్థ కరసత్తు చేస్తోందన్నారు. ప్రస్తుతం కార్పొరేట్ సంస్థలకు జీవనాడిలా డేటా సైన్స్ పనిచేస్తోందనీ, ఈ నేపథ్యంలోనే ప్రజల రవాణా అవసరాలకు అనుగుణంగా అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో వేగవంతమైన సేవలు అందించేందుకు డేటా విశ్లేషణను వినియోగించుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీవోవో డా.రవీందర్, జేడీ అపూర్వా రావు, ఈడీలు మునిశేఖర్, కృష్ణకాంత్, ఫైనాన్స్ అడ్వయిజర్ విజయపుష్ప, సీపీఎం ఉషారాణి, సీఎంఈ వెంకన్న తదితర అధికారులు పాల్గొన్నారు.

# చీకటి జీఓలతో సర్కారు నడిపిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

### సమైక్య పాలనతో ఆరోపణలు ఎదుర్కొన్న కాంట్రాక్టర్లకే పెద్దపీట

### సిఎం సొంత జిల్లాలో మెగా కృష్ణారెడ్డికి రూ.1,100 కోట్ల కాంట్రాక్టు

### బిజెపి శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి



**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం జిఓను పబ్లిక్ డొమైన్‌లో పెట్టకుండా చీకటి ఒప్పందాలతో కాంట్రాక్టర్లకు దోచిపెడితుందని బిజెపి శాసనసభ పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. రహస్య జిఒలతో సొంత జిల్లాలో సిఎం రేవంత్‌రెడ్డి ఓ బడా కాంట్రాక్టర్లకు రూ. 1100 కోట్ల పనులు అప్పగించారని, దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చీకటి ఒప్పందాలు చేసుకుని జిఒలు తెచ్చి బలవంతపు వసూలు చేస్తుందని అన్నారు. కేంద్ర నుంచి అమృత్ స్కీం రూ.3000కోట్ల కాంట్రాక్టులలో అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. దీన్ని మూడుగా డివైడ్ చేసి వెయ్యికోట్లకు ఒక్కొక్కరిగా కాంట్రాక్టు ఇచ్చారన్నారు. అందులో మెగా కృష్ణారెడ్డికి చెందిన సంస్థకు రూ.1100కోట్లు ఇచ్చారన్నారు. ఎక్సైజ్ కుంభకోణం సిఎం బంధువుకు చెందిన శోధ కంపెనీకి రూ.400వందల కోట్లు ఇచ్చాం్నారు.

రూ.600కోట్లతో అయ్యే ప్రాజెక్టుకు రూ.1000కోట్లకు ఇచ్చారన్నారు. 30 నుంచి 35శాతం శాతం తక్కువకు పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు సిద్దంగా ఉన్నారని, కాంట్రాక్టులు ఇష్టం వచ్చినట్లు పెంచి ఎక్కువకు ఇస్తున్నారన్నారు. ఏ ఒక్క జిఓను పబ్లిక్ డొమైన్‌లో ఎందుకు పెట్టలేదన్నారు. కాళేశ్వరం విచారణ జరుగుతుందని, జ్యుడిషియరీ విచారణ జరుగుతుందని, అలాంటప్పుడు ఆ కాంట్రాక్టరును ఎందుకు బ్లాక్ లిస్టులో పెట్టలేదన్నారు. తెలంగాణ సొమ్మును కక్కిస్తానని చెప్పిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు సదరు కాంట్రాక్టు సంస్థకే టెండర్లు కట్టబడెతున్నారన్నారు. కరీంనగర్‌లో సిఎంకు సంబంధించి బంధువుకు కాంట్రాక్టు ఇస్తున్నారన్నారు. నిధుల్లో జరిగిన అవకతవకలపై ఈడి, సిబిఐ విచారణ కోరతామని మహేశ్వర్‌రెడ్డి అన్నారు.

# హైదరాబాద్ ఇమేజ్‌కి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చేటు

### కేంద్రంపై ఒత్తిడితేని మాజీమంత్రి కెటిఆర్ ఓ అసమర్థుడు

### రవాణ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** హైదరాబాద్ ఇమేజ్‌ని డ్యామేజీ చేసేలా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. గురువారం గాంధీభవన్‌లో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌కు కిషన్‌రెడ్డి ఏం తెచార్చరని ప్రశ్నించారు. ఆయన మాటలను పూర్తిగా ఖండిస్తున్నానని ఆయన అన్నారు. హైదరాబాద్‌నగరంను బిఆర్ఎస్, బిజెపి రెండు నిర్లక్ష్యం చేశాయని ఆయన ఆరోపించారు. తెలంగాణకు నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరామని గుర్తుచేశారు. కిషన్‌రెడ్డి కేంద్రమంత్రి కాగనే హైదరాబాద్ ఇన్‌చార్జీ మంత్రిగా కలిశానని గుర్తు చేసుకున్నారు. హైదరాబాద్ నగరంకు కేంద్ర టూరిజం మంత్రిగా కేంద్ర హెరిటేజ్ టూరిజం ఆర్కియాలోజి డిపార్టుమెంట్ నంచి హైదరాబాద్‌కు ఒక్క రూపాయి తీసుకొచ్చావా అని ప్రశ్నించారు. స్థానిక సంస్థలకు 73,74రాజ్యాంగ సవరణప్రకారం వచ్చిన15వ ఫైనాన్స్ నిధులు మినహాఅదనంగా ఏమైనా తెచ్చావా అనిఅడిగారు. జిహెచ్ఎంపి ఎన్నికలు వస్తున్నాయనిరాజకీయ ఆటకోసం హైదరాబాద్‌ను విమర్శించడంమానుకోవాలని అన్నారు. హైదరాబాద్ హిస్టారికల్ సిటి ఇస్తాంబుల్ వంటిదని పొన్నంకొనియాడారు. హైదరాబాద్‌లో 151ప్రాంతాల్లో వర్షం పడితేనీటినిల్వలు పేరుకుపోతయాని గుర్తించింది వాటిని అండర్‌గ్రౌండ్‌లో రీచార్జ్ చేయడానికి కార్యాచరణ ప్రణాళికతయారు చేస్తున్నామని తెలిపారు. హైదరాబాద్‌లో శానిటేషన్ లాంటి కార్యక్రమాలు పెరిగాయి. మాజీ మంత్రి కెటిఆర్ కేంద్రంపై ఒత్తిడి తేలేకపోయారని ఆయన పెద్ద అసమర్థుడని విమర్శలు చేశారు,హైదరాబాద్ అస్తవ్యస్తం కావడానికి కెటిఆర్ మాత్రమే కారణమని ధ్వజమెత్తారు. కెటిఆర్ మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని అవహేళన చేశారు. భూకబ్జాలకు అక్రమకట్టడాలకు, అనేక అవలక్షణపు డ్రగ్స్,పబ్ ఆలోచనలతో హైదరాబాద్ ఇలాకావడానికి మీరు కాదా కారణంఅని ఆయన ప్రశ్నించారు. జాబ్‌క్యాలెండర్ తప్పకుండా ఇస్తామని హామి ఇచ్చారు.ఉద్యోగ నియాకాలు జాప్యం అవుతన్నాయని మొన్నటివరకు ప్రశ్నించి, ఇప్పుడు పరీక్షలు వాయిదా వేయాలని అనడం భావ్యంకాదని హితవు చెప్పారు. రాజకీయ నాయకుల ఉచ్చులో విద్యార్థులు పడొద్దని సూచించారు. విద్యార్థుల న్యాయబద్ధమైన డిమాండ్లు పరిష్కరిస్తామని మాటిచ్చారు. మాజీ సిఎం కెసిఆర్, మంత్రులు వినియోగించిన భాషను తాము వాడమని ఆయన అన్నారు. తాము వాడాలనుకుంటే నాటు భాష మాట్లాడగలమని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు చదువుకున్న వాళ్ళు, పోస్ట్‌గ్రాడ్యుయేట్లు,డాక్టర్లు ఉన్నారని తాము విజ్ఞతతో ఉంటున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్‌తెలిపారు.బోనాలపండుగ తరువాత నేరుగా ప్రజల్లోకి వెళ్ళడానికి బస్తిల్లోకి వెళ్ళడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని తెలిపారు. నేరుగా సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. హైదరాబాద్‌లోని 150డివిజన్లలలో నేరుగా సమస్యలు తెలుసుకోవడానికి వెళ్లుతానని ఆయన తెలిపారు. బిఆర్ఎస్‌కు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఇవ్వడం ఇష్టంలేదని ఆయన అన్నారు. 10ఏళ్ళలో డిఎస్సీ ఎందుకు వేయలేదని ఆయన ప్రశ్నించారు.

## రేపు ఇస్కాన్ మియాపూర్ ఆధ్వర్యంలో 'జగన్నాథ రథయాత్ర'

### ఇస్కాన్ టెంపుల్ అధ్యక్షుడు శ్రీరాందాస్



పోస్టర్ ఆవిష్కరిస్తున్న శ్రీరాందాస్, ఆనంద్ గోపినాథ్, మధుర్‌శ్యాం తదితరులు

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్),మియాపూర్ ఆధ్వర్యంలో ఈనెల 13న జగన్నాథ రథయాత్ర నిర్వహిస్తున్నామని ఇస్కాన్ టెంపుల్ అధ్యక్షులు శ్రీరాందాస్ తెలిపారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 13న మధ్యాహ్నం 2గంటలకు చందానగర్‌లోని ఆర్ఎస్ బ్రదర్స్ వద్ద యాత్ర ప్రారంభమైతుందని తెలిపారు. అనంతరం మదీనగూడ, ఆల్విన్ క్రాస్‌రోడ్, మియాపూర్ క్రాస్‌రోడ్, జెపినగర్ మీదుగా సాగుతూ చివరకు విశ్వనాథ గార్డెన్ వద్ద ముగుస్తుందని తెలిపారు. రథయాత్ర దారి పొడవునా భక్తుల సౌకర్యార్థం త్రాగునీరు, పులిహోర ప్రసాదం అందజేయడం జరుగుతుందని అలాగే యాత్రలో వివిధ రకాల సంకీర్తణలతో, నృత్యాలతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకునేలా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అదేరోజు సాయంత్రం 6గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు విశ్వనాథగార్డెన్‌లో సమా వేశం ఉం టుందని, అందులో అధ్యాత్మిక కార్య క్రమాలు, ప్రభూజీల ప్రసంగాలు ఉంటా యన్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదవితరణ జరుగుతుందన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశా రు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ టెంపుల్ ప్రభూ జీలు ఆనంద్ గోపీనాథ్, మధుర్‌శ్యాం, ఇస్కాన్‌సభ్యులు గోప రాజు శ్రీనివాస్, దేవిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్పౌజ్, మెడికల్, మ్యూచువల్ దరఖాస్తులు సత్వర పరిష్కారం

### జిఓ 317పై కేబినెట్ సబ్‌కమిటీ సమావేశంలో నిర్ణయం

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త :** ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలకు సంబంధించిన జీఓ 317పై ఏర్పాటైన క్యాబినెట్ సబ్ కమిటీ గురువారం సమావేశమైంది. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సభ్యులు రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. స్పౌజ్, మెడికల్, మ్యూచువల్, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులైన భార్య, భర్త చేసుకున్న దరఖాస్తులపై కమిటీ సానుకూలంగా నిర్ణయం తీసుకుంది.

కేబినెట్ సబ్ కమిటీకి చేసుకున్న దరఖాస్తులను సంబంధిత శాఖాధిపతులకు పంపించాల్సిందిగా జీఏడి అధికారులను క్యాబినెట్ సబ్ కమిటీ ఆదేశించింది. మిగతా దరఖాస్తులను వివిధ శాఖలకు పంపి వాటిని పరిశీలించిన అనంతరం తిరిగి క్యాబినెట్ సబ్ కమిటీ దృష్టికి తీసుకురావాలనీ, కమిటీ సమావేశంలో నిర్ణయించింది. క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి రఘునందన్‌రావు, రిటైర్డ్ ఐఏఎస్ శివశంకర్ పాల్గొన్నారు.



గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి

## ఉద్యోగ నోటిఫికేషన్లు ఎక్కడ?

### ఎనిమిది నెలలు గడిచిపోయాయి

### బిజెపి మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోగా రెండు లక్షల నోటిఫికేషన్లు భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో పేర్కొన్నారని, అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు అవుతుందని ఇప్పటికే నోటిఫికేషన్లు ఇవ్వడం లేదని మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగుల మీద వరాలు కురిపించారని, ఇప్పుడు వాటిని అమలు చేయడం లేదన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు రేవంత్‌రెడ్డి ప్రియాంకగాంధీని తీసుకువచ్చి యూత్ డిక్లరేషన్ ప్రకటింపజేశారని గుర్తు చేశారు. గ్రూప్ 1కి 1:100పిలుస్తామని చిక్కడపల్లి లైబ్రరీలో రేవంత్‌రెడ్డి చెప్పింది వాస్తవం కాదా అంటూ ప్రశ్నించారు. సిఎం రేవంత్‌రెడ్డికి పార్టీ ఫిరాయింపుల మీద ప్రేమ నిరుద్యోగుల విషయంలో లేదన్నారు.



మోహన్‌రెడ్డిని అభినందిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, షబ్బీర్‌అలీ, మధుయాష్కీగౌడ్ తదితరులు

## రాష్ట్ర సహకార యూనియన్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన మోహన్‌రెడ్డి

**హైదరాబాద్(సైఫాబాద్), జులై 11, ప్రభాతవార్త:** నిజామాబాద్ జల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ చైర్‌పర్సన్‌గా యూనియన్ కార్యాలయంలో పదవీబాధ్యతలు చేపట్టారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌ఆలీ, మంత్రి పొన్నం ప్రభాకర్, నిజామాబాద్ పార్లమెంట్ బాధ్యుడు జీవన్‌రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే భూపతిరెడ్డి, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్, ఎమ్మెల్యే భూపతిరెడ్డి, ఏఐసిసి పరిశీలకులు రోహిత్ చౌదరి, పార్లమెంట్ మాజీ సభ్యుడు మధుయాష్కిగౌడ్, వివిధ సంస్థల చైర్మన్‌లు ఈకవల్లి అనిల్, సిరిసిల్ల రాజయ్య, తహేర్‌బిన్ హందాన్, కాసుల బాలరాజు, మర గంగారెడ్డి తదితరులు నూతన చైర్‌పర్సన్ మోహన్ రెడ్డిని అభినందించారు. మోహన్‌రెడ్డి మాట్లాడుతూ తనని చైర్ పర్సన్‌గా నియమించిన సిఎం రేవంత్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నేతలు సుదర్శన్‌రెడ్డి, షబ్బీర్‌ఆలీ, జీవన్‌రెడ్డి, మహేష్‌కుమార్‌గౌడ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## గిరిజన కుటుంబంపై ప్రేమోన్మాది కత్తితో దాడి

### భార్యభర్తలు మృతి, కుమారుడి పరిస్థితి విషమం

**నర్సంపేట(చెన్నారావుపేట), జులై 11, ప్రభాతవార్త:** ఓ ప్రేమోన్మాది గిరిజన కుటుంబంపై జరిపిన రెప్పపాటు దాడిలో భార్యభర్తలు మృతిచెందగా కుమారుడు ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్న విషాదకర సంఘటన వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం పదహారుచింతల్ తండాలో జరిగింది. స్థానికుల కథనం మేరకు.. తండాకు చెందిన బానోతు సుగుణ(36), శ్రీనివాస్(42) దంపతులకు కూతురు దీపిక, కుమారుడు మదన్ ఉన్నారు. కాగా మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గుండెంగలోని అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటూ కిరాయి ఆటో నడుపుకునే మేకల నాగరాజు అలియాస్ బన్ని దీపికతో చనువుగా ఉండేవాడు. అయితే నిందితుడు నాగరాజు తల్లిదండ్రులకు తెలియకుండా 8 నెలల క్రితం దీపికను ప్రేమవివాహం చేసుకున్నాడు. యువతి తల్లిదండ్రులు ఈ పెళ్లిని ఒప్పుకోకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. కాగా పెద్దమనుషుల తీర్మానంతో దీపిక, నాగరాజు ఎవరిదారిన వారు వెళ్లిపోయారు. ప్రేమించి పెళ్లిచేసుకున్న యువతి తనకు దూరం చేశారంటూ కక్ష పెంచుకున్న నిందితుడు నాగరాజు బుధవారం అర్ధరాత్రి తండాకు చేరుకొని వేటకత్తితో దీపిక కుటుంబంపై విచక్షణరహితంగా దాడికి పాల్పడగా భార్యభర్తలు మృతి చెందగా కుమారుడు తీవ్రంగా గాయపడి హన్మకొండలో చికిత్స పొందుతున్నాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు పరారీలో ఉండగా వేటకత్తిని పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.



చైర్మన్‌గా పదవీబాధ్యతలను స్వీకరిస్తున్న అయిత ప్రకాష్‌రెడ్డి. చిత్రంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ తదితరులు

## రాష్ట్ర వాణిజ్య ప్రోత్సహక కార్పోరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రకాష్‌రెడ్డి

**హైదరాబాద్(సైఫాబాద్), జులై 11, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ భూపాల్ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర వాణిజ్య ప్రోత్సహక కార్పోరేషన్ చైర్మన్‌గా గురువారం బషీర్‌బాగ్‌లోని కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, పలువురు ఎమ్మెల్యే, చైర్మన్‌లు, కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రకాష్‌రెడ్డికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ తనకు ఈ చైర్మన్ పదవి కల్పించినందుకు రాష్ట్ర ముఖ్యమ ంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తదితరులకు ధన్యవాదాలు చెప్పారు. తనపై ఎంతో నమ్మకంతో ఈ పదవిని వారు అందించారని, ఈ పదవి ద్వారా ప్రజలకు అన్ని విధాల న్యాయం చేస్తానని, ప్రజల కోసం పాటుపడతానని చెప్పారు. 2002లో ఎంపిపిగా కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించిందని, జిల్లా అధ్యక్షుడిగా నియమించిందని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు కార్పోరేషన్ చైర్మన్‌గా నియమించిందన్నారు.

# కార్పొరేట్ ఆస్పత్రులు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి

## మెరుగైన వైద్య సేవల కోసం త్వరలో ప్రత్యేక కమిటీలు

## రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త :** కార్పొరేట్ ఆసుపత్రులు సామాజిక బాధ్యతతో ప్రజలకు వైద్య సేవలు అందించాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో నాణ్యత ప్రమాణాలు పెంచడానికి విశ్వసనీయత, పారదర్శకత, జవాబుదారీ తనంతో కూడిన సేవలు అందించదానికి త్వలో వేర్వేరు కమిటీలను నియమించ నున్నట్లు వెల్లడించారు. గురు వారం తెలంగాణ సచివాలయంలోని తన చాంబర్ లో కార్పొరేట్ ఆసుపత్రుల యాజ మాన్యాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా మంత్రి దామోదర మాట్లా డుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొం దించిన క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్‌ను సమర్థవంతంగా అమలు చేయలని కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యాలకు సూచించారు. హైదరాబాద్ నగరాన్ని మెడికల్ టూరిజం హబ్‌గా రూపొందిం చడానికి కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు తవ వంతు సహకారం అందించాలన్నారు. అలాగే, కార్పొరేట్ ఆసుపత్రులు ఎదుర్కొం టున్న సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లి వెంటనే పరిష్కరిం చేందుకు కృషి చేస్తామన్నారు. కొన్ని కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు వైద్యం పేరుతో వ్యాపా రాలు చేయడాన్ని మంత్రి ఉపేక్షించారు. సమావేశంలో ఆరోగ్య శ్రీ బకాయిలు త్వరగా విడుదల చేయాలని కార్పొరేట్ ఆసుపత్రుల యజమానులు చేసిన విజ్ఞప్తికి మంత్రి సానుకూలంగా స్పందించారు. 14 ఏళ్ల తరువాత ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అందిస్తున్న చికిత్సలకు రివిజన్ ఆఫ్ రేట్స్‌కు సవరణ చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా అసంఖ్యా కంగా నెలకొల్పుతున్న ఆసుపత్రుల ఆగడాలపై నిరంతరం నిఘా కొనసాగుతుం దన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో నాణ్యత ప్రమాణాలు పెంచడానికి, విశ్వసనీయత, పారదర్శకత, జవాబుదారీ తనంతో కూడిన సేవలను ప్రజలకు అందించ డానికి వేర్వేరు కమిటీలు నియమి స్తామన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో యజమానులు జనాభా ప్రాతిపదికన ఆసుపత్రులకు అనుమతులు ఇవ్వాలని మంత్రిని కోరారు. ఈ సమావేశంలో అపోలో, యశోద, కిమ్స్, కాంటినెంటల్, మెడికవర్ ఆసుపత్రుల యజమానులు, వివిధ కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి అమిత్‌షాతో గవర్నర్ సిపి రాధాకృష్ణన్ భేటీ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 11:** తెలంగాణ, జార్ఖండ్, పాండుచ్చేరి గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ గురువారం ఢిల్లీలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాను కలిశారు. తెలంగాణ, జార్ఖండ్, పాండుచ్చేరి రాష్ట్రాలలో జరుగుతున్న పరిణామాలు, ఇతర పలు అంశాలపై అమిత్ షాకు గవర్నర్ వివరించారు.

# ఫిన్‌టెక్ హబ్‌గా విశాఖి

- పేదరికం లేని సమాజం లక్ష్యం
- ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపగలిగే సంస్థ సిఐఐ
- సంస్థ ప్రతినిధులతో వర్చువల్‌గా సమావేశమైన ఎపి సిఎం చంద్రబాబు




**విశాఖపట్నం, జులై 11, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు విశాఖ పట్నంలో సిఐఐ ప్రతినిధులతో గురువారం వర్చువల్‌గా భేటీ అయ్యారు. రాష్ట్రంలోని వన రులు, అవకాశాల గురించి వివరిస్తూ సిఐఐ ప్రతినిధులతో సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని అందుకు ప్రభుత్వం తరు పున అవసరమైన సాయం చేస్తామని వెల్లడించారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించే క్రమంలో పరిశ్రమలకు మెరుగైన రాయితీలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. పేదరికం లేని సమాజ స్థాపనకు కృషిచేద్దామని పిలుపునిచ్చారు. సంస్కరణలు రాజకీయంగా నష్టం చేకూర్చినా ప్రజలకు మంచి చేస్తాయని కొన్ని ఘటనలను కూలంకషంగా సిఐఐ ప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా సిఐఐ ప్రతినిధులతో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏమన్నారంటే.. మిమ్మల్ని ఇలా కలుసుకోవడం సంతోషంగా ఉందని, నేను నాలుగోసారి ముఖ్యమంత్రిగా ఉన్నాను. 1995లో తొలిసారిగా నును ముఖ్య మంత్రి అయినప్పుడు సిఐఐ చిన్న సంస్థగా ఉండే దని, ఇప్పుడు అదే సిఐఐ పెద్దసంస్థ. ప్రపంచ వ్యాప్తంగా ప్రభావం చూపగలిగేసంస్థ అని కొనియా డారు. అప్పట్లో ప్రతి ఏడాది సిఐఐ కాన్ఫరెన్స్ నిర్వహించేవాళ్లం. అప్పుడుకనీస మౌలిక సదుపా యాలు కూడా లేని పరిస్థితిలో షెడ్డుల్లో, హోటల్‌లో కాన్ఫరెన్స్ నిర్వహించుకునే దుస్థితి. ప్రస్తుత పరిస్థితి చూస్తే సేవారంగం, పబ్లిక్ గవ ర్నెన్స్, ప్రైవేట్ గవర్నెన్స్, కార్పొరేట్ గవర్నెన్స్‌తో సహా ప్రతి రంగంలో ప్రపంచవ్యాప్తంగా భారతీ యులు రాణిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతీ ఒక్కరు భారతీయులను నమ్ముతారు. ఇదొక శుభ పరిణామం. మన భారతీయులుసైతం ఏ ప్రాంతం వారితోనైనా, ఏ ప్రాంతంతో అయినా ఇమడగలరు. ప్రపంచంలో ఇండియా నెంబర్1 లేదా నెంబర్ 2 స్థానంలో ఉండనుంది.

**విద్యుత్ సంస్కరణలకు కేరాఫ్ అడ్రస్ ఆంధ్రప్రదేశ్**

1998లోనే తొలిసారి విద్యుత్ రంగంలో సంస్కర ణలను తీసుకువచ్చింది ఆంధ్రప్రదేశ్ ప్రధానంగా ట్రాన్స్‌మిషన్, జనరేషన్, సంస్థలకు పంపిణి, దేశంలోనే తొలిసారిగా రెగు ల్యేటరీ కమిషన్ తీసుకొచ్చింది. ఆంద్రప్రదేశ్ ఒపెన్‌స్పెపాలసీ ద్వారా హైదరాబాద్ నుంచి దుబాయ్‌కి ఫస్ట్ ఎమిరేట్ ఫ్లైట్ తీసుకొచ్చాం. అదే సమయంలో తొలిసారి హైదారాబాద్‌లో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి నాందిపలికాం. ఆ తర్వాతే బెంగుళూరు, ముంబాయి మొదలైనవి చేపట్టాయి. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు ప్రైవేట్ సంస్థల రూపంలో జివికె సంస్థ వచ్చింది. ఆ సమయంలో టెలిక మ్యూనికేషన్ రంగంలో కేవలం వివిఎస్ ఎన్‌ఎల్, బిఎస్‌ఎన్‌ఎల్ ఉండేవని, నాటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయ్‌తో మాట్లాడి వాటి సేవలను రాష్ట్రానికి తీసుకొచ్చానని సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు.

**పేదలిక నిర్మూలనకు కృషిచేద్దాం:**

పబ్లిక్ పాలసీలను నేను బలంగా విశ్వసిస్తాను, ప్రస్తుతం ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ వచ్చింది. సంక్షేమం అనేది పేదరికాన్ని పారద్రోలే విధంగా ఉండాలి. ఆ దిశగా మనం ప్రయత్నంచేయాలి. పేదరికం పోగొట్టేందుకు మనం ఏదైనా చేద్దాం. ఆర్థిక సంస్కరణల తర్వాత ఈ రోజు మీ సమక్షంలో పబ్లిక్, ప్రైవేట్ పీపుల్స్ పార్ట్‌నర్‌షిప్ (పి4) పాలసీని ప్రవేశపెట్టబోతున్నాను. అందరూ బాగా పనిచేస్తున్నారు. పీపుల్ అంటే కేపిటల్ అని, ఇతర అంశాలన్నీ కేపిటల్‌కు అదనం అని వివరించారు. షార్ట్ మీడియం, లాంగ్ టర్మ్ ప్రణాళికలున్నాయి. ప్రభుత్వ కార్యక్రమాలు ఎలా నిర్వహిస్తే బాగుం టుందో మీరుచెప్పాలని, మీరు మాకు మార్గదర్శకత్వం అందించండి,అవకాశాలు సృష్టించుకుని ముందుకెళ్దాం. పేదరికం లేని దేశాన్ని ఎలా నిర్మించాలనే దాని గురించి ఆలోచిద్దాం. అధునాతన సాంకేతికతను వినియోగించుకుని క్షేత్రస్థాయి నుంచే ప్రణాళికను రచించి ముందుకు పోదాం. దేశానికి లేని ఆధార్ అనే వ్యవస్థ మనకు ఉంది.

**సిఐఐ సభ్యుల ప్రశ్నలకు సమాధానాలిచ్చిన సిఎంచంద్రబాబు:**

వ్యవసాయ రంగం అనేది చాలా ముఖ్యమైన అంశం. అధిక శాతం ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్న వారు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారు. అధునాతన వ్యవసాయ పద్దతులను, డ్రోన్ సాంకేతికతను వినియోగించు కుని పూర్తిస్థాయిలో ప్రగతిని సాధించలేకపోతు న్నారు. ఈ అంశంపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆక్వాకల్చర్, హార్టికల్చర్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్‌కి మంచి పేరుంది. ఫార్మా ప్రొడక్షన్, ఫుడ్‌ప్రోసెసింగ్‌రంగాలతో వీటిని అనుసంధానం చేయాలి. సులభతర వ్యవసాయం అనేది నా విధానం. ఇతర పరిశ్రమలు,రంగాలతో పోలిస్తే వ్యవసాయ రంగం అనేక సంక్షోభాలను ఎదుర్కొంటుంది.

# ప్రభుత్వాన్ని విమర్శిస్తే పోలీసులు అదుపులోకి తీసుకుంటారా?

## రాష్ట్ర డిజిపి జితేందర్‌కు మాజీమంత్రులు కెటిఆర్, హరీశ్‌రావు ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 11:** రాష్ట్రంలో యువత లక్ష్యంగా పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపై రాష్ట్ర యువతపై పోలీసులు వ్యవహరిస్తున్న తీరును తప్పుబట్టిన బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, బిఆర్‌ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. కెటిఆర్ ఎక్స్ వేదికగా డిజిపి జితేందర్‌కు పలు సూచనలు చేశారు. గత కొన్నేళ్లుగా తెలంగాణ పోలీసులు తమ వృత్తి పట్ల వ్యవహరించే ప్రొఫెషనలిజం తీరుకు మంచి పేరు ఉందని, అది పోకుండా వెంటనే కాపాడుకోవాలని సూచించారు.

అత్యుత్సాహం ప్రదర్శిస్తూ చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న కొంత మంది పోలీసులను అదుపు చేయాలన్న ఆయన ప్రభుత్వ పెద్దలను సంతృప్తి పరిచేందుకు కొంత మంది వ్యవహరిస్తున్న తీరు పోలీసుల పేరును పూర్తిగా చెడగొడుతుందని వ్యాఖ్యానించారు.

చట్ట వ్యతిరేకంగా వ్యవహరించకుండా పోలీసులు సంయమనం పాటించాలని కోరారు. సోషల్ మీడియాలో ప్రభుత్వాన్ని విమర్శిస్తే కూడా పోలీసులు అదుపులోకి తీసుకుంటున్నారని వాపోయారు. తొర్రూరు నియోజకవర్గంలో మాలోతు సురేష్‌బాబు అనే గిరిజన యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకిన క్రూరంగా హింసించారని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా వాట్సాప్‌లో పోటీ చేయడమే ఆయన చేసిన నేరమా అని ప్రశ్నించారు.

# గృహజ్యోతి సవరణలకు అవకాశం

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గృహ జ్యోతి పథకం కింద అర్హులైన గృహ విద్యుత్ వినయోగదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా అందిస్తున్నది. అయితే ఈ పథక లబ్ధిదారులు సమస్యలు, సవరణలు చేసుకునేందుకు దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ అవకాశం కల్పించింది. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఇల్లు మారడం, రేషన్ కార్డు, సర్వీస్ కరెంట్ కనెక్షన్ అనుసంధాన లోపాల వల్ల గృహజ్యోతి పథకం లబ్దిని పొందలేకపోతున్నారు. ఈ విషయంపై పలు వర్గాల నుంచి అందుకున్న అభ్యర్థనలను పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వం ప్రజా పాలన సేవ కేంద్రాల్లో(యుఎస్‌సి) విద్యుత్ కన్షెన్ నెంబరును సరిచేసుకునేందుకు వెసులు బాటు కల్పించింది. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా పర్యటనలో ఉన్న దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖీ నల్లగొండ రూరల్ మండల ప్రజాపరిషత్ కార్యాలంలో ఉన్న ప్రజా సేవ కేంద్రాన్ని సందర్శించి గృహజ్యోతి పథకం లబ్దిదారుల నమోదు విధానాన్ని పరిశీలించారు.

# ప్రమోషన్ తరువాత మిగిలిన ఖాళీలకు పదోన్నతులు కల్పించాలి

## పాఠశాల విద్య డైరెక్టర్‌కు ఎమ్మెల్సీ ఎవిఎన్ రెడ్డి విజ్ఞప్తి

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మొన్నటి వరకు జరిగిన పదోన్నతుల తరువాత మిగిలిపోయిన ఖాళీలకి వెంటనే పదోన్నతులు కల్పించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) రాష్ట్ర అధ్యక్షులు ఎం హన్మంతరావు గురువారం పాఠశాల విద్య డైరెక్టర్ ఈవీ నర్సింహారెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు.బదలీ అయినప్పటికీ ఇంకా చాలా మంది ఉపాధ్యాయులు రిలీవ్ కాలేదని.. కాబట్టి వారిని వెంటనే రిలీవ్ చేయాలని కోరారు.

ఒకవేళ ఆ పాఠశాలలకి ఉపాధ్యాయుల అవసరం ఉంటే వర్క్ అడ్జస్ట్మెంట్, విద్యా వాలంటీర్స్, మరల అదే పాఠశాలలో కొనసాగించే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. బదలీ అయిన ఉపాధ్యాయులు లాంగ్ స్టాండింగ్ కానివారు సబ్స్టిట్యూట్ లేక రిలీవ్ కాలేని వారు.. వారి నుంచి విల్లింగ్ లెటర్స్ తీసుకొని వారి పాత పాఠశాలలో కొనసాగించే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. వెబ్ కౌన్సెలింగ్‌లో ఒకే పేరుతో ఉన్న ఊరు పేర్లు ఉండటం వల్ల తప్పులు తొర్లినవి అట్టి అప్పీల్స్‌ను త్వరగా పరిష్కరించి తగు న్యాయం చేయాలని, ఎడిట్ ఆప్షన్స్ ఓపెనన కాకుండా చాలా మంది ఇబ్బంది పడ్డారని.. వాళ్లకు కూడా అవకాశం కల్పించాలని కోరారు. మ్యూచివల్ ద్వారా వచ్చిన వారిని మిగిలిన ఖాళీల్లో బదలీ చేయాలని డైరెక్టర్‌ని ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి కోరారు. మల్టీజోన్-1, 2లలో జీహెచ్‌ఎం పోస్టులకి మిగిలిన వాటితోపాటు పదవి విరమణ పొంది ఖాళీ అయిన వాటిని కలిపి పదోన్నతులు నిర్వహించాలని కోరారు. బదలీలలో సమస్యలు ఉన్న అప్పీల్స్ అన్నింటినీ పరిశీలించి న్యాయమైన వాటిని పరిష్కరిస్తామని డైరెక్టర్ హామీ ఇచ్చినట్టు నాయకులు తెలిపారు.

# నవాబ్ అలీజంగ్ తెలంగాణలో అద్భుత నిర్మాణాలకు ఆద్యుడు

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త :** నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహద్దూర్ అద్భుతమైన నిర్మాణాలకు తెలంగాణలో పురుడు పోశారని ఎస్సారెస్పీ సర్కిల్ ఇఇ చక్రపాణి అన్నారు. గురువారం శ్రీరాంసాగర్ ప్రాజెక్టు సర్కిల్ కార్యాలయంలో తెలంగాణ ఇంజనీర్స్ దినోత్సవం జరిగింది. చక్రపాణి మాట్లాడుతూ పోచంపాడును మొదట1945లో కుస్తాపూర్ గ్రామంలో రూపకల్పనచేసినమహానుబావుడు నవావ్ అలీ నవాజ్ జంగ్ అని కొనియాడారు. నిజామ్‌కాలంలో అద్భుతమైన నిర్మాణాలు మంచి క్వాలీటీతో కట్టబడినాయని చక్రపాణి అన్నారు. నేటికి అవిచెక్కుచెదరకుండాఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు లాల్‌సింగ్, గణేష్, గంగాభూషన్, రఘుపతి, అక్బరుద్దీన్, శ్రీనయన,రవి, మాణిక్యం, మాధురి,సారికలు పాల్గొని ఆయన చిత్రపటంకు పూల మాల వేసి నివాళులు అర్పించారు.

# వారంపాటు అమ్మ మాట అంగన్‌వాడీ బాట

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వారం రోజుల పాటు అమ్మ మాట, అంగన్వాడీ బాట కార్యక్రమాన్నినిర్వహించాలని సర్కార్ నిర్ణయించింది. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో వారం రోజుల పాటు దీని కింద అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నారు. దీనికి సంబంధించి అ శాఖ అధికారులు ఒక ప్రణాళికను రూపొందించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంఖ్యను పెంచేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో గ్రామాల్లో చిన్ని పిల్లలను గుర్తించి, వారిని అంగన్వాడీ కేంద్రాలకు పంపించేలా చర్యలు తీసుకోనున్నారు.

# గ్రూప్-4 మెరిట్ జాబితాలోని ఆర్థోపెడిక్ దివ్యాంగ అభ్యర్థులకు 16 నుంచి పరీక్షలు

## 26 ఉస్మానియా ఆస్పత్రిలో పరీక్షల నిర్వహణ

## షెడ్యూల్ ప్రకటించిన టిజిపిఎస్‌సి

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లోని 8039 గ్రూప్-4 పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన రాత పరీక్షల ఫలితాల అనంతరం సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం ఎంపికైన అభ్యర్థుల జాబితాను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీఎస్‌సీ) ప్రకటించింది. ఇందుకు సంబంధించిన మెరిట్ జాబితాలను ఇప్పటికే కమిషనన తన అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచగా.. వారిలో పర్సన్స్ విత్ డిసేబిలిటీ(పీడబ్ల్యూడీ)లోని ఆర్థోపెడిక్ హ్యాండీకేప్ (ఓహెచ్)లుగా ఉన్న వారికి ఈ నెల 16 నుంచి 26 పరీక్షలను నిర్వహించనున్నట్లు కమిషన్ కార్యదర్శి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో అభ్యర్థులకి ఆర్థోపెడిక్ హ్యాండీక్యాప్ పరీక్షలను నిర్వహించనున్నట్టు ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ నెల 16 నుంచి 26 వరకు ఏ రోజు ఎంత మంది అభ్యర్థులు పరీక్షలకి హాజరు కావాలనే వివరాలను కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్టు పేర్కొన్నారు. ఆయా తేదిల వారీగా అభ్యర్థులు పరీక్షలకి హాజరు కావాలని సూచించారు. ఓహెచ్ పరీక్షలకి హాజరయ్యే అభ్యర్థులు తమ గ్రూప్-4 హాల్ టికెట్స్‌తోపాటు.. కమిషన్ సూచించిన ఇతర సర్టిఫికెట్స్‌తో పరీక్షలకి హాజరు కావాలని సూచించారు. 8039 గ్రూప్-4 పోస్టుల భర్తీ కోసం 2022 డిసెంబర్ 1వ తేదిన నోటిఫికేషన్ నంబర్ 19-2022ను టీజీపీఎస్‌సీ జారీ చేసింది. జులై 2023లో పరీక్షను నిర్వహించిన విషయం తెలిసిందే.

# హైదరాబాద్‌లో మహిళల కోసం ఎలక్ట్రిక్ ఆటోడ్రైవింగ్ శిక్షణ

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** సామాజిక, అర్థికంగా వెనుకబడిన మహిళలను వివిధ రకాల వృత్తి శిక్షణలతో సమర్థులుగా మార్చే ఉద్దేశ్యంతో దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం అధ్వర్యంలో హైదరాబాద్‌లో ఉచిత ఎలక్ట్రిక్ అటో డ్రైవింగ్‌లో శిక్షణ ఇవ్వనుంది. ఈ మేరకు దీనికి సంబంధించి గురువారం ఒక ప్రకటనలో హైదరాబాద్‌లో 100కు పైగా మహిళలకు ఈ శిక్షణ ఇచ్చి వారికి జీవనోపాధి కల్పించాలని నిర్ణయించినట్లు వెల్లడించింది. 18 నుండి 45 సంవత్సరాల వయసు కలిగి, అధార్ కార్డ్ తప్పనిసరిగా ఉన్నవారు అర్హులని తెలిపింది. ఇక దీనికి పాఠశాల విద్య, డ్రైవింగ్‌లో అనుభవం అవసరం లేదని స్పష్టం చేసింది. ఇంటర్వ్యూల్లో ఎంపికైన వారికి 45 నుండి 60 రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొంది. అసక్తి కలిగిన మహిళలు మహిళ శిశు వికాస కేంద్రం మేనేజర్‌ను లేక కూకట్‌పల్లి ప్రాంగణంలోని టీమ్‌ను సంప్రదించవచ్చని తెలిపింది.

# మిజోరంలో పందులకు ఆఫ్రికన్ స్వైన్‌ఫీవర్

## వ్యాధి కారణంగా రూ.20 కోట్ల నష్టం



**ఐజ్వాల్, జులై 11:** మిజోరమ్‌లో పందుల పెంపకం దారులకు విపరీత నష్టాలు ఎదురవుతున్నాయి. ఆఫ్రికన్ స్వైన్‌ఫీవర్ కారణంగా మిజోరమ్ పందుల పెంపకం రైతులకు 20 కోట్లవరకూ నష్టం వాటిల్లింది. సుమారుగా 5430 పందులు చనిపోగా మరో 10,300 పందులను ఈ స్వైన్‌ఫీవర్‌కారణంగా చంపాల్సి వచ్చిందని పెంపకం దారులు వాపోతున్నారు.

పశుసంవర్థక శాఖ అధికారులు మాత్రం ఈ ఎఎస్ఎఫ్ ఇప్పటికీ కొనసాగుతోందని, ప్రతిరోజు కనీసం 100 పందులవరకూ చనిపోతున్నాయని, మరో 200 పందులను ఈ స్వైన్ ఫీవర్‌తోనే చంపేస్తున్నారని, రాష్ట్రంలో నిత్యకృత్యంగా మారిందని కానీ అనివార్యమని అధికారులు చెపుతున్నారు. ఆరుజిల్లాల్లోని 160 గ్రామాల్లో పందులు పెంచుతున్నారు. ఐజ్వా ల్, చంపాయ్, లుంగ్లేయి, సైతువాల్, ఖాజాల్, సెర్చిప్ జిల్లాల్లో ఎక్కువగా ఆఫ్రికన్ స్వైన్‌ఫీవర్ బారిన పడినట్లు తేల్చారు. మొత్తం 33,420 పందులు, పందిపిల్లలు ఈ వ్యాధిసోకి చనిపోయినట్లు వెల్లడించారు. 12800వరకూ పందులు, పందిపిల్లలు 2022లో చనిపోయాయని, 2023లో 1040 వరకూ చనిపోయినట్లు వెల్లడి అయింది. 2021 మార్చిలోనే మొట్టమొదటి ఆఫ్రికన్ స్వైన్‌ఫీవర్ నమోదయింది. ప్రతి ఏటా కూడా ఈ వైరస్ సోకుతున్నట్లు అధికారులు గుర్తించారు. పశుసంవర్థకశాఖ అధికారులు ఆరుజిల్లాల్లోని వివిధప్రాంతాలను ఈ వ్యాధి ప్రబలంగా ఉన్న ప్రాంతాలుగాప్రకటించారు. ఈ వైరస్ ఎక్కువ ఉన్నందున పందులు, పందిపిల్లలు, మాంసం సరఫరాను నిలిపివేసింది. పొరుగురాష్ట్రాలనుంచి దిగుమతిచేసుకోడాన్ని కూడా రాష్ట్రప్రభుత్వం నిషేధించింది. ఈ వ్యాధి బారినపడి పందులు చనిపోవడంతో కొందరురైతులకు ప్రభుత్వం పరిహారం కూడా మంజూరుచేసింది. పొరుగుననే ఉన్న మైన్మార్, బంగ్లాదేశ్, రాష్ట్రానికి సరిహద్దుల్లో ఉన్న రాష్ట్రాలనుంచి పందులు, పందిపిల్లలు దిగుమతిచేసుకోవడం, పోర్క్‌ను కొనుగోలుచేయడం వల్లనే వ్యాధి ప్రబలిందని చెపుతున్నారు. మైన్మార్‌తో మిజోరమ్‌కు 510 కిలోమీటర్ల సరిహద్దు ఉంటే బంగ్లాదేశ్‌తో 318 కిలోమీటర్ల సరిహద్దు ఉంది. పందిమాంసానికి ఈప్రాంతంలో విపరీతమైన డిమాండ్ ఉంటుంది. ఏటా ఈ రాష్ట్రాల్లో ఎనిమిది వేలనుంచి పదివేల కోట్ల వరకూ ఈశాన్యప్రాంతంలో బిజినెస్ టర్నోవర్ ఉంటుంది. అస్సాంఎక్కువగా సరఫరాచేస్తున్నట్లు తేలింది.

# రైతుబంధుపై ప్రభుత్వం కీలక నోటీసు

## రూ.16 లక్షలు తిరిగి ఇవ్వాలని ఓ రైతుకు ఆదేశాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 11:** రైతుబంధుకు సంబంధించిన తెలంగాణ ప్రభుత్వం సంచలన ఆదేశాలు జారీ చేసింది. వ్యవసాయేతర భూమిపై తీసుకున్న రైతుబంధు నిధులను వెనక్కి ఇవ్వాలని ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. మెద్చల్‌జిల్లా ఘట్‌కేసర్ మండలం పోచారం రైతు యాదగిరిరెడ్డికి నోటీసులు జారీ చేసింది. వెంచర్లపై రైతుబంధు తీసుకున్నందున... ఆ మొత్తం సొమ్ము రికవరీకి ఆదేశాలు ఇచ్చింది. అతను తీసుకున్న రూ.16లక్షలను తిరిగి చెల్లించాలని నోటీసుల్లో పేర్కొంది. యాదగిరిరెడ్డి గతంలో 33 ఎకరాల భూమిని ప్లాట్లుగా చేసి విక్రయించినట్లు గుర్తించింది. ప్లాట్లుగా విక్రయించిన ఆ భూమిపై రైతుబంధు పేరిట అతను రూ.16లక్షలు పొందినట్లు ప్రభుత్వం గుర్తించింది. వ్యవసాయేతర భూములకు రైతుబంధు తీసుకున్న లబ్దిదారుల నుంచి సొమ్మును రికవరీకి చర్యలను ప్రభుత్వం ప్రారంభించింది.

# నియమావళి ఉల్లంఘన కేసులో జయప్రదకు ఊరట



**లక్నో, జులై 11:** మాజీ ఎంపి సినీనటిజయప్రదకు కోర్టులో ఊరట లభించింది. ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు సంబంధించిన కేసులో ఆమెను ఉత్తరప్రదేశ్‌కోర్టు నిర్దోషిగా ప్రకటించింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఆమె ఉత్తరప్రదేశ్‌లోని రామ్‌పూర్ స్థానం నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసారు. సమాజ్‌వాది పార్టీకి చెందిన ఆజాంఖాన్ చేతిలో ఓటమిని చవిచూసారు. చఅయితే ప్రచారసమయంలో ప్రత్యర్థి ఆజంఖాన్‌పై అనుచిత వ్యాఖ్యలుచేసి ఎన్నికల కోడ్ ఉల్లంఘించారంటూ ఆమె పై పోలీసులు కేసు పెట్టారు. విచారణచేసిన ప్రజాప్రతినిధుల న్యాయస్థానం గురువారం ఆమెను నిర్దోషిగాప్రకటించినట్లు సీనియర్ న్యాయవాది అమర్‌నాథ్ తివారి వెల్లడించారు న్యాయమూర్తి తుదితీర్పు వెలువరించిన సమయంలో ఆమె కోర్టులోనే ఉన్నారు. అనంతరం మీడియాతోమాట్లాడుతూ రామ్‌పూర్‌నుంచే తాను రెండుసార్లు ఎంపిగా ఎన్నికయ్యానన్నారు. ఎప్పుడూ ఇక్కడే ఉంటానని, తానెప్పుడూ తప్పుడు వ్యాఖ్యలుచేయలేదన్నారు. 2004, 2009లో సమాజ్‌వాదిపార్టీ టికెట్‌పై రాంపూర్‌నుంచి జయప్రద లోక్‌సభ ఎన్నికల్లో గెలిచారు.

# సినిమావారిపై అసభ్యకర పోస్టులు పెడితే చర్యలు

## మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు మంచు విష్ణు

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త:** సినిమా వాళ్లపై అసభ్యకర పోస్టులు పెడితే చర్యలు తీసుకుంటామని మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు మంచు విష్ణువర్ధన్ హెచ్చరించారు. ఈమేరకు గురువారం అయన మాట్లాడుతూ ప్రస్తుతం తెలుగు సినిమా పరిశ్రమ ఎంతో పవర్ ఫుల్‌గా ఎదుగుతోందని, ఇది అంతర్జాతీయ సినీ మేకర్స్‌కు కూడా తెలుసునని చెప్పారు. అయితే అంతే వేగంగా సినిమా వాళ్లపై అసభ్యకర వీడియోలు, ఫొటోలు పోస్ట్ చేస్తున్న సోషల్ మీడియా యూట్యూబర్స్ కూడా అంతే వేగంగా ఎదుగుతున్నారన్నారు.

తెలుగు వాళ్లంటే చాలా పద్ధతిగా ఉంటారని ప్రపంచ వ్యాప్తంగా అనుకుంటారని, కానీ ఈ మధ్య కాలంలో ప్రధానంగా తెలుగు సోషల్ మీడియాలో అసభ్యకరంగా ప్రవర్తించడం వల్ల మొత్తం తెలుగు వాళ్లందరినీ ఇలా ఎందుకు చేస్తున్నారనే అనేకునే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఇటువంటి వీడియోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేసే వారిపై సైబర్ సెక్యూరిటీ సెల్‌కి ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో ఇలాంటి తప్పుడు వార్తలు, అసభ్యకరమైన వీడియోలు చేసే వారు ఇంతకు ముందు చేసినవన్నింటినీ 48 గంటల్లో వాటిని తొలగించాలని లేకపోయినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీల నిరసన

**హైదరాబాద్, జులై 11, ప్రభాతవార్త :** తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు ఆందోళనలు నిర్వహించారు. కేంద్ర సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు దేశ వ్యాప్త ఆందోళనలో భాగంగా గురువారం రాష్ట్రంలోని అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు ఉమ్మడి జిల్లాల వారీగా ధర్నాలు, నిరసన కార్యక్రమాలను చేశారు. ర్యాలీలు నిర్వహించి కేంద్ర ప్రభుత్వ విధానాలను విమర్శించారు. ప్రధానంగా ఐసీడీఎస్‌లను ప్రవేటు పరం చేయాలనే కేంద్ర ప్రభుత్వ విధానాలను ఉపసంహరించుకోవాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, బడ్జెట్‌లో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు కేటాయింపులు పెంచాలని, వారిని ప్రభుతవ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.


# ఆర్థిక శాఖపై 18న శ్వేతపత్రం

## ఎపికి రూ. 14 లక్షల కోట్ల రుణభారం

**విజయవాడ. జులై11, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రస్తుత ఫైనాన్షియల్ స్టేటస్‌పై ఈ నెల 18న ఆర్దికశాఖ శ్వేత పత్రం విడుదల చేయ నునది. ఇందుకు సంబంధించి సిఎం చంద్రబాబునాయుడు కీలక సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు.రాష్ట్రానికి వస్తున్న రాబడులు కన్నా అధికంగా రుణాలు ఉండటం, దాదాపు అన్ని ప్రభుత్వరంగాలు ఆర్దికలోటు ఉండటాన్ని అధికారులు ఈ సమావేశాల్లో సిఎం చంద్రబాబుకు వివరిస్తున్నారు.నిన్న నిర్వహించిన సమావేశంలో రాష్ట్రం రూ.14లక్షల కోట్లు రుణభారంతో ఉన్నట్లు గుర్తించారు.శ్వేత పత్రం విడుదలకు ఈ రుణాలు ఏయే రంగాల్లో చేసారు. సంక్షేమ,అభివృద్ధి రంగాల్లో ఆర్దికంగా ఎంత వినియోగించారు.

# 'తంగలాన్' సినిమా ట్రైలర్ విడుదల

చియాన్ విక్రమ్ నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ మూవీ 'తంగలాన్'. ఈ చిత్రాన్ని దర్శకుడు పా రంజిత్ రూపొందిస్తున్నారు. నీలమ్ ప్రొడక్షన్స్‌తో కలిసి స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. 'తంగలాన్' సినిమాలో పార్వతీ తరువోతు, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో యధార్థ ఘటనల ఆధారంగా ఈ సినిమా రూపొందింది. తంగలాన్ సినిమా త్వరలోనే వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ట్రైలర్ రిలీజ్ చేశారు. తంగలాన్ సినిమా ట్రైలర్ ఎలా



ఉందో చూస్తే బ్రిటీష్ పాలన కాలంలో కర్ణాటక లోని కోలార్ గోల్డ్ ఫీల్డ్స్‌లో బంగారం కోసం వేట మొదలు పెడతారు బ్రిటీష్ అధికారులు. స్థానిక తెగల వారిని బంగారం వెలికి తీసేందుకు పనిలో పెట్టుకుంటారు. ఒక తెగ నాయకుడిగా విక్రమ్‌ను చూపించారు. ఈ బంగారం వేటలో రెండు తెగల మధ్య పోరు మొదలవుతుంది. తన వారిని కాపాడుకునేందుకు ఎంతటి సాహసానికైనా వెనకడుగు వేయని నాయకుడిగా విక్రమ్ చూపించిన భావోద్వేగాలు ఆకట్టుకుంటున్నాయి. విక్రమ్ బ్లాక్ పాంథర్‌తో చేసిన ఫైట్స్ కూడా ప్రత్యేకఆకర్షణగా నిలిచాయి. చరిత్రలోని వాస్తవ ఘట్టాలను దర్శకుడు పా రంజిత్ తన సినిమాటిక్ యూనివర్స్‌లో ఆసక్తికరంగా తెరకెక్కించినట్లు తంగలాన్ ట్రైలర్‌తో తెలుస్తోంది. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించేందుకు త్వరలోనే తంగలాన్ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. నటీనటులు: చియాన్ విక్రమ్, మాళవిక మోహనన్, పార్వతి తిరువోతు, పశుపతి, హరికృష్ణన్, అన్బు దురై తదితరులు. సంగీతం: జివి ప్రకాష్ కుమార్, ఆర్ట్: ఎస్ఎస్ మూర్తి, ఎడిటింగ్: ఆర్కే సెల్వ, స్టంట్స్: స్టన్నర్‌సామ్, పిఆర్‌ఒ:జిఎస్‌కెమీడియా, బ్యానర్స్: స్టూడియో గ్రీన్,నీలమ్ ప్రొడక్షన్స్,నిర్మాత: కేఈ జ్ఞానవేల్‌రాజా, దర్శకత్వం: పా రంజిత్.

# 'ఇండియా ఫైల్స్' ఆడియో వేడుక

మనదేశంలోనే కల్చరల్ డిఎన్ఎ మీద తెరకెక్కుతున్న తొలి సినిమా ఇదే. ప్రముఖ రాజకీయ నాయకుడు అద్దంకి దయాకర్ ముఖ్య పాత్రలో నటిస్తుండగా, ఇంద్రజ, సుమన్, శుభలేక సుధాకర్, సితార, మక్రంద్ దేశ్ పాండే, రవి ప్రకాష్, హిమజ, జీవన్‌కుమార్, సహస్ర వంటి తదితరులు నటిస్తుండగా, ఆస్కార్ అవార్డు విజేత ఎంఎం కీరవాణి ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. కాగా ఈ సినిమా ఆడియో వేడుకను హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫి మినిస్టర్ కోమటిరెడ్డి వెంకట రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిత్ర యూనిట్‌ని అభినందించి, తన బెస్ట్ విషెస్ తెలియచేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ తాను సినిమాటోగ్రఫీ మినిస్టర్ అయిన దగ్గరనుంచి కొంతమంది హీరోలు, దర్శకులు సినిమా ఫంక్షన్‌లకి పిలిచినప్పటికీ సమయం లేకపోవడం వల్ల అటెండ్ కాలేకపోయాను అని అన్నారు. కానీ మా అద్దంకి దయాకర్ వచ్చి 10వ తేదీ నువ్వు ప్రసాద్ ల్యాబ్‌కి రావాలి అని చెప్పగానే ఒకే అని చెప్పా. కీరవాణి కూడా వస్తున్నారు అని చెప్పగానే ఇంకా సంతోషించాం అని అన్నారు. ప్రముఖ హీరో సుమన్ తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ప్రజాగాయకుడు గద్దర్ అన్న కుమార్తె వెన్నలతో తన ఆప్యాయతను పంచుకొని గద్దర్ గారి పోరాట పటిమ గురించి కొనియాడారు. ప్రముఖ లిరిసిస్ట్ చంద్రబోస్ అండ్ సుచిత్ర చంద్రబోస్ గారి గురించి కొనియాడారు. సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి మాట్లాడుతూ,బొమ్మకు క్రియేషన్స్ వారి స్టూడియో విశేషాల గురించి చర్చించారు. తిరిగి చూడు పాట యొక్క గొప్పదనాన్ని, గద్దర్‌తో తన పరిచయం, సినిమాలో తనకి కలిగిన సరదా అనుభవాల గురించి మాట్లాడారు. చిత్ర కథానాయకుడు డాక్టర్ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ, నేను ఈ సినిమాకు హీరో చేయడానికి అవకాశం కల్పించిన బొమ్మకు మురళికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నా అని అన్నారు. హీరో సుమన్ మాట్లాడుతూ, తనకు తెలిసి సినిమా ఇండస్ట్రీలో కేవలం సినిమా కోసమే బతికిన ఏకైన హీరో కమల్ హాసన్ అని, ఆయన సంపాదించిన డబ్బు




అంతా కేవలం సినిమాలు చిత్రీకరించడం కోసమే ఖర్చు పెట్టేవారు అని అన్నారు. ఆ తర్వాత రామోజీ రావు అండ్ ఆ తర్వాత బొమ్మకు మురళి సినిమా కోసమే బతుకుతున్నారు. ఈసినిమాలో తనకు మురళి చాలా డిఫరెంట్‌రోల్ ఇచ్చినందుకు థాంక్స్ అన్నారు. గీత రచయిత మౌనశ్రీ మల్లిక్ మాట్లాడుతూ, తాను సీరియల్స్‌లలో 700లకుపైగా పాటలు రాసానని, అయితే తన జీవితంలో గుర్తుండిపోయే ఘట్టాలు గురించి మాట్లాడుకుంటే ఒకటి తన పాటను ఎస్‌పి బాలసుబ్రమణ్యం పాడడం, మరొకటి ఇప్పుడు తన రాసిన పాటను ఎంఎం కీరవాణి పాడడం వల్ల తన జన్మ చరితార్థం అయినట్లు తను భావిస్తున్నాను అన్నారు. గద్దర్ కూతురు వెన్నల మాట్లాడుతూ, ఇండియా ఫైల్స్ అనేది సినిమా కాదు, ఇది మన జీవితం అని కొనియాడారు.

# ధనుష్, సన్‌పిక్చర్స్ రాయన్‌కు 'ఎ' సెన్సార్ సర్టిఫికేట్



నేషనల్ అవార్డ్ విన్నింగ్ సూపర్ స్టార్ ధనుష్ యాక్టర్‌గా తన 50మైల్ స్టోన్‌మూవీకి దర్శకత్వం వహిస్తున్నారు. సన్‌పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో సందీప్ కిషన్, కాళిదాస్ జయరామ్ ఇతరలీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. తాజాగా రాయన్ చిత్రం సెన్సార్ పూర్తి చేసుకుంది.

సెన్సార్ బోర్డ్ సినిమాకి ఎ సర్టిఫికేట్ ఇచ్చింది. హై యాక్షన్ ఎక్కువగా ఉండే సినిమా రన్‌టైమ్ 2:25 గంటలుగా లాక్ చేశారు. దాదాపు రెండు వారాల్లో సినిమా విడుదల కానున్నందున మేకర్స్ ప్రమోషన్స్‌లో దూకుడు పెంచనున్నారు. అపర్ణ బాలమురుగన్, ఎస్‌జె సూర్య, సెల్వరాఘవన్, దుషార విజయన్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ఆస్కార్ విన్నింగ్ కంపోజర్ ఎఆర్ రెహమాన్ సంగీతం అందించారు. మొదటి రెండు పాటలు సూపర్ హిట్ అయ్యాయి. ఓం ప్రకాష్ డిఓపిగా పని చేస్తున్నారు. ప్రసన్న జికె ఎడిటర్ కాగా, జాకీ ప్రొడక్షన్ డిజైనర్‌గా, పీటర్ హెయిన్ యాక్షన్ కొరియోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. జులై 26న రాయన్ ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# 'బహిష్కరణ' ట్రైలర్ లాంచ్

యాభైకి పైగా చిత్రాల్లో హీరోయిన్‌గా, విలక్షణ పాత్రల్లో మెప్పించిన నటి అంజలి, తాజాగా ప్రధాన పాత్రలో జీ5, పిక్సల్ పిక్చర్స్ ఇండియా బ్యానర్స్‌పై రూపొందుతోన్న వెబ్ సిరీస్ 'బహిష్కరణ'. ముఖేశ్ ప్రజాపతి ఈ సిరీస్‌ను తెరకెక్కిస్తున్నారు. విలేజ్ రివేంజ్ డ్రామా జోనర్‌లో రూపొందుతోన్న ఈ సిరీస్‌లో 6 ఎపిసోడ్స్ ఉంటాయి. ఈ వెబ్ సిరీస్ జులై 19 నుంచి జీ5లో స్ట్రీమింగ్ కానుంది. తాజాగా ఈ సిరీస్ ట్రైలర్‌ను టాలీవుడ్ కింగ్ నాగార్జున విడుదల చేశారు. అంజలి పాత్రను గమనిసేనత, ఓ వైపు ప్రేమ కురిపిస్తూనే మరోవైపు ఆగ్రహావేశంతో ఊగిపోయే ఆమె పాత్రను చూస్తుంటే ఆమె పోషించిన పాత్రలోని భావోద్వేగాలు ఎంత లోతుల్లో ఉన్నాయో అర్థమవుతుంది. శ్రీతేజ్, అనన్య నాగళ్ల పాత్రలతో పాటు ఊరి పెద్ద పాత్రలో రవీంద్రన్ విజయ్‌ను చూడొచ్చు. ప్రశాంతంగా ఉండే ఆ పల్లెటూరుకి అమ్మాయి ఎందుకు వచ్చింది, ఆమెకు అక్కడ ఎదురైన పరిస్థితులేంటి? ఆమె ఎవరిపై ప్రతీకాం తీర్చుకోవాలనుకుంది? అనే విషయాలు తెలియాలంటే జులై 19న జీ5లో స్ట్రీమింగ్ కానున్న బహిష్కరణ సిరీస్ చూడాల్సిందే. ట్రైలర్‌లో ప్రతి విజువల్, ప్రతి మాటా సిరీస్ గురించి లోతుగా ఏదో చెప్పే ప్రయత్నం చేస్తూనే ఉంది. ఆద్యంతం ఉత్కంఠభరితంగా కట్ చేశారు ట్రైలర్‌ని. ఈ సిరీస్‌కు ప్రసన్న కుమార్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, సిద్ధార్థ్ సదాశివుని సంగీతాన్ని సమకూరుస్తున్నారు. రవితేజ గిరిజాల ఎడిటర్‌గా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. భారతదేశంలో అతిపెద్ద ఓటీటీ మాధ్యమం జీ5. పలు భాషల్లో వైవిధ్యమైన సినిమాలు, సిరీస్‌లతో ప్రేక్షకులకు అపరిమితమైన వినోదాన్ని అందిస్తోంది. ఇదే క్రమంలో 'బహిష్కరణ' వంటి డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ఆడియెన్స్‌ను త్వరలోనే అలరించనుంది. నటీనటులు: అంజలి, రవీంద్ర విజయ్, శ్రీతేజ్, అనన్య నాగళ్ల, షణ్ముక్, చైతన్య సాగిరాజు, మహ్మద్ బాషా, బేబీ చైత్ర తదితరులు. సాంకేతిక వర్గం: నిర్మాణ సంస్థ: ఫిక్సల్ పిక్చర్స్ ఇండియా, నిర్మాత: ప్రశాంతి మలిశెట్టి, రైటర్-డైరెక్టర్: ముఖేష్ ప్రజాపతి, డైరెక్టర్ ఆఫ్ సినిమాటోగ్రఫీ: ప్రసన్న కుమార్, సంగీతం: సిద్ధార్థ్ సదాశివుని, ఎడిటర్: రవితేజ గిరిజాల, కాస్ట్యూమ్ డిజైనర్: అనూష పుంజాల, ఆర్ట్ డైరెక్టర్: ప్రియం క్రాంతి, కో-రైటర్: వంశీ కృష్ణ పొడపటి, డైలాగ్ రైటర్: శ్యామ్ చెన్ను, కో-డైరెక్టర్: రమేష్ బోనం, అసోసియేట్ డైరెక్టర్: ఆదిత్య ఆకురాతి, పి.ఆర్.ఒ.: బియాండ్ మీడియా తదితరులు.





జాన్వీ కపూర్ నయా లుక్

# 'క' టైటిల్ అనౌన్స్‌మెంట్

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం భారీ పీరియాడిక్ థ్రిల్లర్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ సినిమాకు 'క' అనే ఇంట్రెస్టింగ్ టైటిల్ అనౌన్స్‌మెంట్ చేశారు. టైటిల్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో కిరణ్ అబ్బవరం మేకోవర్ ఆకస్తి కలిగిస్తోంది. ఈ సినిమాను శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో బ్యానర్‌పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో నిర్మిస్తున్నారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ విలేజ్ బ్యాక్ డ్రాప్ యాక్షన్ థ్రిల్లర్ కథతో రూపొందిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. త్వరలో 'క' సినిమాను తెలుగుతోపాటు తమిళ, మలయాళ, కన్నడలో గ్రాండ్‌థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకురాబోతున్నారు. నటీనటులు: కిరణ్ అబ్బవరం, ఆర్ట్: సుధీర్ మాచర్ల, సినిమాటోగ్రఫీ: విశ్వాస్‌డానియేల్, మ్యూజిక్: సామ్ సిఎస్, పిఆర్‌ఒ: జిఎస్‌కె మీడియా, బ్యానర్: శ్రీచక్రాస్ ఎంటర్‌టైన్ మెంట్స్, నిర్మాత: చింతాగోపాల కృష్ణ రెడ్డి.



# 'ద బర్త్‌డే బాయ్' ట్రైలర్ రిలీజ్

కంటెంట్ ఈజ్ కింగ్ అని ఇప్పటి వరకు ఎన్నో సినిమాలు నిరూపించాయి. కథ, కథనాలు బాగుంటే కొత్త నటీనటులు సినిమాలు అయినా మన తెలుగు ప్రేక్షకులు సూపర్‌హిట్ చేస్తారు. ఆ కోవలోనే స్ట్రాంగ్ కంటెంట్‌తో రాబోతున్న చిత్రం 'ద బర్త్‌డే బాయ్'. రవికృష్ణ, సమీర్ మళ్లా, రాజీవ్‌కనకాల ముఖ్యపాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో పలువురు నూతన నటీనటులు నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని బొమ్మ బొరుసా పతాకంపై ఐ.భరత్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి విస్కి దర్శకుడు. జులై 19న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల విడుదల చేసిన ఈ చిత్రం టైటిల్ గ్లింప్స్‌కు, టీజర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. కాగా ఈ చిత్రం ట్రైలర్ విడుదల వేడుక హైదరాబాద్‌లో వినూత్నంగా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జబర్దస్త్ ఫేం రోహిణి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ, యధార్థ సంఘటనల ఆధారంగా ఈ చిత్ర కథ రాసుకున్నాను. నా జీవితంలో తొమ్మిది సంవత్సరాల క్రితం జరిగిన ఓ సంఘటనకు కథ రూపం ఇది. ఈ సినిమా నచ్చితే ఇద్దరికి చెప్పండి. నచ్చకపోతే పది మందికి చెప్పండి. నా అసలు పేరును, నా ఫేస్‌ను సినిమా విడుదలైన తర్వాత రివీల్ చేస్తాను. తప్పకుండా చిత్రం అందరికీ నచ్చుతుందన్నారు. నిర్మాత ఐ.భరత్ మాట్లాడుతూ, ఇదొక కామెడీ డ్రామా. చిత్రంలోని ప్రతి పాత్ర ఎంటర్‌టైన్ చేస్తుంది. ప్రతి పాత్ర, ప్రతి సన్నివేశం కొత్తగా ఉంటుంది. ఎం.ఎస్ చదవడానికి విదేశాలకు వెళ్లినప్పుడు ఐదుగురు చిన్ననాటి స్నేహితులకు జరిగిన సంఘటన ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించామన్నారు. నటుడు రవికృష్ణ మాట్లాడుతూ సినిమా అంటే పిచ్చి ఉన్న టీమ్‌తో నటించినందుకు ఆనందంగా ఉంది. ఈ సినిమా కోసం అందరూ ఎంతో కష్టపడ్డారు. తప్పకుండా సినిమా అందరికీ కొత్త అనుభూతిని పంచుతుంది అన్నారు. ఈ చిత్రంలో తను నటించకపోయినా, సినిమా కోసం ఈ టీమ్ కష్టాన్ని చూసి వాళ్లకు ప్రమోషన్ సహాయం చేస్తున్నానని రోహిణి తెలిపారు. రవికృష్ణ, సమీర్ మళ్లా, రాజీవ్‌కనకాల, ప్రమోదిని, వాకా మని, రాజా అశోక్, వెంకటేశ్, సాయి అరుణ్, రాహుల్ తదితరులు ముఖ్యపాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి నిర్మాత: ఐ.భరత్, డిఓపి: సంకీర్త్ రాహుల్, సంగీతం: ప్రశాంత్ శ్రీనివాస్, ప్రొడక్షన్ డిజైనర్: ఎఆర్ వంశీ. జి, ఎడిటర్: నరేష్ ఆడుపా, సింక్ సౌండ్ డిజైన్: వెంకట్ రెడ్డి, డిజిటల్ మార్కెటింగ్: ఫస్ట్ షో, పిఆర్‌ఓ: ఏలూరు శ్రీను, మడూరి మధు తదితరులు.




# 'మిస్టర్ బచ్చన్' ఫస్ట్ సింగిల్ సితార్

డైరెక్టర్ హరీషన శంకర్‌కు మ్యూజిక్‌లో మంచి టేస్ట్ ఉంది. ఆయన సినిమాలు థియేటర్లలో విడుదలకు ముందే మ్యూజికల్‌గా హిట్ అయ్యాయి. మాస్ మహారాజా రవితేజతో ప్రస్తుతం హరీష్ శంకర్ చేస్తున్న మిస్టర్ బచ్చన్ కూడా డిఫరెంట్ జానర్‌లతో కూడిన ఆల్బమ్, ప్రోమోతో అదరగొట్టిన తర్వాత, మేకర్స్ ఫస్ట్ సింగిల్-సితార్ లిరికల్ వీడియోని రిలీజ్‌చేశారు. సుబ్రమణ్యం ఫర్ సేల్, గద్దలకొండ గణేషన తర్వాత మిక్కీ జె మేయర్ మళ్లీ హరీష్ శంకర్‌తో జతకట్టారు. ఈ పాల సితార్ సౌండ్స్‌తో ప్రారంభమవుతుంది. ఇది మ్యాజిక్ బీట్‌లతో కూడిన కంప్లీట్ క్లాసికల్ నెంబర్. కెవ్వు కేక, అస్మైక యోగ అనే రెండు చార్ట్‌బస్టర్‌ల తర్వాత, హరీష్, లిరిక్ రైటర్ సాహితీ రీయూనిట్‌లో వచ్చిన ఈ పాట మెస్మరైజింగ్ లిరిక్స్‌తో ఆకట్టుకుంది. ట్రాక్‌కి అందించిన పదాలు జెమ్స్, సాకేత్ కొమండూరి, సమీర భరద్వాజ్ వోకల్స్ అద్భుతంగా ఉన్నాయి. అలాగే చారులత మణి క్లాసిక్ రాగం ట్రూలీ క్లాసికల్. బ్యాక్ పాకెట్, హిప్ మూవ్‌లు ఎలిగెంట్‌గా ఉన్నాయి. రవితేజ స్టైలిష్ ఎటైర్‌లో యంగ్ అండ్ డాషింగ్‌గా కనిపించారు. భాగ్యశ్రీ బోర్స్ గ్లామరస్ దివాలా ఆకట్టుకుంది. వీరిద్దరూ ఆకట్టుకునే కెమిస్ట్రీని పంచుకున్నారు. రవితేజ డ్యాన్స్ మూమెంట్స్ ఎక్స్‌లెంట్‌గా ఉండగా, భాగ్యశ్రీ తన ఎలిగెంట్ మూమెంట్స్‌తో మెస్మరైజ్ చేసింది. శేఖర్ మాస్టర్ తన అద్భుతమైన కొరియోగ్రఫీతో విజువల్స్‌కి మరింత ఎలిగెన్స్ తీసుకొచ్చారు. అయాంకా బోస్ విజువల్స్ చాలా ఎనర్జిటిక్ అండ్ బ్యుటీఫుల్‌గా ఉన్నాయి. ఈ సినిమాలో జగపతి బాబు, సచిన్ ఖేడేకర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వప్రసాద్ ఈ ప్రాజెక్ట్‌ని గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. నామ్‌తో సునా హోగా అనేది సినిమా ట్యాగ్ లైన్. ఆర్ట్ డైరెక్టర్ బ్రహ్మ కడలి కాగ, ఎడిటర్ ఉజ్వల్ కులకర్ణి. త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీని అనౌన్స్ చేయనున్నారు మేకర్స్. తారాగణం: రవితేజ. భాగ్యక్ష బోర్సే, జగపతి బాబు, సచిన్ ఖేడేకర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వప్రసాద్ ఈ ప్రాజెక్ట్‌ని గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. నామ్‌తో సునా హోగా అనేది సినిమా ట్యాగ్‌లైన్. ఆర్ట్ డైరెక్టర్ బ్రహ్మ కడలి కాగా, ఎడిటర్ ఉజ్వల్ కులకర్ణి. త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీని అనౌన్స్ చేయనున్నారు మేకర్స్. తారాగణం: రవితేజ, భాగ్యశ్రీ బోర్సే, జగపతి బాబు, సచిన్ ఖేడేకర్.



# ఎపిక్ యాక్షన్ మూవీ' కన్నప్ప'

డైనమిక్ స్టార్ విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' మీదున్న అంచనాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. కన్నప్ప టీజర్ అన్ని వర్గాల ఆడియెన్స్‌ను ఆకట్టుకుంది. ఇక తాజాగా విష్ణు తన కన్నప్ప సినిమాలో భాగంగా వాడిన విల్లు విశిష్టతను గురించి చెప్పుకొచ్చారు. కన్నప్పలో తిన్నడు వాడిన విల్లు కేవలం ఆయుధం మాత్రమే కాదు. ఆ ధనస్సు ధైర్యానికి సూచిక. తండ్రీకొడుకుల మధ్య బంధానికి సూచికగా నిలుస్తుంది. కన్నప్ప తండ్రి నాధనాథ తన చేతుల్లో తయారు చేసిన ఆ విల్లు కటుంబ వారసత్వంగా మారింది. ఆ విల్లుతో కన్నప్ప యుద్ధభూమిలో అసమానమైన బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శిస్తారు. కేవలం ఐదేళ్ల వయసున్న కన్నప్ప అనే యువకుడు ఓ సారి అడవిలో క్రూరమైన పులిని ఎదుర్కొంటాడు. ఒక సాధారణ కర్రతో పోరాటం చేసి ఆ పులి నుంచి తప్పించుకుంటాడు. అంత చిన్న వయసులో తన కొడుకు ధైర్యసాహసాల్ని చూసి నాధనాథుడు మురిసిపోతాడు. కన్నప్ప శౌర్యానికి ప్రతీకగా ప్రత్యేకమైన విల్లును తయారు చేస్తాడు. ఆ పులి ఎముకలు, దంతాలతో చేసిన ఆ విల్లు బలానికి, ధైర్యసాహసాలకి ప్రతీకగా నిలుస్తుంది. ఆ విల్లుని రెండుగా విరిస్తే యుద్ధంలో పోరాడేందుకు కత్తుల్లానూ ఉపయోగపడేలా రూపొందించారు. విష్ణు చెప్పిన కథను శ్రద్ధగా విన్న న్యూజిలాండ్‌లోని చిత్ర కళా దర్శకుడు క్రిస్ ప్రత్యేకమైన విల్లుని తయారు చేశారు. విష్ణు మంచు మాట్లాడుతూ, ఈ తిన్నడు విల్లు కన్నప్పలో అంతర్భాగం అయింది. అతను దాన్ని అచంచలమైన గర్వంతో ఉపయోగిస్తూ తన తెగను, అడవిలో సమతుల్యతను కాపాడుకుంటాడు. ఈ కథ యువతలో ధైర్యాన్ని నింపుతుంది. విన్న= వారందరిలో ఆశ్చర్యాన్ని రేకెత్తిస్తుంది. మేము అనుకున్నదాన్ని అనుకున్నట్లుగా రూపొందించినందుకు సంతోషంగా ఉంది అని అన్నారు. కన్నప్ప చిత్రంతో తెరపై మన పౌరాణిక గాథను ఆవిష్కరించబోతోన్నారు. ఈ చిత్రానికి ముఖేష్ సింగ్ దర్శకత్వం వహించారు. మోహన్ లాల్, అక్షయ్ కుమార్, ప్రభాస్ వంటి ప్రఖ్యాత నటీనటులు భాగమయ్యారు. శివుని భక్తుడైన 'భక్తకన్నప్ప' ఆకర్షణీయమైన కథను అద్భుతంగా చెప్పబోతోన్నారు.



# ఫుడ్ కోమాలోకి వెళ్తున్నామా..!

**మధ్యాహ్న భోజనం చేసి వస్తామా.. ఏదో అలసట, అసౌకర్యం, కాసేపు అలా ఉండీ ఉండగానే నిద్రమత్తూ ఆవహించేస్తుంది. ఇలా మీకెప్పుడైనా జరిగిందా? అయితే, మీరు 'ఫుడ్ కోమా'లోకి వెళ్తున్నట్లే. ఇందుకు కారణమేంటో తెలుసా?**

సాధారణంగా మనం ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, మళ్లీ రాత్రికి చపాతీ లేదా రైస్ లాంటివి తింటుంటాం కదా! అందులో కార్బోహైడ్రేట్లు, కొవ్వులు లాంటివి అధికంగా ఉండడమే ఈ పుడ్‌కోమా కండిషన్‌కి కారణమట. ఆ సమయంలో మన శరీరమేమో తిన్న ఆహారాన్ని జీర్ణంచేసే పనిలో పడుతుంది. తద్వారా రక్తప్రవాహం జీర్ణవ్యవస్థవైపు మళ్లి.. మెదడుకేమో రక్తప్రసరణ తగ్గుతుందట. అంతేకాదు, తిన్న వెంటనే బ్లడ్ షుగర్ స్థాయులను మేనేజ్ చేయడానికి శరీరం ఇన్సులిన్‌ను విడుదలచేస్తుంది కదా! ఈ ఇన్సులిన్ మెదడులో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లాన్ని ఉత్పత్తిచేస్తుంది. ఇది సెరటోనిన్, మెలటోనిన్ అనే హార్మోనులను ఎక్కువ మెతాదులో విడుదల చేసి, మనకు నిద్రపట్టేలా చేస్తుంది. అందుకే, ఇంకొంచెం తిందాం అనిపించినప్పుడే ఆపేయడం మంచిది. దాంతోపాటు సమతులాహారం తీసుకోవడం మరీ ముఖ్యం. అప్పుడే మనం మెలకువతోనూ, యాక్టివ్‌గానూ ఉండగలుగుతాం.



**తిన్న తర్వాతే ఎందుకు?**..... ప్రధానంగా ఈ పరిస్థితి తిన్నతర్వాత అందులోనూ మధ్యాహ్న సమయంలో ఎక్కువగా వస్తుంటుంది. అందుకు కారణం.. మన సంప్రదాయ ఆహారంలో ప్రధానంగా ఉండేది కార్బోహైడ్రేట్లే కాబట్టి. దీన్ని తగ్గించుకోవడానికి నిపుణులు ఇచ్చే సలహాలు ఇవే.

✦ కొంచెం కొంచెం ఎక్కువసార్లు ఆహారం తీసుకోవాలి. దాని వల్ల శరీరంలో ఒక్క సారిగా ఇన్సులిన్ స్థాయులు పెరగకుండా ఉంటాయి.

✦ ఏదో ఒకటి వేళకు కొంచెం తింటే సరిపోతుందిగా.. అన్న ఉద్దేశంతో చాలా మంది అమ్మాయిలు పోషకాహారం తీసుకోరు. అలాకాకుండా ప్రొటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులూ, సంక్లిష్ట కార్బోహైడ్రేట్లూ లాంటి అన్ని పోషకాలూ ఆహారంలో ఉండేలా చూసుకుంటే అవి శరీరంలో గ్లూకోజు స్థాయులను స్థిరంగా ఉంచుతాయి. దాంతోపాటు ఎక్కువసేపు శక్తి కోల్పోకుండా ఉండాలంటే శరీరానికి తగినంత నీరు అందించడమూ అవసరమే.

✦ కొంతమంది అమ్మాయిలు సమయం లేదంటూ తిన్న వెంటనే పనిలో పడిపోతారు. కానీ లంచ్ తర్వాత కాస్త దూరం నడిస్తే ఆ బద్ధకం దూరమవుతుందట.

✦. ఫుడ్‌కోమా నుంచి తప్పించుకోవాలంటే సాధారణ రొటీన్ పాటించడంతోపాటు భోజనానికీ, భోజనానికీ మధ్యలో గ్యాప్ ఉండేలా చూసుకోవడమూ ముఖ్యమే.

**ఇవీ చూసుకోండి..** 1. అసలే అమ్మాయిలు చాక్లెట్స్, కేక్స్ లాంటివి ఇష్టపడుతుంటారు. కానీ, వాటివల్ల చక్కెర స్థాయులు వేగంగా పెరుగుతాయట. అందుకే సింపుల్ షుగర్స్, పిండిపదార్థాలు అధికంగా ఉండే వైట్ బ్రెడ్, పేస్ట్రీస్ లాంటివి ఎంత పరిమాణంలో తీసుకుంటున్నారో గమనించుకోండి.

✦ కొవ్వులు ఎక్కువగా ఉండే ఆహారాలు తీసుకుంటున్నారేమో పరిశీలించుకోండి. తక్కువ మొత్తం ఎక్కువసార్లు తినండి. ఎందుకంటే అప్పుడప్పుడూ ఈ సమస్య కనిపిస్తే పర్వాలేదు కానీ, తరచూ వేధిస్తోంటే దీర్ఘకాలంలో అధికబరువు, టైప్2 డయాబెటిస్, హృద్రోగాలూ వచ్చే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. ▫

# అమ్మాయిలకు ఆర్థిక స్వాతంత్ర్యం ఉండాలి..



**పెళ్లిళ్లు.. శుభకార్యాలు వంటి సందర్భాలలో చీరకట్టుతో సంప్రదాయబద్ధంగా జరుపుకోవడం మన భారతీయ మహిళలకు అలవాటు! దేశ సంప్రదాయల్ని చాటే ఈ కట్టూ బొట్టు మగువలకు నిండుదనాన్ని, హుందాతనాన్ని అందిస్తుంది. కొన్ని లక్షల కోట్లకు అధిపతి అయిన నీతా అంబానీ సైతం ఇందుకు మినహాయింపుకాదు. ఏ అకేషన్ అయినా, ఎక్కడి కెళ్లినా పట్టు, బనారసీ చీరల్లోనే దర్శనమిచ్చే ఈ మిసెస్ అంబానీ.. కొడుకు వివాహంలోనూ చీరకట్టుకే అధిక ప్రాధాన్యమిస్తున్నారు. అంతేనా.. ఈ వివాహం కోసం లక్షలు ఖర్చుపెట్టి ఇటీవలే 50కి పైగా బనారసీ చీరల్ని కూడా కొనుగోలు చేశారట నీతా. ఇలా ఎంత ఎదిగినా సంస్కృతీ సంప్రదాయాలకు విలువిస్తూ ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తారు ఇదొక్క విషయంలోనే కాదు వ్యక్తిగతంగా కెరీర్ పరంగా తాను వేసే ప్రతి అడుగూ నేటి మహిళలకు స్ఫూర్తిదాయకం అని చెప్పడం అతిశయోక్తి కాదు.**

**ఫ్యాషన్ ట్రెండ్‌సెట్టర్...** వారణాసి బనారసీ చీరలకు పెట్టింది పేరు. అక్కడికి వెళ్లినప్పుడు నీతా చేనేత కళాకారుల్ని కలుసుకున్నారు. వాళ్ల చేతుల్లో రూపుదిద్దుకున్న దాదాపు 50 బనారసీ చీరల్ని కొనుగోలు చేశారట ఆమె. అక్కా బూటీ చీర అంటే, ఒక లక్షమోటిఫ్స్‌తో రూపొందించిన చీరలివి. బంగారు, వెండి జరీలతో తయారుచేసే వీటిని ఒకటి, రెండుసార్లు కాదు. మూడుసార్లు మగ్గంపై నేస్తారట! ఈ మెటిఫ్స్‌ని ఫ్లోరల్, జామెట్రిక్. ఇలా వివిధ ప్యాటర్న్‌లో తయారుచేస్తారట! ఒక్కో చీర తయారీకి సుమారు రెండు నెలల సమయం పడుతుందని అక్కడి కళాకారులు చెబుతారు. ఇక హజారా బూటీ చీరలంటే. వెయ్యి మెటిఫ్స్‌తో తయారుచేసినవి. బంగారు, వెండి జరీలతో విభిన్న డిజైన్లలో, చిన్న-పెద్ద ఆకృ తుల్లో ఈ చీరల్ని నేస్తారట! ఈ రెండు రకాల బనారసీ చీరలు వాటి డిజైన్‌ను బట్టి ధర ఒక్కటి రూ.1.5 లక్షల నుంచి రూ.6 లక్షల వరకు ఉంటుందట! దేశ సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టే ఈ చీరలు.. ఇక్కడి కళకు నిదర్శనంగానూ నిలుస్తాయని చెప్పచ్చు.

**ఉన్నది ఒక్కటే జిందగీ!.....** గతం ఎలా గడిచినా, భవిష్యత్తు ఎలా ఉన్నా.. ఈ క్షణం మనది. అందుకే ఈ క్షణాన్ని ఆస్వాదించా లనుకుంటానని పదే పదే చెబుతుంటారు నీతా. తన కెరీర్‌లో భాగంగా పనిని ఎంతగా ప్రేమిస్తారో..కుటుంబంతో గడపడానికీ అంతే ఇష్టపడతారామె. కుటుంబంతో కలిసి గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకోవడానికి అస్సలు వెనకాడరు నీతా. ఇలాంటి సంతోషాన్ని నలుగురితో పంచుకున్నప్పుడే ఆ ఆనందం రెట్టింపవుతుందనే ఈ బిజినెస్ లేడీ. .

**అదీ ఆమె ఆత్మాభిమానం...** అమ్మాయిలకు ఆర్థిక స్వాతంత్ర్యం ఉండాలి.. అనేది నీతా చిన్నతనం నుంచి నమ్మిన సిద్ధాంతం. ఈ క్రమంలోనే పెళ్లికి ముందు నుంచే ఉద్యోగం చేస్తున్నారామె. టీచింగ్ నాకు ఇష్టమైన వృత్తి. ముకేశ్‌తో పెళ్లికి ముందే నేను సన్‌ఫ్లవర్ నర్సరీ స్కూల్లో టీచర్‌గా పనిచేశా. నెలకు రూ.800 జీతం అందుకున్నా. ఆ డబ్బంతా నా కష్టార్జితం! అంటూ నిండైన ఆత్మవిశ్వాసంతో చెప్పుతారు నీతా.. పెళ్లయ్యాకా ఉద్యోగాన్ని కొనసాగిస్తానని ముకేశ్ ముందు కండిషన్ కూడా పెట్టారట! దానికి ఆయన అంగీకరించడంతో పెళ్లయ్యాకా కొన్నేళ్లు టీచర్‌గా పనిచేశారట! ఇక ఆ తర్వాత దేశవ్యాప్తంగా రిలయన్స్ ఫౌండేషన్ స్కూల్స్, ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటుచేసి.. ఎంతో మంది చిన్నారులకు విద్యాదానం చేస్తున్నారామె. అంతేకాదు. తన ప్రవృత్తి అయిన భరతనాట్యాన్నీ కొనసాగిస్తూ.. ఇప్పటికీ ఆయా సందర్భాల్లో తన నృత్య కళను ప్రదర్శిస్తుంటారు నీతా. పెళ్లైనా, పిల్లలు పుట్టినా నచ్చిన కెరీర్‌లో కొనసాగే స్వతంత్రత మహిళల సొంత మంటూ తన జీవితంతో చెప్పకనే చెప్పారీ మిసెస్ అంబానీ.

**ఒంటి చేత్తో.. ఎన్నో పనులు ....** వర్క్-లైఫ్ బ్యాలన్స్.. చాలామంది మహిళలు ఇబ్బంది పడే అంశమిది! అయితే ఈ విషయంలోనూ నీతా అంబానీ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారని చెప్పచ్చు. ప్రస్తుతం తల్లిగా, అత్తగా, బామ్మగా ఇంటి బాధ్యతల్లో లీనమైన ఆమె. కెరీర్‌లోనూ దూసుకుపోతున్నారు. రిలయన్స్ ఫౌండేషన్, ధీరూబాయి అంబానీ ఇంటర్నేషనల్ స్కూల్, ఎన్ఎంఏసిసి వంటి సంస్థలకు ఛైర్‌పర్సన్‌గా కొనసాగుతోన్న నీతా.. ముంబయి ఇండియన్స్ జట్టుకు ఐపిఎల్ ఫ్రాంఛైజీగానూ బాధ్యతలు సమర్థంగా నిరవ్వర్తిస్తున్నారు. విజయం సాధించడమంటే నిర్దేశించుకున్న లక్ష్యాల్ని చేరుకోవడమే కాదు.. ఈ చుట్టూ ఉండే వారిలో పాజిటివిటీని నింపడం కూడా! అంటూ తన మాటలతోనూ ఎంతోమందిలో స్ఫూర్తి నింపుతుంటారీ బిజినెస్ క్వీన్.



**పెద్దకోడలిగా, ఇల్లాలిగా..** కోడలంటే మెట్టినింటి గౌరవమర్యాదులు నిలబెట్టేలా ఉండాలి. కోడలిగానే మెట్టినింట్లో అడుగుపెట్టినా.. అత్తమామలతో ఓ కూతురిగా మెలగాలి. అలాంటిది పెద్ద కోడలంటే ఈ బాధ్యతలు మరింత ఎక్కువగా ఉంటాయి. ఇలాంటి లక్షణాలనీనపుణికిపుచ్చుకున్న నీతా. తన అత్తమామలు ధీరూబాయి అంభానీ-కోకిలా బెన్‌ల చేత నూటికి నూరు మార్కులు వేయించుకున్నానంటున్నారు. పెళ్లైన కొత్తలో మా మామగారు రోజూ సాయంత్రం నాకు క్విజ్ పెట్టేవారు. ప్రపంచం నలుమూలల జరిగే అంశాలపై ప్రశ్నలు అడిగేవారు. ఆయన ప్రోత్సాహం వల్లే నేను ఇప్పుడీ స్థాయిలో ఉన్నా.. అంటూ మామగారు తనను ప్రోత్సహించిన తీరును ఓ సందర్భంలో గుర్తు చేసుకున్నారు నీతా. తమ పెళ్లై మూడు దశాబ్దాలు దాటినా అన్యోన్య దాంపత్య బంధానికి నిదర్శనంగా నిలుస్తుందీ అంబానీ జంట.

**కోడళ్లు కాదు.. కూతుళ్లు..** తన చిన్న కొడుకు ప్రి వెడ్డింగ్‌లో నీతా ఇచ్చిన స్పీచ్‌లో అంబానీ కుటుంబంలోకి రాధకకు స్వాగతం. ఆమె మా చిన్న కోడలేకాదు. అంబానీల కూతురుకూడా అటూ కాబోయే కోడలిపై తనకున్న ప్రేమ వ్యక్తం చేశారామె. తన పెద్ద కోడలు శ్లోకా మెహతానూ తన కూతురిలాగే భావిస్తుంటారు నీతా. ఇలా తన ఇంట్లోకి అడుగుపెట్టే కోడళ్లనూ.. కూతుళ్లుగా ట్రీట్ చేస్తుంటారామె. తన కూతురు ఈషాతో సరిసమానంగా ప్రేమను పంచుతుంటారీ మిసెస్ అంబానీ. ఇలా ఒక ఫ్యామిలో ప్రేమతోనే ప్రతి ఒక్కరి మనసేఱ గెలుచుకోవచ్చంటూ తన ఫ్యామిలీ రిలేషన్ షిప్ సీక్రెట్‌ని ఓ సందర్భంలో బయటపెట్టారామె. ఇప్పటికీ ప్రతి వేడుకలోనూ ఈ నలుగురు లేడీ అంబానీలు (నీతా, ఈషా, శ్లోక, రాధిక) ఎలాంటి భేదాల్లేకుండా సందడి చేయడం విశేషం. ▫

**చెలి చిట్కా**


వాము, మిరియాలు, ఉప్పు సమభాగాలు గా తీసుకొని చూర్ణంచేసి ప్రతి దినం భోజనానికి ముందు సేవిస్తే అజీర్ణం ఉదరశూల తగ్గును. ▫

# వంకాయ పచ్చడి

చింతపండు, **ఆరేడు ఎండు మిరపకాయలు,** చెంచా ఆవాలు, రెండు చెంచాల మినపప్పులను వేయించాలి. వంకాయలను ఒపయ్యి మీద అటూ ఇటూ తిప్పుతూ కాలానచలి. చల్లారనిచ్చి.. పొట్టు తీసేసి, లోపలి గుజ్జును మెత్తగా మెదపాలి. అందులో కాస్త బెల్లం పొడి కలపాలి. మేయించిన ఆవాలు, మినపప్పు, ఎండు మిరప కాయలకు చింతపండు, ఉప్పు జోడించి నూరి.. వంకాయ గుజ్జులో కలపాలి. ఇది మిక్సీ పట్టువచ్చు. కానీ రోట్లో చేస్తేనే మరింత రుచి. తర్వాత పోపు దినుసులు, కరివేపాకు, ఇంటువలతో తాలింపు వేయాలి. అంతే ఘుమఘుమలాడే కమనమలి వంకాయ పచ్చడి సిద్ధం. రుచినీ, ఆరోగ్యాన్నీ అందించే ఈ పచ్చడి ఎప్పుడైనా చేసుకోవచ్చు. అయితే భోగి, రథ సప్తమి, ఏకాదశి, షష్ఠి వంటి తిథుల్లో కొందరు తరిగిన కూరగాయలు తినరు. అటువంటి సందర్భాల్లో చేసుకోవడానికి ఇది సులవైన వంటకం. ▫



# వారికి ప్రేమను ఇవ్వండి..



ఇంట్లో కాస్త పెద్దవాళ్లు ఉంటే ఉండే వాతావరణమే వేరు. ఏదైనా మర్చిపోతామేమోనని పదే పదే గుర్తు చేస్తుంటారు. తోచిన సాయమేదో చేయాలనుకుంటారు. మనం పనిలో అడ్డుపడుతున్నారని అనుకుంటాం. కానీ.. మనతో మాట కలపడానికీ, ప్రేమను చూపడానికీ వాళ్లు చేసే ప్రయత్న మిది. కాబట్టి.. మనమేదో హడావుడిలో ఉంటాం. వీళ్లేమో ఈ సలహాలు ఇస్తుంటారు. ఈ లోపు ఇంకొకటేదో ఎక్కడ మర్చిపోతామో అని మన భయం. ఆ కోపంలో అరిచేస్తాం. వాళ్లేమో చిన్నబుచ్చుకుంటారు. పాపం వాళ్ల కోణంలో ఆలోచించండి. పనులు, మొబైల్ అంటూ మనకు బోలెడు వ్యాపకాలు. మరి వారికో? జ్ఞాపకాలు నెమరేసు కోవడమే ఈ వయసులో వారికి నచ్చిన పని. కాబట్టి, వాళ్లతో రోజూ కొద్దిసేపు మాట కలపండి. చెప్పేవన్నీ వినండి. సాయం చేయాలనుకుంటే చిన్నచిన్నవి అప్పజెప్పండి సంతోషంగా చేస్తారు. మీకూ బోలెడు విషయాలు తెలుస్తాయి.

✦ సమయానికి బోజనం. దుస్తులు.. ఇవికాదు వీళ్లు కోరుకునేది. ఓ చిరునవ్వు, ఆత్మీయ స్పర్శ మాట్లాడేప్పుడు వాళ్ల చేతుల్ని చేతులోకి తీసుకోవడం, ఆత్మీయ ఆలింగనం.. తెలియని భరోసానిస్తాయి. ఆసలే కాస్త వయసు పైబడ్డాక ముసలి వయసులో ఒంటరి భావన వచ్చేస్తుంది. ఇలా చేస్తూ ఉండండి. అంతకు మించిన ఆనందం కోరుకోరు.

✦. ఎన్నిసార్లు చెప్పినా మర్చిపోతారు. పదే పదే గుర్తు చేయడం మనికీ చిరాకే కానీ వయసు పెరిగేకొద్దీ జ్ఞాపకశక్తి తగ్గడం సర్వసాధారణం. చిన్నచిన్న ఆటలు వాళ్లతో కలిపి ఆడండి. నిర్ణీత వేళలు పెట్టి, అదే సమయానికి భోజనం,మందులు అంది వ్వండి. వాళ్లకీఅలవాటు అవుతుంది. మతిమరపూ దరి చేరదు. చిన్న చిన్నవే కదూ.. పెద్ద సమయమూ తీసుకోదు. ప్రయత్ని ద్దామా మరి.. ఈ కొద్దిప్రేమకే పసివాళ్లలా ఎంత సంబరపడ తారో ! ▫

# ఉప్పు తగ్గించాలంటే ..



ఏ వంటకాల్లోనైనా సరే ఉప్పు, కారం సరిగ్గా ఉంటేనే దాని రుచి పెరుగుతుంది. మన జిహ్వకూ రుచిస్తుంది. అయితే కొంతమంది వీటి దోసు పెంచి వాడుతుంటారు. ఈ క్రమంలో ఉప్పు మితిమీరితే మాత్రం బిపి, హైపర్‌టెన్షన్, మూత్ర పిండాలకు సంబంధించిన సమస్యలు తప్పవంటున్నారు నిపుణులు. అందుకే ఉప్పును తగ్గించుకు నేందుకు కొన్ని చిట్కాలను, ప్రత్యామ్నాయ మార్గాలను పాటించమంటున్నారు నిపుణులు. మరి అవేంటో తెలుసుకుందామా..

✱ జామ పండు, పచ్చి మామిడి కాయ, మొక్కజొన్న వంటి వాటిపై ఉప్పు చల్లుకొని తినడం చాలామందికి అలవాటు. అయితే ఇలాగే తినాలని ఇష్టపడే వారు ఉప్పుకు బదులుగా నిమ్మ పొడి (నిమ్మతొక్కలకు ఎండబెట్టి చేసే పొడి), ఆమ్‌చూర్ పొడి (మామిడి కాయల్ని ఎండబెట్టి చేసే పొడి), వాము, మిరియాల పొడి, ఒరెగానో.. వంటివి ఉపయో గించు కోవచ్చు. తద్వారా ఉప్పును తగ్గించు కోవచ్చు.

✱ కూరలు వండు కునేట ప్పుడు చాలా మంది ముందే కారంతో పాటు ఉప్పు కూడా వేసే స్తుంటారు. కానీ కూర పూర్తిగా ఉడికిన తర్వాత.. దానిపై నుంచి కాస్త ఉప్పు చల్లినా రుచికి సరిగ్గా సరిపోతుందంటున్నారు నిపుణులు.

**సాస్‌లు, నిల్వ పచ్చళ్లు..** మొదలైన వాటిలో ఉప్పు మోతాదుకు మించి ఉంటుంది. ఇలాంటివి అధికంగా తీసుకుంటే ఆరోగ్యానికి హానికరం. కాబట్టి ఇలాంటి పదార్థాలు తీసుకోవడం బాగా తగ్గించాలి.

**పెరుగు, సలాడ్స్, పండ్లు..** వంటి వాటిలో కూడా ఉప్పు చల్లుకొని తినడం కంటే నేరుగా తినడమే మంచిది. తద్వారా వాటిలోని అసలు రుచి తెలుస్తుంది. అలాగే ఉప్పునూ తగ్గించుకున్నవాళ్లమవుతాం.

✱ ఉప్పు ఎక్కువ తీసుకోవడం వల్ల శరీరంలో నీటి స్థాయులు పెరుగుతాయి. ఫలితంగా ముఖం, పొట్ట, ఇతర శరీర భాగాలు ఉబ్బినట్లుగా కనిపిస్తాయి. అందుకే ఉప్పు మోతాదు క్రమంగా తగ్గంచుకోవాలి.

✱. చాలామందికి డైనింగ్ టేబుల్పై ఉప్పు డబ్బా ఉంచడం అలవాటు. అలాగే కొంతమంది తినేటప్పుడు ఉప్పు డబ్బాను తమ వెంటే ఉంచుకుంటారు. ఇలా కూడా ఎక్కువ ఉప్పు తీసుకునే అవకాశం ఉంటుంది. కాబట్టి ఈ అలవాటును మానుకోవడం వల్ల ఉప్పు వినియోగాన్ని తగ్గించుకోవచ్చు. ఒకవేళ ఇప్పటికే బిపి, హైపర్‌టెన్షన్, గుండె సంబంధిత సమస్యలు.. ఉన్నట్లయితే రోజుకు ఎంత ఉప్పు తీసుకోవాలో వైద్యులను అడిగి తెలుసుకోండి. వారు మీ ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి ఎంత మోతాదులో తీసుకోవచ్చో సూచిస్తారు. ▫

# అమ్మయ్యాక అందంగా ..



అమ్మతనం మనలో ఎన్నో మార్పులు తీసుకొస్తుంది. ఈ దశలో అటు శారీరకంగానే కాదు.. ఇటు సౌందర్య పరంగానూ పలు మార్పులు రావడం గమనించచ్చు. ముఖ్యంగా ముఖంపై మొటిమలు- మచ్చలు, చర్మంపై పిగ్మెంటేషన్-స్ట్రెచ్ మార్క్స్, విపరీతంగా జుట్టురాలిపోవడం.. ఇలా కొత్తగా తల్లైన వారు అందం పరంగా వివిధ రకాల సమస్యల్ని ఎదుర్కొంటుంటారు. బిడ్డ పుట్టాక తల్లుల శరీరంలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టరాన్. వంటి హార్మోన్ల స్థాయులు ఒక్కసారిగా పడిపోవడమే ఇందుకు కారణమంటున్నారు నిపుణులు. అలాగని ఈ సమస్యల్ని పరిష్కరించుకోలేమా అంటే.. అందుకు చిన్న చిన్న చిట్కాలను పాటించాలని సూచిస్తున్నారు. మరి, అవేంటో తెలుసుకుందాం..

**ఎలాంటి సమస్యలొస్తాయంటే..**

◆ గర్భిణిగా ఉన్న సమయంలో హార్మోన్ల స్థాయుల్లో పెరుగుదల కారణంగా జుట్టు రాలడం తగ్గిపోతుంది. అదే డెలివరీ తర్వాత హార్మోన్ల స్థాయులు తిరిగి సాధారణ స్థితికి చేరుకోవడం/ తగ్గుదాల వల్ల జుట్టు రాలడం అధికమవుతుంది. అయితే ఇది తాత్కాలికమే అని మహా అయితే 6-12 నెలల పాటు ఈ సమస్య ఎక్కువగా ఉండచ్చంటున్నారు.

◆ ప్రసమం తర్వాత హార్మోన్లలో మార్పులు, ఒత్తిడి, అలసట.. వంటివన్నీ ముఖంపై మొటిమలు రావడానికి కారణమవుతూయి. ముఖ్యంగా ఈ దశలో ప్రొజెస్టరాన్ హార్మోన్ స్థాయుల్లో వచ్చే మార్పుల వల్ల సెబేషియస్ గ్రంథులు ఎక్కువ నూనెల్ని విడుదల చేస్తాయి. తద్వారా ముఖంపై మొటిమలు, వాటి తాలూకు మచ్చలు ఏర్పడుతుంటాయి.

◆. ప్రసవం తర్వాత సౌందర్యపరంగా వచ్చే మరో సమస్య పిగ్మెంటేషన్/మెలస్మా. ఈ క్రమంలో చర్మంపై నల్లటి ప్యాచుల్లాంటి మచ్చలు ఏర్పడడం గమనించచ్చు.

◆ ఇక బిడ్డ పుట్టాక నిద్రలేమి, హార్మోన్ల స్థాయుల్లో మార్పులు, విపరీతమైన అలసట.. వంటివన్నీ కళ్లు ఉబ్బడం, కళ్లకింది నల్లటి వలయాలు ఏర్పడడం.. వంటి సమస్యలకు దారితీస్తాయి.



**.. ఈ చిట్కాలతో తిరిగి అందంగా...**

ప్రసవానంతరం ఎదురయ్యే మొటిమల సమస్యను దూరం చేసుకోవలంటే రోజుకు రెడుసార్లు గాఢత తక్కువగా ఉండే క్లెన్సర్‌తో ముఖాన్ని శుభ్రం చేసుకోమంటున్నారు నిపుణులు. ఇక ఇలాంటి వారు ఉపయోగించే ఫేస్‌ప్యాక్స్‌లో కలబంద, యూకలిప్టస్ ఆయిల్. వంటి పదార్థాలను చేర్చుకుంటే ఫలితం ఉంటుంది. అంతేకాదు.. బయటికి వెళ్లేటప్పుడు మాయిశ్చరైజర్ రాసుకోవడం తప్పనిసరి. అది కూడా ఆయిల్ రహితమైనదై ఉండాలన్న విషయం గుర్తుపెట్టుకోండి.

◆ పిగెమంటేషన్ సమస్యను తొలగించుకోవడానికి ప్రస్తుతం మార్కెట్లో ప్రత్యేకమైన మాయిశ్చరైజర్స్ అందుబాటులో ఉన్నాయి. వాటిని నిపుణుల సలహా మేరకు వాడితే సరి. అలాగే పసుపు నిమ్మరసం, కలబంద గుజ్జు, బంగాళాదుపం, కమలాఫలం తొక్కలపొడి.. వంటివి మీరువాడే ఫేస్‌ప్యాక్స్‌లో చేర్చుకున్నా చక్కటి ఫలితం ఉంటుంది.

◆ ఇక కంటి అలసటను, కళ్ల కింద నల్లటి వలయాలను దూరం చేసుకోవడానికి సమయం దొరికినప్పుడల్లా విశ్రాంతి తీసుకోవడం ఒక్కటే మార్గం. ఈ క్రమంలో పాపాయి పడుకున్నప్పుడే మీరూ నిద్రకు ఉపక్రమించేలా చూసుకోండి. అలాగే నిపుణుల సలహా మేరకు ఐ క్రీమ్‌ని కూడా వాడచ్చు. ◆ క్రీమ్స్/ ఆయిల్స్‌తో పాటు చక్కటి పోషకాహారం, బ్రిస్క్, వాక్-యోగా వంటి తేలికపాటి వ్యాయామాలు. ఈ మార్క్స్‌ని తొలగించడంలో కొంతవరకు సహాయపడచ్చని చెబుతున్నారు. ◆ ఇక ఇంట్లో తయారుచేసుకున్న స్క్రబ్‌తో వారానికోసారి చర్మాన్ని మృదువుగా మర్దన చేసుకోవడం వల్ల కూడా ప్రసవానంతర సౌందర్యాన్ని తిరిగి పొందచ్చు. ఇలా చేయడం వల్ల పొలుసులుగా మారిన చర్మం మృదుత్వాన్ని సంతరించుకుంటుంది. మొటిమలు-మచ్చలు.. వంటి సమస్యలు కూడా తగ్గుముఖం పడతాయి. ▫

ఆధ్యాత్మికం

# శ్రీవాసవీకన్యకా పరమేశ్వరీదేవి

**వైశ్య రాజ్యమును ప్రజానురంజకంగా పరి పాలించే ధర్మమూర్తి కుసుమశ్రేష్ఠి,** కుసుమాంబ దంపతులకు పుత్రకామేష్ఠి యజ్ఞ ఫలితంగా జన్మించిన కవలలు వాసవీ, విరూపాక్షులు. మూడేండ్ల ప్రాయముగల బాలవాసవి ఒకనాడు అన్నము తినక మారాము చేయసాగింది. ఆమె తల్లి కుసుమాంబ తియ్య తియ్యని మాటలలో మంచి మంచి కథలు చెప్పి ఆమెతో తినిపించాలని ప్రయత్నము చేసింది. అయినా ఆ బాలిక నోరు తెరువక మొండికేసింది. వాసవిని నోరుతెరిపించే ఉద్దేశముతో కుసుమాంబ 'ఏయ్! నోరు తేయ్' అని గట్టిగా గద్దించింది. చిరునవ్వులను చిందిస్తూ వాసవి నోరు తెరిచింది. అందులో నబ్రహ్మాండమతా గోచరించింది కుసుమాంబకు. (యశోధ-శ్రీకృష్ణులు గుర్తుకొస్తారు మనకు ఇక్కడ) కుసుమాంబకు నోట మాట రాలేదు కొంసేపు చేతులు జోడించి నమస్కరించింది. చిన్నారి వాసవిని హృదయానికి హత్తుకొంది ఆనంద బాష్పాలను రాల్చింది. బాలవాసవికి ఐదేండ్ల వయసు వచ్చింది. అది శరన్నవరాత్రుల ఉత్సవ సమయము. వారి పూజాగదిలో దేవీ పీఠము అమర్చారు. కుసుమశ్రేష్ఠి లలితాదేవి స్వర్ణప్రతిమను తయారు చేయించి పెట్టాడు ఆ పీఠముపై ప్రతిష్ఠించటానికి. అన్ని ఏర్పాట్లను చేసి పూజా గదిలోకి అందరూ వచ్చారు. బాల వాసవి దేవీ పీఠముపై చిరునవ్వులొలికిస్తూ కూర్చొని ఉండటాన్ని చూసి ఆశ్చర్య చితులయ్యారు. అంతేకాదు వాసవీదేవి వివిధ సందర్భాలలో తన నిజరూపాన్ని, విశ్వరూపాన్ని చూపినట్టు పురాణము తెలియచేస్తుంది. ఇదంతా వాసవీదేవి మహత్యాన్ని గూర్చి ఇక ఆమె చేసిన బోధ చాలా ఉంది. ఆమె చేసిన పనులేమిటో పరికిద్దాం. సమస్త జీవుల యందున్న ఆత్మ ఒకటే మానవులు తమను తాము ప్రేమించి సేవించు కొననట్లు సర్వ జీవులను ప్రేమించి సేవించాలి.

**రాచమడుగు శ్రీనివాసులు**

# మీట తిప్పితే చాలు !

**బియ్యం, పప్పులు లాంటివి ఎంత జాగ్రత్తగా పదిలపరచినా పురుగు చేరుతుంది.** కొన్నిసార్లు బూజుపడుతుంది కూడా. అందుకు ముఖ్య కారణం. తడి చేత్తో కొలత డబ్బాను పట్టుకోవడం. చెయ్యి తుడుచుకున్నాం కదా అనుకుంటాం కానీ.. మిగిలి ఉన్న అతి కొద్ది చెమ్మ వల్ల కూడా పదార్థాలు పడైపోతాయి. మనకు అందుబాటులోకి వచ్చిన 'రొటేటింగ్ రైస్ డిస్పెన్సర్' అలాంటి ఇబ్బందులను తొలగిస్తుంది. ఇందులో కింది భాగంలోని పెద్ద అరలో బియ్యం, పైనున్న చిన్న అరల్లో కందిపప్పు, మినప్పప్పు, రవ్వ లాంటివి నిలువచేయవచ్చు. మీట తిప్పితే చాలు. కావాలనుకున్నది పంపులోంచి నీళ్లలా వచ్చేస్తుంది. చుట్టూ తిరిగే వీలు ఉండటాన అవసరమైన అర ఎదురుగా వచ్చేట్లు తిప్పి, కావలసినంత పట్టుకుని మీట ఆపితే సరిపోతుంది. గాలి చొరబడక పోవడమే కాదు, వాటర్ ప్రూఫ్, డస్ట్ ప్రూఫ్ ఉండంతో పదార్థాలు తాజాగా ఉంటాయి. నాణ్యమైన ఫుడ్ గ్రేడ్ ప్లాస్టిక్‌తో తయారయ్యింది కనుక ఆరోగ్య సమస్యలు రావు, పర్యావరణానికీ నష్టం లేదు. ▫



# టీమిండియా @150

## టి 20ల్లో తొలి జట్టుగా భారత్ రికార్డ్

## 230 మ్యాచ్‌ల్లో 69 ఓటమి, 5 డ్రా, 6 పెండింగ్







**ఢిల్లీ:** అంతర్జాతీయ టీ 20 ఫార్మాట్‌లో టీమిండియా అరుదైన రికార్డు సాధించింది. ఈ టోర్నీల్లో 150 విజయాలు సాధించిన తొలి జట్టుగా భారత్ ఘనత సంపాదించింది. జింబాబ్వేతో ఈ నెల 10వ తేదీన జరిగిన మ్యాచ్‌లో 23 పరుగుల తేడాతో నెగ్గిన టీమిండియా తదుపరి ఈ మైలు రాయిని అందుకుంది. 2006 సంవత్సరంలో పొట్టి ఫార్మాట్ క్రికెట్‌ను ప్రారంభించిన టీమిండియా ఇప్పటి వరకూ మొత్తం 230 మ్యాచ్‌లు ఆడగా, వీటిలో 150 మ్యాచ్‌లో విజయం సాధించింది. మరో 69 మ్యాచ్‌ల్లో ఓటమి చవిచూసింది. ఇక 5 మ్యాచ్‌లు డ్రాగా ముగియగా, ఇంకో 6 మ్యాచ్‌ల్లో ఫలితం తేలకుండా పెండింగ్‌లోనే ఉండిపోయింది. ఇక టీ 20ల్లో అత్యధిక విజయాలు సాధించిన టాప్ 5 జట్లను చూస్తే టీమిండియా 150 మ్యాచ్‌ల్లో గెలుపొంది నెంబర్ వన్ స్థానంలో ఉండగా, పాకిస్థాన్ 142 మ్యాచ్‌లతో రెండోస్థానంలోను, న్యూజిలాండ్ 111 విజయాలతో మూడో స్థానంలోను, ఆస్ట్రేలియా 105 విజయాలతో నాల్గవ స్థానంలోను, దక్షిణాఫ్రికా 104 విజయాలతో టాప్ 5లో 5వ స్తానంలో ఉంది. కాగా భారత్ పాల్గొన్న 230 మ్యాచ్‌ల్లో అంతర్జాతీయ టీ 20 ఫార్మాట్‌లో తొలిసారిగా 2006 సంవత్సరంలో దక్షిణాఫ్రికాతో తలపడ్డ భారత్ ఫస్ట్ మ్యాచ్‌లోనే విజయం నమోదు చేసింది. ఆ తర్వాత ఏడాది జరిగిన టీ 20 వరల్డ్ కప్ కూడా టీమిండియా సొంతం చేసుకుంది. ఇక ఇంటర్నేషనల్ టీ 20 క్రికెట్ చరిత్రలో టీమిండియా మొత్తం 18 జట్లతో తలపడింది. అందులో అత్యధికంగా పటిష్ట ఆస్ట్రేలియాతో 32 సార్లు తలపడగా 20 మ్యాచ్‌ల్లో టీమిండియా గెలుపొందింది. టీ 20ల్లో భారత్ ఒకే ప్రత్యర్థిపై నమోదు చేసిన విజయాల్లో ఇదే అత్యధికం కావడం విశేషం. ఆ తర్వాత అత్యధికంగా వెస్టిండీస్‌లో 30 మ్యాచ్‌లు ఆడగా, ఇందులో 19 మ్యాచ్‌లు, శ్రీలంకతో 29 మ్యాచ్‌ల్లో 19 మ్యాచ్‌ల్లో టీమిండియా విజయం సాధించింది. అలాగే బంగ్లాదేశ్‌తో 14 మ్యాచ్‌ల్లో 13 మ్యాచ్‌లు, ఆఫ్ఘనిస్థాన్‌తో 9 మ్యాచ్‌ల్లో 7, దక్షిణాఫ్రికాతో 27 మ్యాచ్‌ల్లో 15, ఇంగ్లండ్‌తో 24 మ్యాచ్‌లో13, న్యూజిలాండ్‌తో 25 మ్యాచ్‌లో 12, పాకిస్థాన్‌తో 13 మ్యాచ్‌ల్లో 9, ఐర్లాండ్‌తో 8 మ్యాచ్‌ల్లో 8, జింబాబ్వేతో 11 మ్యాచ్‌ల్లో 8 మ్యాచ్‌లను టీమిండియా గెలిచింది. అలాగే హాంకాంగ్, నమీబియా, అమెరికా, యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్‌తోను ఒక్కొక్కో మ్యాచ్‌లో టీమిండియా పాల్గొనగా, వాటన్నింటిలోనూ గెలుపు సాధించింది. అయితే స్కాట్లాండ్‌తో 2 మ్యాచ్‌లు ఆడగా ఒకటి గెలవగా, మరొక మ్యాచ్‌లో ఫలితం తేలలేదు. కాగా అమెరికా, వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యం ఇచ్చిన ఐసీసీఐ టీ 20 వరల్డ్ కప్-2024లో టీమిండియా 8 విజయాలు నమోదు చేసింది. ఈ టోర్నీలో ఓటమి లేకుండా టీమిండియా వరుస విజయాలతో దూసుకెళ్లి దాదాపు 17 సంవత్సరాల తర్వాత ట్రోఫీని ముద్దాడింది. ఈ క్రమంలో ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టోర్నమెంట్‌లో ఒక్క ఓటమి లేకండా ట్రోఫీ నెగ్గిన జట్టుగా భారత్ రికార్డు సృష్టించింది.

## వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్‌లో...

## వరుసగా ఇండియా మూడో ఓటమి

### 54 పరుగులతో దక్షిణాఫ్రికా విజయం

### అయినా పాయింట్ల ఆధారంగా సెమీస్‌లోకి భారత్

### నేడు ఆస్ట్రేలియాతో ఇండియన్ ఛాంపియన్స్ ఢీ




ఢిల్లీ: వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్-2024 టోర్నీలో ఇండియా ఛాంపియన్స్ వరుసగా మూడో ఓటమిని చవిచూసింది. 54 పరుగుల తేడాతో ఇండియా ఛాంపియన్స్‌పై దక్షిణాఫ్రికా ఛాంపియన్స్ విజయం సాధించింది. నార్తాంప్టన్ వేదికగా దక్షిఫ్రికా ఛాంపియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో యువరాజ్ మళ్లీ ఫెయిల్ కాగా, యూసఫ్, ఇర్ఫాన్‌లు మెరుపులు మెరిపించినా చివరకు ఇండియా ఛాంపియన్స్‌కు పరాజయం తప్ప లేదు. 210 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండయా నిర్ణీ 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 156 పరుగులకే పరిమితమైంది. భారత్ బ్యాటర్లలో యూసఫ్ పఠాన్, ఇర్ఫాన్ పఠాన్‌లు ఆఖరిలో ఒకింత రాణించినప్పటికీ జట్టును మాత్రం గెలిపించ లేకపోయారు. యూసఫ్ పఠాన్ 44 బంతుల్లో 54 పరుగులతో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో హాఫ్ సెంచరీ చేయగా, ఇర్ఫాన్ 21 బంతుల్లో 35 పరుగులు, 4 ఫోర్లు, ఒక సిక్స్‌తో పోరాడినప్పటికీ అప్పటికే మ్యాచ్ భారత్ చేయిదాటిపోయింది. కెప్టెన్ యువరాజ్ సింగ్ 5 పరుగులు మాత్రమే చేసి మరోసారి ఫెయిల్ అయ్యాడు. మిగిన వారంతా పేలవ ప్రదర్శనతో వైఫల్యం చెందారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో ఫిలిండర్ 2 వికెట్లు పడగొట్టగా, చార్ల్ లాంగెవెల్ట్, తహీర్, స్నైమెన్ తలా వికెట్ సాధించారు. అంతకు ముందు బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 210 పరుగుల బారీ స్కోర్ చేసింది. సఫారీ బ్యాటర్లలో స్నైమెన్ 73 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, లివీ 25 బంతుల్లో 60 పరుగులు, 5 ఫక్షర్లు, 5 సిక్స్‌లతో చెలరేగిపోయాడు. భారత్ బౌలర్లలో హర్భజన్ సింగ్ 4 వికెట్లు పడగొట్టగా, కులకర్ణి, వినయ్‌కుమార్, యూసఫ్ తలా వికెట్ సాధించారు. కాగా ఈ మ్యాచ్‌లో ఓటమి పాలైనప్పటికీ సెమీ ఫైనల్స్‌లో భారత్ అడుగు పెట్టింది. పాయింట్ల పట్టికలో 4వ స్థానంలో భారత్ నిలిచి సెమ ఈస్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. ఈ టోర్నీలో చెరో రెండు విజయాలు సాధించిన భారత్, దక్షిణాఫ్రికా జట్లు పాయింట్ల పరంగా సమంగా నిలిచాయి. అయితే దక్షిణాఫ్రికా -1.340 రన్ రేట్ కంటే భారత్ -1.267 రన్ రేట్ మెరుగ్గా ఉండడంతో సెమీస్‌కు యువీ సేన అర్హత సాధించింది. ఈ నెల 12వ తేదీన నార్తంప్టన్ వేదికగా ఆస్ట్రేలియా ఛాంపియన్స్‌తో భారత్ ఛాంపియన్స్ తలపడనుంది.



## యూరో కప్ ఫైనల్స్‌కు ఇంగ్లండ్

### నేడు స్పెయిన్‌తో ఢీ

**ఢిల్లీ:** జర్మనీ వేదికగా దాదాపు నాలుగు వారాలుగా ఫుట్‌బాల్ ప్రేక్షకులను అలరిస్తున్న ప్రతిష్టాత్మక యూరో కప్ టోర్నీ చివరి దశకు చేరుకుంది. తొలి సెమీస్‌లో ఫ్రాన్స్‌ను స్పెయిన్ మట్టి కరిపించగా, గురువారం ఉదయం జరిగిన రెండో సెమీస్‌లో ఇంగ్లండ్ 2-1తో నెదర్లాండ్స్‌ను ఓడించి ఫైనల్ పోరుకు అర్హత సాధించింది. నెదర్లాండ్స్ తరఫున జేవీ సిమన్స్ 7వ నిముషంలోనే గోల్ చేసి డచ్ జట్టును ఆధిక్యంలోకి తెచ్చాడు. కానీ ఇంగ్లండ్ తర్వాగానే పుంజుకుంది. 18వ నిముషంలో వచ్చిన పెనాల్టీ అవకాశాన్ని హ్యారీ కేన్ సద్వినియోగం చేసుకుని ఆ జట్టుకు తొలి గోల్ అందించాడు. ఆ తర్వాత ఇరు జట్లు గోల్ కోసం తీవ్రంగా శ్రమించినా ఒక్క గోల్ కూడా నమోదు చేయ లేదు. ఇక ఆట ముగుస్తుందనగా 90వ నిముషంలో ఓలీ వాట్కిన్స్ గోల్ చేసి ఇంగ్లండ్‌ను యూరో కప్ ఫైనల్ చేర్చాడు. ఇప్పటికే ఫైనల్ చేరిన స్పెయిన్, ఇంగ్లడ్‌తో శుక్రవారం టైటిల్ పోరులో తలపడనున్నాయి. 12 ఏళ్ల తర్వాత యూరో కప్ ఫైనల్ చేసిన స్పెయిన్ టైటిల్ కైవసం చేసుకోవాలని పట్టుదలతో ఉండగా, ఇంగ్లండ్ సైతం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని యూరో ఛాంపియన్‌గా నిలవాలని భావిస్తోంది.

## వింబుల్డన్ టోర్నీలో సెమీస్ బెర్తులు ఖాయం



**ఢిల్లీ:** వింబుల్డన్ టోర్నీలో సెమీస్ బెర్తులు ఖాయమయ్యాయి. కెరీర్‌లో 25వ టైటిల్ వేటలో ఉన్న సెర్బియా దిగ్గజం నోవాక్ జోకోవిచ్ ఈ టోర్నీ సెమీస్‌కు ప్రవేశించాడు. క్వార్టర్స్‌లో ఆస్ట్రేలియా ఆటగాడు అలెక్స్ డీ మినార్‌తో తలపడాల్సి ఉనాన గాయం కారణంగా అతడు తప్పుకోవడంతో రెండో సీడ్ జోకో ఫైనల్-4కు అర్హత సాధించాడు. తొలి సెమీస్ స్పెయిన్‌కు చెందిన అల్కారజ్, డేనిల్ మెద్వెదెవ్ మధ్య జరగనుంది. ఇక మహిళల విభాగంలో కజికిస్థాన్‌కు చెందిన నాలుగో సీడ్ ఎలీనా రిబాకినా 6-3, 6-2తో ఉక్రెయిన్‌కు చెందిన ఎలీనా స్వితోలినాను ఓడించి సెమీస్‌కు చేరింది. మరో మ్యాచ్‌లో చెక్ రిపబ్లిక్‌కు చెందిన టర్బొర క్రెజికోవా 6-4, 7-6, 7-4తో లాత్వియాకు చెందిన జలెన ఒట్సొపెంకోను చిత్తు చేసి తొలిసారి వింబుల్డన్ సెమీస్‌కు చేరింది. మొదటి సెమీస్‌లో క్రెజికోవా 2022లో టైటిల్ గెలిచిన రిబాకినాతో డీకొననుంది. రెండో సెమీస్ అన్‌సీడెడ్ క్రొయేషియాకు చెందిన డొనవెకిచ్, ఇటలీకి చెందిన జాస్మిన్ పలోని మధ్య జరగనుంది.

## వరల్డ్ ఛాంపియన్‌షిప్ సెమీస్ బెర్త్‌లు ఖరారు

### అస్ట్రేలియాతో తలపడనున్న టీమిండియా

**ఢిల్లీ:** వరల్ ఛాంపియన్‌షిప్ అఫ్ లెజండ్స్-2024 టోర్నీలో సెమీస్ బెర్తులు ఖరారయ్యాయి. తొలి సెమీ ఫైనల్లో పాకిస్థాన్-వెస్టిండీస్, రెండో సెమీస్‌లో భారత్-అస్ట్రేలియా అమీతుమీకి సిద్ధమయ్యాయి. ఈ రెండు మ్యాచ్‌లు ఈ నెల 12వ తేదీ శుక్రవారం నార్తంప్టన్ వేదికగా జరుగనున్నాయి. దిగ్గజ క్రికెటర్లతో కూడిన అరు దేశాలు వరల్డ్ ఛాంపియన్‌షిప్ అఫ్ లెంజండ్స్ టోర్నీలో పాల్గొన్నాయి. వీటిలో అస్ట్రేలియా, పాకిస్థాన్, వెస్టిండీస్, భారత్ సెమీస్‌కు చేరగా, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్ జట్లు ఇంటిబాట పట్టాయి. దక్షిణాఫ్రికా ఛాంపియన్స్, ఇండియా ఛాంపియన్స్ మధ్య జరిగిన మ్యాచ్‌తో తొలి దశ మ్యాచ్‌లు పూర్తయ్యాయి. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా చేతిలో భారత్ ఓడినా మెరుగైన రన్ రేటు కారణంగా భారత్ సెమీస్‌కు చేరింది. దీనికి ముందు జరిగిన మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై అస్ట్రేలియా రికార్డు స్కోర్ చేసింది. ఈ మ్యాచ్‌లో అస్ట్రేలియా 20ఓవర్లలో 274పరుగులు చేయగా, వెస్టిండీస్‌సైతం గట్టిగా పోరాడి 219పరుగులుచేసింది. ఈమ్యాచ్‌లో ఓటమితో విండీస్‌ఇంటిబాటపట్టగా, అసిస్ సెమీఫైనల్స్‌కు చేరింది.

## ఫ్లిప్‌కార్ట్ డిజిటల్ చెల్లింపుల్లో రాయితీ!

**ముంబై, జులై 11:** ఇ-కామర్స్ రంగ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ ఇప్పుడు డిజిటల్ చెల్లింపుల విభాగంలో దూసు కెళ్లేందుకు ప్రయత్నిస్తోంది. రీఛార్జ్, బిల్లు చెల్లింపు కేటగిరీలలోకి ప్రవేశించింది. ఫ్లిప్‌కార్ట్ కొత్త కేటగిరీలో ఫాస్టాగ్, డిటిహెచ్ రీఛార్జ్‌లు, ల్యాండ్ లైన్, బ్రాడ్‌బ్యాండ్, మొబైల్ పోస్ట్‌పెయిడ్ బిల్లు చెల్లింపులను చేర్చింది. ఇప్పుడు కస్టమర్‌లు ఫ్లిప్‌కార్ట్ యుపిఐని ఉపయోగించి సూపర్‌కయిన్స్‌ని సంపాదించడం ద్వారా 10శాతం వరకు ఆఫర్‌లను పొందవచ్చు. ఫ్లిప్‌కార్ట్ తన యాప్‌లో ఫాస్టాగ్, డిటిహెచ్ రీఛార్జ్, ల్యాండ్‌లైన్, బ్రాడ్‌బ్యాండ్, మొబైల్ పోస్ట్‌పెయిడ్ బిల్లు చెల్లింపులతో సహా ఐదు కొత్త రీఛార్జ్, బిల్లు చెల్లింపు వర్గాలను ప్రారంభించినట్లు ప్రకటించింది. ప్రస్తుతం ఫ్లిప్‌కార్ట్‌లో విద్యుత్, మొబైల్ ప్రీపెయిడ్ రీఛార్జ్ వంటి ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) అభివృద్ధి చేసిన భారత్ బిల్ పేమెంట్స్ సిస్టమ్‌తో కొత్త సేవలను అనుసంధానించడానికి ఫ్లిప్‌కార్ట్ బిల్‌డెక్స్‌తో భాగస్వామ్యం కలిగిఉంది. ఇప్పుడు మీరు ఫ్లిప్‌కార్ట్ యుపిఐ నుంచి అందుకున్న సూపర్ కాయిన్‌ల ద్వారా 10శాతం వరకు తగ్గింపును పొందవచ్చు. 2024 ఆర్థిక సంవత్సరంలో, బిబిపిఎస్ సుమారు 1.3 బిలియన్‌ల లావాదేవీలను ప్రాసెస్ చేసింది. 2026ఆర్థిక సంవత్సరం నాటికి ఈ సంఖ్య మూడు బిలియన్లకు మించి ఉంటుందని అంచనా. భారత్ బిల్ చెల్లింపుల వ్యవస్థలో 20కంటే ఎక్కువ రకాల బిల్లులు, 21వేల కంటే ఎక్కువ బిల్లర్లు న్నాయి. ఇప్పుడు 70శాతాని కిపైగా బిల్లులు చెల్లింపులు డిజిటల్ మార్గాల ద్వారానే జరుగుతున్నాయి. కొత్తకేటగిరీలను ప్రారంభించడం ద్వారా ఈ రంగంలో పెరుగుతున్న డిమాండ్‌ను ఆకర్షించడానికి ఫ్లిప్‌కార్ట్ ప్రయత్నించింది. డిజిటల్ చెల్లింపుల రంగం విపరీతమైన ఊపందుకుంటోందని ఫ్లిప్‌కార్ట్ పేమెంట్స్ అండ్ సూపర్ కాయిన్స్ వైస్ ప్రెసిడెంట్ అన్నారు.




## ఫండ్స్‌లో పెరిగిన సిప్ పెట్టుబడి..

**ముంబై, జులై 11:** జూన్ 2024లో మొదటిసారిగా మ్యూచువల్ ఫండ్స్‌లో సిప్ పెట్టుబడి రూ.21వేల కోట్లు దాటి రూ.21,262 కోట్లకు చేరుకుంది. ఏప్రిల్, జూన్ మధ్య 2024-25 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో, సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ద్వారా మ్యూచువల్ ఫండ్స్‌లో రూ.62,537 కోట్ల పెట్టుబడి వచ్చింది. భారత్‌లోని రిటైల్ ఇన్వెస్టర్లు నేరుగా స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెడుతున్నా లేదా మ్యూచువల్ ఫండ్స్‌లో సిప్ ద్వారా పరోక్షంగా పెట్టుబడులు పెట్టినా వెనకడుగు వేయడం లేదని ఈ గణాంకాలను బట్టి తెలుస్తోంది. రిటైల్ ఇన్వెస్టర్ల ఈ ఉత్సాహం కారణంగా భారతీయ స్టాక్ మార్కెట్ ఆల్ టైమ్ హై దగ్గర ట్రేడవుతోంది. ఎఎంఎఫ్ఐ డేటా ప్రకారం ఏప్రిల్‌లో మ్యూచువల్ ఫండ్స్ సిప్ ద్వారా 20,371 కోట్ల రూపాయల పెట్టుబడి వచ్చింది. మే 2024లో ఇది రూ.20,904 కోట్లకు పెరిగింది. ఇప్పుడు జూన్‌లో రూ.21,262 కోట్లకు చేరింది. 2024 మొదటి ఆరు నెలల్లో సిప్ ద్వారా రూ.1,19,833 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ప్రస్తుతం దేశంలో 9 కోట్ల కంటే తక్కువ సిప్ ఖాతా లున్నాయి. ప్రస్తుతం సిప్ ఖాతాల సంఖ్య 8,98,66,962 కోట్లు, రాను న్న రోజుల్లో ఇది భారీగా పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. అంటే సిప్ ద్వారా మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు మరింత పెరిగే అవకాశంఉంది. 2016-17ఆర్థిక సంవత్సరంలో రూ.43,921 కోట్లను సిప్ ద్వారా మ్యూచువల్ ఫండ్స్ లో పెట్టుబడి పెట్టారు. 2020-21 ఆర్థిక సంవత్స రంలో ఇది రూ.96,080 కోట్లకు పెరిగింది. 2021- 22లో సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ద్వారా రూ.1.24లక్షల కోట్లకుచేరింది.

## రూ.9.3 లక్షల కోట్లతో జియో ఐపిఒ!

**ముంబై, జులై 11:** రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌కు చెందిన టెలికం యూనిట్ అయిన రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ లిమిటెడ్ ఐపిఒగా వచ్చే అవకాశం ఉంది. 2025లో మెగా ఐపిఒ వచ్చే అవకాశం ఉంది. ఈ ఐపిఒ విలువ రూ.9.3 లక్షల కోట్ల కంటే ఎక్కువ ఉంటుందని జెఫరీస్ అంచనా వేస్తోంది. జియో 112 బిలియన్ డాలర్ల వాల్యుయేషన్‌తో జాబితా అవకాశం ఉందని పేర్కొంది. రిల యన్స్ ఇండస్ట్రీస్ షేరు ధరకు 7-15 శాతం అప్‌సైడ్ జోడించవచ్చని కూడా జెఫరీస్ జులై 11న నోట్‌లో తెలిపింది. బ్రోకరేజ్ రిల్ స్టాక్‌పై 'కొనుగోలు' రేటింగ్‌ను కొనసాగించింది. ఒక్కో షేరుకు టార్గెట్ ప్రైస్‌ను రూ.3,580గా నిర్ణయించింది. ఇది చివరి ముగింపు ధర రూ.3,164కి 13 శాతం కంటే ఎక్కువ పెరుగుదలను సూచిస్తుంది. జనవరి నుంచి రిల్ షేరు ధర 22 శాతాని కిపైగా పెరిగింది. ఇది నిఫ్టీ50 కంటే 12శాతం లాభపడింది. మొత్తం ఐపిఒ మైనారిటీ వాటాదారులచే అమ్మకానికి ఆఫర్‌గా ఉండవచ్చని జెఫరీస్ వివరించింది. రిలయన్స్ జియోని స్పిన్ చేసి, ధరల ఆవిష్కరణ తర్వాత దానిని జాబితా చేయవచ్చని బ్రోకరేజ్ తెలి పింది. దేశీయ, విదేశీ పెట్టుబడిదారులు జియో లిస్టింగ్ కోసం స్పిన్ ఆఫ్ మార్గానికి మొగ్గుచూపుతున్నారని పేర్కొంది. ఆగస్టు 2023లో రిలయన్స్ ఇండస్ట్రీస్ తన ఆర్థిక సేవల విభాగం జియో ఫైనాన్షియల్ డిమెర్జ్ పద్ధతిలో జాబితా చేసింది. జూన్‌లో రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ వినియోగదారు లకు అపరిమిత డేటాను అందించే కొత్త టారిఫ్ ప్లాన్‌లను ప్రకటించింది. టారిఫ్ తరలింపు టెలికం సంస్థ మానిటైజేషన్, సబ్‌స్క్రైబర్ మార్కెట్ వాటాను పొందడంపై దృష్టిసారించిందని జెఫరీస్ పేర్కొంది. జియో తర్వాత ప్రత్యర్థులు భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా కూడా కొత్త టారిఫ్ ప్లాన్‌లను ఆవిష్కరించాయి.




## ఐఫోన్ యూజర్లకు ముప్పు: ఆపిల్ హెచ్చరిక!

**వాషింగ్టన్, జులై 11:** భారత్‌లోని ఐఫోన్ వినియోగదారులకు ఆపిల్ అప్రమత్తం చేసింది. కొంతమంది వారి ఫోన్లు పెగాసస్ లాంటి కిరాయి స్పైవేర్ దాడికి గురి కావచ్చని హెచ్చరించింది. స్పైవేర్ ఫోన్లపై నియంత్రణను పొందవచ్చని భారత్‌తో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 98 ఇతర దేశాలలోని వినియోగదారులకు పంపిన రెండవ నోటిఫికేషన్‌లో కంపెనీ తెలిపింది. 2021 నుంచి ఆపిల్ ఈ నోటిఫికేషన్‌లను 150 కంటే ఎక్కువ దేశాల్లోని యూజర్లకు పంపింది. ఎన్ఎస్ఒ గ్రూప్‌నకు చెందిన పెగాసస్ తరహా మెర్సెనరీ స్పైవేర్ దాడులు అనూహ్యంగా అరుదైనవని, సాధారణ సైబర్ క్రిమినల్ యాక్టివిటీ, కన్స్యూమర్ మాల్‌వేర్ కంటే చాలా అధునాతనమైనవని ఆపిల్ పేర్కొంది. ఈ యేడాది ఏప్రిల్‌లో ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెనీనస రెస్పాన్స్ టీమ్ కూడా ఐఫోన్, ఐపాడ్‌లకు సంబంధించిన ఆపిల్ ఆపరేటింగ్ సిస్టమ్‌లో అనేక ముప్పులను గుర్తించింది.



## స్వల్ప నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 11:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురు వారం స్వల్ప నష్టాల్లో ముగిసాయి. సెన్సెక్స్ ఉదయం 80,170 పాయింట్ల ప్రారంభమై చివరికి 27 పాయింట్లు నష్టపోయి 79,464.38 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 8.50 పాయింట్లు నష్టపోయి 24,316 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.56గా ఉంది. ఐటిసి, టాటా మోటార్స్, ఏసియన్ పెయింట్స్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, టైటాన్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎన్టిపిసి, నెస్లే ఇండియా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 85.50 డాలర్లు, బంగారం ఔన్సు 2388 డాలర్ల వద్ద ట్రేడయింది.






Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.